శరభలింగ, ఇమ్మాన్నేని

శ్రీముఖవ్రజచరిత్రము అను నామాంతరము గల అలంకారచంద్రోదయము

Masulipatam, 1906

Record no. 280

Śarabhaliṅga, Immānēni

Śrīmakhavrajacaritramu anu nāmāntaramu gala Alaṅkāracandrōdayamu

Masulipatam, 1906

Record no. 280

Bibliographic Record Target

శరభలింగ, ఇమ్మానేని.

శ్రీమఖవ్రజచరిత్రము అను నామాంతరము గల అలంకారచంద్రోదయము / ఇది శ్రీమదిమ్మానేని శరభలింగ కవివరునిచే రచియింపఁబడి ; శతావధానులగు చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రులవారిచే బరిష్కరింపబడినది.- 1. కూర్పు.- Masulipatam : ఇమ్మానేని వీరేశలింగము, 1906.

(2), ii, 64 p. ;20 cm.

Record no. 280

Śarabhaliṅga, Immānēni.

Śrīmakhavrajacaritramu anu nāmāntaramu gala Alaṅkāracandrōdayamu / iyyadi Madimmānēni Śarabhaliṅga kavivarunicē raciyimpam̐baḍi ; Śatāvadhānulagu Ceḷḷapiḷḷa Vēṅkaṭaśāstrulavāricē Bariṣkarimpabaḍinadi.- 1. kūrpu.- Masulipatam : Immānēni Vīrēśaliṅgamu, 1906.

(2), ii, 64 p. ;20 cm.

Record no. 280

ALANKARACHANDRODAYAM

OR

SREE MAKHAVRAJA CHARITRA

BY POET

IMMANENI SARABHALINGAM NAIDU.

CORRECTED BY

CHALLAPILLA VENKATA SASTRULU GARU,

SATAVADHANI.

AND PUBLISHED BY

IMMANENI VEERESALINGAM,

THE POET'S SON.

1st EDITION 1000 COPIES.

PRINTED AT

SRI BHYRAVA MACHINE PRESS,

MASULIPATAM.

1906.

శ్రీమేధాదక్షిణామూర్తయేనమః

శ్రీ మఖవ్రజ చరిత్రము అనునామాంతరముగల

అలంకారచంద్రోదయము.

ఇయ్యది

శ్రీ మదిమ్మనేని శరభలింగ కవివరునిచే

రచియింపఁబడి

శతావధానులగు చెళ్లపిళ్ల వేంకట శాస్త్రులవారిచే

పరిష్కరింపఁబడి

ప్రకృతకవివరుని పుత్రుఁడగు

వీరేశలింగముచే

శ్రీ భైరవ ముద్రాలయమున

ముద్రింపించిప్రకటింపఁబడియె

మొదటికూర్పు 1000 కాపీలు.

దీనివెల రు 0-6-0

1906.

ఉపోద్ఘాతము.

ఈగ్రంథము ఇమ్మానేని శరభలింగకవివరుఁడు తనకు సుమారు ముప్పది సంవత్సరముల వయస్సున (అనఁగా నిప్పటికి ముప్పదిమూఁడు సంవత్సరముల క్రిందట) రచియించెను ఈయన పూర్వులందఱును మంచిమంచి యుద్యోగములుచేసి యశము నార్జించినవారు. ఇప్పటికిని ఈయన వంశపువారు సబ్ జడ్జీ యుద్యోగము మొదలైన గౌరవపదవులనందియున్నవారు. ఈయనయు నుద్యోగమువలననే కుటుంబపోషణము నొనర్చికొనియెను. ఇయ్యనఘుఁడు చతుర్థులలో నొకశాఖయై పన్నెకెక్కిన (ఆధి) వెలమకొలమునఁబొడమినవాఁడు. ఈయన నిమిత్తమాత్ర శూద్రజన్ముఁడని వర్తనమే విశదీకరించును చిన్నతనమునుండియు విద్యాసక్తిమైఁ బాటుపడితుదకుఁగాశికిం జని యచట సంస్కృతభాషఁ జక్కఁగా నభ్యసించుటట్లుండ యోగశాస్త్రమున మిగులఁ గృషిచేసి యయ్యది యనుభవమ్మునకుం గూడ దెచ్చికొని తరించిన యీసత్తముని నెవ్వరేనియుఁ బ్రశంసింపక తప్పదు. ఇతఁడు సంస్కృతాంధ్రములలో నిరాఘాటమైన కవితాధారకలవాఁడనుటకుఁగబ్బమే సాక్షి. కల్పనావిషయములోఁదఱుచునితరకవులననుసరించెను. అందులో మను వసుచరిత్రములయందెక్కుడాదరమని తత్తదనుసరణమునుబట్టి యూహింప నయ్యెడిని. అనేకులాకృతిరత్నముల నాధారముగాఁ జేసికొనినవారలు కలరు. వారును మఱియొకరి కృతుల ననుసరించినవారేకదా? ఇట్లనాదిగాఁగవులందఱికిని బూర్వులయనుసరణమున్నదియె, అందుచేతనే కవికర్ణరసాయనమున "చం॥ హృదయగతిన్ బురాతనకవీశ్వరులేగనివీధిలేదునేఁ। దదనుగతిన్ రచించు కృతితాత్త్వికులన్ గరగించకుండునే।మదగజరాజముల్ చనినమార్గమునన్ గడునింపునింపవే। మదగజరాజయానమదమంధరబంధురయానమానముల్॥" అనిచెప్పియున్నాఁడు. ఇక్కవి ప్రయోగవిషయమునఁ గవిత్రయేతరులఁగూడ మన్నించెనని నిరుపాధిక నణ ప్రాసమొదలగుకొన్నిప్రయోగములు సూచించుచున్నవి లేఖనప్రమాదములుతప్ప నీపుస్తకమునఁదప్పులులేవు. ఇయ్యనఘుఁడు బ్రాహ్మణద్వేషము లేకయుండుటట్లుండఁ బైపెచ్చువారలయందపారభక్తిగలవాఁడనుటకుఁ బీఠికలోని ౧౧వసీసపద్యమును ఆశ్వాసాంతగద్యములును నిదర్శనములు. ఈగ్రంథమును బ్రకృతకవివరుని ప్రథమపుత్రుఁడగు వీరేశలింగముగారు నాకుఁజూపిరి. నేనామూలాగ్రముగఁ జూచిసంతసించి ముద్రణమునకై పురికొల్పితిని. ఈకవియిప్పటికి 3 సంవత్సరములకుపూర్వము(అనగా క్రీ॥ శ॥ 1903 సం॥మేనెల 23వ తేదీ వఱకును) జీవించియున్నవాఁడు. ఇందెక్కడనేని లోపములున్నచో సంస్కర్తవిగానూహించి మన్నింప విద్వద్వర్యులు ప్రార్థింపఁబడుచున్నారు.

11-12-06.
మచిలీపట్నము.

ఇట్లు శతావధాని,
చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి.

శుద్ధపత్రిక.

పే	ప	త	ఒ
1	8	జ్వల	జ్జ్వల
1	14	చలుఁగన్	చలుగన్
3	16	కాశీ	గాశి
3	28	ముఖులంస్తో	ముఖులన్స్తో
8	27	రజిత	రజత
9	5	గరుడుని	గరుడారి
9	26	పురి	పుర
10	1	గాతాయొనర్పం	గానొనర్పం
10	1	నలంకార	యలంకార
10	17	తే॥ గీ॥	ఆ॥ వె॥
11	9	పసపాడిగ	పసపాడఁగ
11	13	జిలుగు	జిలుఁగు
13	23	భావుడగు	భావుఁడగు
13	25	జ్ఞుడై	జ్ఞుఁడై
15	1	బలుకు	పలుకు
15	7	గ్రామ్మెఱుం	గ్రామ్మెఱుం
16	10	చుబరి	చుఁబరి
16	17	బొదల।బొదల	బొదలఁ।బొదల
16	20	నిలుడ	నిలుఁడ
17	10	దెల్లసి	దెలిసి
21	4	నిర్వఘ్న	నిర్విఘ్న
22	10	పొందపొంద	పొందఁబొంద
22	27	భ్రామ్యత్సుకా	భ్రామ్యచ్ఛుకా
23	19	ధరణీశుడ	ధరణీశుఁడ
25	2	గదసెన్	కదిసెన్
25	3	కదసి	కదిసి
25	7	ప్రాఫుల్లా	బ్రాఫుల్లా
27	24	కనుల	గనుల
28	2	మరుం	మఱుం
29	24	మంపరు	మంపఱు
30	2	కమఠం	గమఠం
31	12	గంధపలి	గంధఫలి
33	5	అట్ల ..నెడ	అంత
35	15	ప్రోడమై	బ్రోడమై
36	1	కదసి	కదిసి
36	26	దుందుస్వర	ధ్వరిస్వర
37	28	సూవె	జూవె
38	19	దీప్య	దీవ్య
39	1	స్ఫర	స్స్ఫర
39	15	పున	బున
42	26	సౌహార్ద్రి	సౌహార్ద
48	1	జూచు।పలుక	జూచుఁ।బలుక
48	1	చిలుక	జిలుక
49	5	నూడు	నూఱు
49	11	వెలుఁగులచె	వెలుఁగులచే
49	11	దొలిగి	దొలఁగి
50	7	నులియు।	నులియుఁ।
50	8	చివురు	జివురు
51	7	మల్లనె	మల్లగె
51	8	గ్రోలి	గ్రోవి
52	15	మఱలి	మరలి
52	20	గొల్తమిక	గొల్తమిఁక
53	18	శౌరాగ్ని	శౌర్యాగ్ని
55	11	లబదరి	లఁబదరి
56	16	భవుడు	భవుఁడు
57	3	నిడియించి	విడియించి
57	12	రందరు	రందఱు
57	20	నాగృక	నాఁగృక
59	9	దెల్పగ	దెల్పఁగ
61	15	బొల్పుతో	పొల్పుతో
61	17	తేత	లేఁత
1	25	చోదమి	చోఁదమి
61	28	నిల్చె	నిల్చి
62	14	వేదంద	వేదండ
62	17	మరీచిసద్రీచీ, సద్రుచిరంబై)	మరీచిరుచి రంబై

AUTHOR'S BRIEF AUTOBIOGRAPHY.

ఉ॥ హూణశకంబునందు శశియుక్ బయి దిగ్గజ సింధుయామినీ।
శానుల నిల్ప నెన్నఁదగు సంఖ్యగలట్టి * సమంబునం దిమా।
నేని కులంబునందున జనించితి మామక చర్యసంగ్రహం।
బాని వచించువాఁడ శరభాఖ్యుఁడఁ గావఁగదే పరాత్పరా॥

ఉత్పలమాలిక.

పావనమైన యా వెలమ వంశమునన్ జనియించి కాశికన్।
దేవసమానుఁడైన గురునిన్ గని సంస్కృతభాష శాస్త్రముల్।
శ్రీవెలయంగఁ దచ్చరణచింతనఁ జేయుచు నెప్పుడింటిపై।
భావముఁ జొన్పకాస్థమెయిఁ బాఠము సేయుచు యోగివర్యులన్।
సేవయొనర్చుచుండ ననుఁ జిన్నటనాఁటనె వీడియుంటఁగ।
న్గో వివిధప్రదేశములకున్ గబురంపుచున్న బంధుగుల్।
తాఁపరమున్ దుదిన్ దెలసి దానినిజంబు నెఱుంగఁ గొందరన్।
ద్రోవకు సాయముంగొని ననుంగన మామక పత్నితోడఁగా।
శీవరపత్తనమ్మునకుఁ జెచ్చెరఁ జేరి గురున్ స్వదేశమున్।
బోవఁగఁ జెప్పి పంపుఁడని పొక్కుచుఁ బ్రార్థనసేయ భార్యని।
ట్లీవిధి వీడియుంట తగునేయని నాకువచించియింటికిన్।
బోవఁగఁ జేసె నంత పరమున్ గురువర్యుని వీడలేక యె।
శ్లేవిడి కొంతకాలమున కింటికివచ్చితి నంత పాపపుం।
దోవకుఁ దార్చు సంసృతినిఁదోగి తదర్థమొకింత హూణవి।
ద్యావిధి సంతరించి జగరానలమార్చుచు సర్వదా మహా।
దేవ! త్వదంకితంబులుగఁ దెల్గున సంస్కృతభాషఁ గబ్బము।
ల్కేవల మోక్షకాంక్షమెయి లీలరచించుచు యోగశాస్త్రపుం।
ద్రోవల నభ్యసించుచు జనుఃఫలముల్ గనినాఁడ నింతకుం।
దైవమ! నన్నిఁకేవిధమునన్ గడతేర్చఁగనున్నవాఁడవో॥

* క్రీ॥ శ॥ 1841 సం।

సీ॥ తిరిగినాఁడను బుణ్యతీర్థమ్ములందుఁ బ్రాజ్ఞతగలిగినట్టి పండితులతోడ।
రచియించినాఁడ మేల్గ్రంథమ్ములను బండితులు మెచ్చునట్లు పేర్మిలు చుకొరకు।
ధర్మార్థకామముల్ దనివితీరఁగఁ గంటిఁ గొమరులఁ గాంచితిఁ గులము నిలుపఁ।
బదిమందియును మంచివాఁ డితఁ డనమరి యాదగాఁ గాలమ్ము నపనయించి।
గీ॥ తినినిఁ కెట్లైన లోప మేదియును లేదు। వార్ధకంబబ్బె దేహ మస్వస్థమయ్యెఁ।
గలుగఁ జేయుము నాకిఁ బ్రగుణతోడ। మోక్షమనియెడు పురుషార్థమును మహాత్మ॥

ఈపైపద్యములు శ్రీమాతండ్రిగారు క్రీ॥ శ॥ 1903 సం॥ మే నెల 23 వ తేదీ సాయంత్రమిఁక నొక జాముకుఁ గైవల్యప్రాప్తులగుదురనఁగా రచించిరి. వీనిలో వారివర్తనము సంగ్రహముగా నుడువఁబడి యున్నది. ఈ అలంకారచంద్రోదయము గాక వారిచే దీనిపీఠికలోని 29వ వచనములో నుదహరింపఁబడిన 1సంపన్న రాజయోగము, 2శివగీతశశికళ, 3గీతగౌరీశము, 4చిత్రకేతూపాఖ్యానము, 5ముముక్షుజనాహ్లాదము, 6కవిజనహృద్యము, 7లక్షణప్రకాశిని, 8భవరోగభిషగ్వరము, 9మోక్షకామినీస్వయంవరములను సంస్కృతాంధ్ర గ్రంథములు కలవు. కానియిందు నాలవదియగు చిత్రకేతూపాఖ్యానము వారు బాపట్లతాలూకాకచ్చేరిలో పనిచేయుచుఁ గారణాంతరముచే మతియొక గ్రామములో నివసించియుండునపుడు శిథిలమైపోయినది. తిరిగి వారు దానిని వ్రాయుటకెందుచేతనో పూనుకొనలేదు. ఇదితప్ప తక్కిన పుస్తకములను గ్రమముగాముద్రింపించుచున్నాఁడను.

20-12-06.
మచిలీపట్నము.

ఇట్లు విధేయుఁడు
ఇమ్మానేని వీరేశలింగం.

శ్రీ మేధాదక్షిణామూర్తయేనమః

శ్రీ మఖధ్వజ చరిత్రంబను నామాంతరము గల

అలంకారచంద్రోదయము.

ప్రథమాశ్వాసము.

శా॥ శ్రీమించంగ నశేషలోకములు సృష్టింపన్ దగన్ ధాతయై।
ప్రేమన్ బాలన సేయఁ గేశవుఁడునై విశ్వప్రణాశక్రియన్।
భీమాకారముఁ దాల్చి సర్వమును సంప్రీతిన్ వెసన్ దానెయౌ।
స్వామిన్ మోక్షమయున్ మహామహిము భాస్వత్సంవిదున్ గొల్చెదన్॥ ౧॥

మ॥ చెలువారన్ జిరభూతులిచ్చుటకునై శ్రీమానినీరత్నమై।
తెలియన్ విద్యలకెల్లనున్కియగు వాగ్దేవీజగన్మాతయై।
యిలధీవృత్తికి శక్తియౌ గిరిజయై యింపొందసర్వంబును।
జ్వాలమూలంబునుఁ దానెయౌ ప్రకృతి శశ్వత్పద్రక్రియన్ గొల్చెదన్॥ ౨॥

చ॥ ఒకచెలిఁ జేర్మిమై నొడలనొక్క చెలిన్ జడలం ధరించియుం।
గొకసతిఁ గన్నొంగి మతియొక్క తెమక్కువతోడఁ గూడుచుం।
టకుమకుటీకృతాహిపఫణాచ్ఛట పెంపెరచీరగాననం।
గుకలనఁ దేలు శంభుఁడొసఁగున్ బరమేప్సితతత్త్వశీలమున్॥ 3॥

శా॥ శ్రీలోలాక్షి వసుంధరారమణి గాఁ శ్రీవత్సమూహించియౌ।
నాలేయంచలుఁగన్ ద్వదీయకుచయుగ్మాంచన్మృగీనాభికా।
శ్రీలక్ష్మంబిడి జూచితే యనుచు లక్ష్మిన్ గౌఁగిటన్ జేర్చుసం।
శీలాత్ముండగు విష్ణుదేవుని మదిన్ సేవించి భావించెదన్॥ ౪॥

మ॥ అతులాంగద్యుతికోమలాతపముగా నాత్మీయపీఠాంబుజాం
చితమౌక్తికణికాకపూర్వపర్వతలసచ్ఛృంగంబుగాఁ బద్మినీ
సతితోఁ బొల్పగు బాలసూర్యుఁ డనభాషాయుక్తుఁ డై యొప్పు న
చ్యుతురాస్యుం డఖిలైకవాంఛితములన్ సంధానముల్ జేయుతన్॥ ౫

చ॥ వెలుఁగుఁడు నామరూపముల చేశివుఁ డొంటనుఁ దాను సర్వమం
గళయగుచున్ బ్రియానుగుణగా వునఁ దద్వపురైక్యమూనిత
ద్గళమున నున్న చేదు దొలఁగన్ దనచక్కెరమోవి పానకం
బులఁ దనియించు శైలసుత బ్రోచుత నన్ను నిరంతరంబుగన్॥ ౬

చ॥ మనసిజుఁ గన్నతల్లి వరమానిజనావళి కల్పవల్లి మే
ల్గానముల పాలవెల్లి సదకుంఠయశోజితమల్లి యిందిరా
వనజముఖీమతల్లి శుభవైఖరులన్ విలసిల్లి సంతతం
బును ఘనమోక్షలక్ష్మి వలెఁ బొంగి వసించు మదాత్మ నెప్పుడున్॥ ౭

చ॥ కరయుగకంకణధ్వనులు కల్పితతాళరవంబులై తగన్
సురుచిరకర్ణదేశసుమశోభితబంభగనాదముల్ శ్రుతి
స్వరములఁ బోలఁ బాండుతరపద్మమునందు వసించి వీణసుం
దరముగ మీటు వాణి శుభదాయిని భారతి నెంతు నాత్మలోన్॥ ౮

సీ॥ ఘనకటస్థలగళత్కలిత దానజలాళి జరియించు బంభరషండ విదిత
కాకలీనాదంబు కర్ణోత్సవముగాఁగఁ బాట కైవడి మించి ప్రబలుచుండఁ
దనకు మ్రొక్కెడి భక్తజనమస్తకోత్కర్షకర్షణడిండిమోత్కర్షమైన
ధ్వానంబు తాళనాదంబు కైవడి నొప్ప ధీరుఁడై వినువిన్ను దేవుమతియు॥
గీ॥ నాగభూషణుఁ డయ్యు వినాయకుఁ డయి। గరిమ ద్విరదాస్యుఁ డయ్యు నేకరదుఁ డగుచు।
మహిని వెనకయ్య యయ్యుఁ గుమారపూర్వ। జన్ముఁ డగు లంబగర్భుని సంస్మరింతు॥ ౯

మ॥ వటవృక్షోత్కటమూలవాసు మునిహృద్ద్వైతైకబోధాకరుం
బటుచిన్ముద్రధరున్ బరాత్పరు మహాప్రఖ్యాతశీలున్ శివున్
నిటలాక్షున్ సుభగప్రచారుఁ డగువానిన్ దక్షిణామూర్తి వి
స్ఫుటమన్మానసవీధిఁ గొల్తు సతతంబు న్వాంఛితం బొప్పఁగన్॥ ౧౦

సీ॥ వైకుంఠమునకు శ్రీవాసుదేవుఁడు నేత కైలాసమునకుఁ దా ఘనుఁడు శివుఁడు।
సత్యలోకమునకు జలజసంభవుఁ డాఢ్యుఁ డమరావతికి భర్త హరిహయుండు।
భూలోకమునకుఁ దా భూపతి సాధుండు పాతాళమునక హిపతియు మేటి।
గ్రహసంఘముల కెల్ల గ్రహపతి యధిపుండు రాత్రుల కెల్ల రేరాజు రాజు॥
తే॥ గీ॥ గాని విప్రులు లోకసంతానములకు। నెల్లరకుఁ బూజ్యు లధికులు నిష్టఫలులు।
వరతపోధను లత్యంతనిరతశుచులు। గాన భూసురకోటుల ఘనతఁ గొలుతు॥ ౧౧

చ॥ పరమగురున్ మహామహిము భాసితతత్త్వవిలోలు సత్వరున్।
వరదుని బుష్యమూకగిరివాసు శివాత్మకయోగధారణున్।
జిరతరచిద్విలాసపరచింతను నిర్విషయున్ నిరంజనున్।
నిరుపము రామయోగియతినిన్ మతిలో నుతియింతు వేడ్కతోన్॥ ౧౨

శా॥ శ్రీపంచాక్షరిబోధఁ జేసి సుమతిన్ జిన్మార్గతత్త్వంబు ని।
ర్లేపానందముగాఁగఁ జూపిన గురున్ శ్రీముల్గువంశోద్భవున్।
పాపోత్పాతవిమోచనున్ వరదు సుబ్రహ్మణ్యసన్నామునిన్।
రూపింపన్ హృదయాంబుజంబున మహారూఢిం బ్రశంసించెదన్॥ ౧౩

కం॥ ఘనసంస్కృతవిద్యాగురు। గనదాత్మజ్ఞానపూర్ణుఁ గరుణోపేతున్।
వినయితననంతరామా। ర్యుని కాశీవాసు యతిని నొప్పఁగఁ దలఁతున్॥ ౧౪

తే॥ గీ। తెనుఁగువిద్యను జెప్పిన ఘనుని జదలు। ప కశ్రీ వేంకటాచలపతిని నతులఁ।
బరమభూదేవకులజున పారపుణ్యుఁ। గొలుతు గ్రంథాదినాదిమగురుని మదిని॥ ౧౫
తే॥ గీ॥ ప్రేమ మద్బాల్యమందునఁ బ్రియ మెలర్పఁ। దారకంబును దెల్పిన ధన్యమాన్యుఁ।
బాపినేన్వంశవననిధిభవ్యసోము। నాదినారాయణునిఁ గొల్తు నమితభక్తి॥ ౧౬

చ॥ తనరఁ బితృవ్యనందను నుదారుని వేంకటరంగనామస।
ద్ఘనుని రులక్షణైకవరకావ్యముఁ గూర్మిని బాల్యమందు సా।
ధనముగ బోధఁ జేసి మను ధన్యుని మాన్యు మహాత్ము శ్రీనిధిన్।
మనమునఁ గొల్తు భక్తి సుకుమారుని ధారుణిగారవంబుగన్॥ ౧౭

శా॥ నీరేజాక్షసమానుఁ డైవరతపోనిష్ఠాగరిష్ఠాత్మత।
న్శ్రీరామాయణకావ్యరూపమున వాణిన్ క్షోణికిం బోణిమిం।
పారం దెచ్చిన వామలూరుతనయున్ వ్యాసున్ మయూరాహ్వయున్।
జోరున్ భారవిఁ గాళిదాసముఖులం స్తోత్రంబుఁ గావించెదన్॥ ౧౮

గీ॥ భారతంబు నాంధ్రభాషగ నొనరించి। వినుతిగనిన సత్కవిత్రయమును।
పెద్దనార్యసోమభీమునిశ్రీనాథు। శంకరాఖ్యు మదిని సంస్మరింతు॥ ౧౯॥

తే॥ గీ॥ అజ్ఞులనుచునుఁగుకవులననఁగనేల। నెవ్వనికి బూర్వకృతఫల మెంత గలుగు।
నంత విద్యయె వానికి నబ్బు ధాత్రి। భవుని కన్నను సర్వజ్ఞ పతి గలండె॥ ౨౦॥

చ॥ ఘనరసపూరనవ్యపదకల్పితకావ్యము మూర్ఖరాజికి।
న్మనసు ననింపుఁ జేయునె సుమానవకోటికిఁ గాక కామినీ।
ఘనతరయౌవనాతిశయకాంతివిలాసము బాలుచిత్తము।
న్ననయము మెచ్చుఁ జేయునె రసాత్మునికిన్ దగుఁ గాక భూస్థలిన్॥ ౨౧॥

కం॥ అనియిష్టదైవనతికవి। జననుతియు నొనర్చి రసలసద్బంధురవా।
గనుబంధ మొకప్రబంధం। బనుసంధింపన్దలంచి యాసమయమునన్॥ ౨౨॥

వ॥ 'ఇట్లు కృతకృత్యుండనై సహచరులగు కతిపయ పండితోత్తములచే నాకలంకారకవిత్వంబుఁ జేయ సమర్థతావిశేషంబు లేదని యప్పుడప్పుడచ్చటచ్చటఁ బ్రశంసావిధంబులు గలిగిన నే నిరంతర మోక్షాపేక్షకుఁడనగుటం జేసి భక్తి జ్ఞాన వైరాగ్య ప్రదర్శనంబగు కవిత్వంబె కవిత్వంబుగాని తదితరంబులు వ్యర్థంబులని మానసంబునం దలంచుచు నారేయి నిశీథసమయంబున విజనస్థలంబున నాసీనుండనై చిత్తతత్త్వప్రబోధ్యంబగు ప్రజ్ఞానబ్రహ్మావలోకనంబు సేయుచుఁ జిదాకాశమధ్యంబున వెలింగెడి వెలుంగుం జేరి బయలు బయలంగలపి మనోమారుతంబు లనేకంబుఁ గావించి నిశ్చలత్వం బాచరించి కనుచూపు మేరగోచరంబైన హృదయాకాశంబున ధీవిలక్షణుండనై జీవన్ముక్తి సుఖంబనుభవించుచుండ నంతఁ బూర్వరాత్రంబగుటయు నపరరాత్రంబున సుఖనిద్రితుండనై తదాలాపజనితస్వప్నకలితుండనైన మామకమనోదృక్పరోక్షంబున నిట్టిదట్టిదని వర్ణింప నలవిగాని త్రిమూర్త్యాత్మకంబగు నొక్క దివ్యతేజంబు గానంబడియె. నది కేవలశివమయంబై తోఁచె నెట్టకేలకే నాతేజంబును మౌనజపనిర్వృత్తిధ్యానంబులు గావింప గంగాజటాజూటుండును త్రినేత్రుండును శశిశేఖరుండును ఖట్వాంగ ఖడ్గ పాశాంకుశ డమరుక త్రిశూల చాప బాణ భిండివాల గదా శక్తి ముసల తోమర భుశుండి ముద్గర పట్టిస పరిఘ శతఘ్ని చక్రాద్యాయుధధరుండును నాగేంద్రహారుండును నాగేంద్రకుండలుండును నాగచర్మాంబరధరుండును వృషభవాహనుండును విషగళుండును బాండురచ్ఛాయామండితుండును భస్మ రుద్రాక్ష దామాలంకారుండును బరమతేజోవిరాజమానుండును యోగపట్టాభిరాముండును నగు శ్రీదక్షిణామూర్తి శివరామజోగి గురువిభుండు తాను త్రి

మూర్త్యాత్మకపరమపురుషుండైనను మదుపాసనాదైవరూపంబున సాక్షాత్కరించిన నేఁ బునఃపునః ప్రణామంబు లాచరించుచు నిట్లని స్తుతియించితి॥ ౨౩॥

ముక్తపదగ్రస్తము॥ అనేకజన్మానుష్ఠితాకామకర్మోపాసనాసమాసాదితేశ్వరప్రసాదలబ్ధదర్శనచరణారవింద, అరవిందాసనముఖవినుతశివజీవైక్యనిష్ఠాగరిష్ఠ, గరిష్ఠప పభూయిష్ఠజనాగోచర, గోచరితసకలతత్త్వస్వరూప, స్వరూపసమాలోకితసకలచరాచరసృష్టిస్థితిసంహారతిరోధానానుగ్రహ, అనుగ్రహాపేక్షవిద్వజ్జనమానసాంభోజభ్రమర, భ్రమరగుహాంతర్లక్ష్యమాణ నీలతోయదమధ్యస్థతటిల్లతాభాస్వర సుషుమ్నాంతరావచ్ఛిన్నానావృతచిత్రప్రభాకార, ప్రభాకారనిజచిత్ప్రభావిదారితభక్తజనాజ్ఞానతామస, తామసజనాగోచరచిద్విలాసపరిగృహీతగురుశరీర, శరీరభృచ్చిత్తపాకాభివ్యక్తానాహతప్రణవనాదాత్మక, నాదాత్మకానుసంధేయనిష్ఠయోగిజనసులభ, సులభప్రసాద, ప్రసాదితాశేషమంగళామానస, మానసాధ్యాతభవచ్చరణశ్రీమదిమ్మానేనిశరభలింగానుగ్రహార్థాసాదితశ్రీరామజోగిగురుస్వరూప, దక్షిణామూర్తే, నమస్తే, నమస్తే, నమః॥ ౨౪॥

శ్లో॥ శర్వాయ ముక్తినిలయాయ మహేశ్వరాయ। గౌరీశ్వరాయ పరమాయ నిరీశ్వరాయ।
సర్వేశ్వరాయ వితతాయ విలక్షణాయ। భక్తాసుకల్పతరవే గురవే నమస్తే॥ ౨౫॥

గణాగోచరసమగీతిసంయుతసర్వలఘుసీసము.

పరవరపురహరగరధరసుఖకరమురహరశరశివపరమపురుష।
సురుచిరమృగధరనరసురవరఖరహరనిజజనదరహరణసతత।
గుణగణకవిమునిజనజినపశుపతి, స్మరహరగజముఖజనకగిరిశ।
ఘనభవభయహరధనపతిసఖభవ, స్థిరతరవరపుర, యురగధరణ॥

తే॥ గీ॥ సకలజగదవనవరణసమరసహృద। యకరిదనుజహరణక్షణ, నికరకరణ।
శశిధరణవరద విశదశమదమముఖ। విమలసుగుణసముదయయుతమఘహరణ॥ ౨౬॥

మాణవకవృత్తము॥ ఏణధరామోక్షకరా। ప్రాణపదామారహరా।
బాణసుపర్వారినుతా। శోణజటాజూటయుతా॥ ౨౭॥

సీ॥ బ్రహ్మాండములమించిభస్మంబునొనరించిగరళంబుభూమికిఁగదిసినపుడు।
లోకజాలంబులుచీకాకునొందఁగఁద్రిపురరాక్షసులువర్తించినపుడు।
సకలబృందారకుల్ సంక్షోభమందంగనలజలంధరుఁడిలవెలసినపుడు।
నిఖిలభూతంబులనిర్మూలముగఁజేయుప్రళయమూర్వికిఁబర్విప్రబలినపుడు॥

తే॥ గీ॥ ధీరుఁడై దాల్చెనెవ్వఁడపారమహిమ। నాశమొనరించెనెవ్వఁడునవ్యతోడ।
గెలిచెనెవ్వఁడునిత్యుఁడై నిలిచెనెవ్వఁ। డట్టిసర్వేశునినుఁగొల్తునఘవినాశ॥ ౨౮॥

వ॥ అనియివ్విధంబునస్తుతియించిననాయందంతఃకరణావిశేషంబుచేఁదనభక్తపరాధీనత్వంబుప్రకటంబునొందనిజాకారంబుగలింగదేహంబునహృదయలోచనగోచరుండైననిరామయబ్రహ్మజ్ఞానాంశానాహతంబునందుద్భవించిహృదయాకాశంబునకెక్కి బ్రహ్మాండంబుభేదించుచుఁబ్రణవాకారనాదంబునదిశలుపిక్కటిల్లనిట్లనియె, నీవునియ్యద్వైతవిజ్ఞానవీక్షణంబుచే నెల్లసమయంబులననుదృష్టించుచుజీవన్ముక్తిసుఖంబనుభవించుచునుండఁబ్రారబ్ధలబ్ధావసానసమయంబునఁ ఘటాకాశంబుమహాకాశంబునందుమిళితంబైనచందంబుననవండంబుగనాయందువిదేహకైవల్యంబునొందెదు సందియంబింతకైనలేదిప్పుడునీవువేటపాళెంబనుపురంబుననుండుటంజేసి యేతత్పురాధినాథుండనగుమదంకితంబుగమార్కండేయపురాణోక్తంబైనశ్రీమన్నారాయణాంశసంభవుండగుమఖ్రవజునిచరిత్రంబునలంకారచంద్రోదయం బనునామాంకితంబుగఁబ్రబంధంబొనర్పుముమున్నునీవుసంస్కృతంబునసంపన్నరాజయోగంబనుయోగశాస్త్రంబును, శివగీతశశికళయనుగానకావ్యంబును, గీతగౌరీశంబనుయక్షగానవినోదాష్టపదియును, నాంధ్రంబునఁజిత్రకేతూపాఖ్యానంబనుపురాణరత్నాకరంబును, ముముక్షుజనాహ్లాదంబనువేదాంతశాస్త్రంబును, కవిజనహృద్యంబనుబంధకవితాప్రబంధంబును, లక్షణప్రకాశిని యనుఛందోవిషయవాక్యగ్రంథంబును, కేవలబాల్యంబునభవ[illegible]గ్వరంబనువచనకావ్యంబును, మోక్షకామినీస్వయంవరంబనునాటకంబును, రచించితివివానినేఁబరమాదరణంబునఁగైకొంటినిప్పుడిదియునువిష్ణులీలాభివర్ణనంబుగావున॥ ౨౯॥

కం॥ సంతానసప్తకములోఁ। జింతితఫలదమయికీర్తిఁ జెలఁగిజగద్వి।
శ్రాంతమగుఁగానఁగూర్పుమ। నంతచమత్కృతిఁగృతిమదంకితనియతిన్॥ ౩౦॥

వ॥ అనియివ్విధంబునసెలవొసంగిక్షణమాత్రంబునకఖిలైక్యంబగుస్వపదంబునొందినగొంతతడవునకేనానిద్రాసమాధియందుమేల్కనిమదభీష్టార్థంబుసిద్ధించెననిపరమానందకందళితహృదయారవిందుండనై మొదలమద్వంశప్రకారంబభివర్ణించెద॥ ౩౧

సీ॥ కల్పాదివిష్ణుండుఘనపయోనిధిశేషతల్పశయనుఁడైనతజనిహారిక।
నాభికమలమందునలువబుట్టఁగనతని వెనుకనుదయించిరివరమతులు।
భద్రపద్మలునాగభద్రయశులువారివంశంబునందునవరుసఁబుట్టె।
నాదెనపద్మనాఖ్యాదులువీరిలోఁబ్రథమపుత్రునికులప్రభవమైన।
గురుతరపువ్వాడగోత్రంబునందునఁబరమేమ్మనేన్వంశవరుఁడునమిత॥

తే॥ గీ॥ దానగుణభాసితుండుసన్మాననీయ। వైభవోల్లాసశుభకరవర్తనుండు।
గోనసార్యుండుశివభక్తిగురుఁడనంగ। యశమునొందెనుజగమందువిశదముగను॥ ౩౨॥

చ॥ అతనికిఁబాపనాహ్వయమహామహిముండునుదారసత్యవా।
గ్వ్రితపవనాత్మజాగ్రజుఁడవార్యసముద్భవశౌర్యసూర్యసం।
హృతకితవాహితప్రతతిహృత్కుహరాంచదఖర్వగర్వగా।
ఢతమతమస్సమాజుఁడుదృఢప్రతిభుండుజనించెధీరుఁడై॥ ౩౩॥

ఉ॥ శ్రీకరుఁడిమ్మనేనికులశేఖరుఁడున్ సుగుణాన్వితుండుసు।
శ్లోకుఁడశేషదీనజనసుస్థిరపాలనదక్షుఁడార్యపు।
జాకరుఁడీశ్వరార్చనలసన్మతిశాశ్వతభక్తియుక్తుఁడి।
చ్ఛాకనదిందిరాలయుఁడుశాంతిఘనుండగుబాపనయ్యకున్॥ ౩౪॥

శా॥ శ్రీవీరేశ్వరలింగసత్పురుషుఁడున్ శ్రీయాదినారాయణా।
ఖ్యావిర్భావుఁడుఁగోటిలింగపతియున్ హర్షాత్మలీమారుతే।
జోవంతుల్సుగుణాన్వితుల్వితరణాస్తోకప్రసిద్ధుల్సుతుల్।
రీవింగల్గిరిసాధుచిత్తకవిగోష్ఠీప్రీతచేతస్కులై॥ ౩౫॥

వ॥ వెండియువారెట్టివారననందుఁబ్రథమపుత్రుండు॥ ౩౬॥

సీ॥ భవునివైఖరిపద్మభవునివైఖరిభవ్యభూతిచే శేముషీభాతిచేత।
చంద్రుకైవడిహరిశ్చంద్రుకైవడికళాయుక్తిచేవరసత్యసూక్తిచేత।
నింద్రుపోలికభూధరేంద్రుపోలికభోగపూర్తిచే ధైర్యవిస్ఫూర్తిచేత।
మిత్రుచాడ్పునఁజైత్రమిత్రుచాడ్పునభూరిదీప్తిచేలలితరూపాప్తిచేత॥

తే॥ గీ॥ నలరిపొగడొందెనిజహృదయారవింద। కందళితభక్తినందితనందివాహ।
నందనుఁడుభూసురారాధనప్రియుండు। నమరవీరేశలింగాఖ్యుఁడవనియందు॥ ౩౭॥

వ॥ ద్వితీయనందనుండు॥ ౩౮॥

సీ॥ శారదాభ్రశతారతారకాశరకాండకాండజాసనకాండఘనయశుండు।
రమణీయనలరాజరాజరాజకుమారమారసన్నిభసుకుమారమూర్తి॥
రమ్యచింతారత్నరత్నాకరభమిత్రమిత్రజద్యోద్రుమామితవితీర్ణి।
జ్వలితదావజ్వాలజాలాంబురుహబంధుబంధుప్రతాపశోభావిభాసి॥

తే॥ గీ॥ జగతిఁబొగడొందెనగణితసుగుణభగణ। సదృశహీరలలాటికాసంపరిష్కృ।
తాఖిలాశాంగనాలలాటాళిబుధవి। ధేయసుభగుండునాదినారాయణుండు॥ ౩౯॥

వ॥ తృతీయాత్మజుండు॥ ౪౦॥

సీ॥ తనదానమహిమసంతతమర్థిజనపుత్రపౌత్రాన్వయావనప్రౌఢి నెసఁగఁ।
దనచేతిహేతిదృప్తవిపక్షవక్షఃకవాటపాటనపాటవంబు నెఱపఁ।
దనధైర్యగరిమమందరధరాధరవరస్థిరవిస్ఫురణతోడఁ జెలిమిసేయఁ।
దనవాగ్విలాసంబు ఘనసుధారసఝరీపృథుమాధురీసాధురీతి నెసఁగఁ॥
గీ॥ దనవిమలసన్నిధానంబు తతమనీషి।జనమునకు సన్నిధానమై మనఁగ సకల।
తీర్థయాత్రాపరిష్కృతదేహయష్టి।కోటిలింగాఖ్యుఁడుజ్జ్వలగుణవరుండు॥ ౪౧॥

ఆ॥ గీ॥ అందుఁ బ్రథమపుత్రుఁడై నట్టివీరేశ।లింగమహితయశునిరంగదమల।
భక్తిపరుని దానభాస్వరువరలీల। లెన్నఁదరమె భువిని నెవరికైన॥ ౪౨॥

వ॥ అదియెట్లన్న॥ ౪౩॥

ఉ॥ తత్త్రితయంబునందమితధార్మికతావిభవప్రసిద్ధచా।
రిత్రుఁడు వీరయాఖ్యుఁడలశ్రీనిధులాదెయకోటయాహ్వయుల్।
పాత్రతఁదమ్ములైతనద్విబాహువులున్బలెఁ బేర్మిమై మనన్।
ధాత్రినిఁగీర్తిఁబొందెశుభదస్థితిసర్వదిగీశవేద్యుఁడై॥ ౪౪॥

వ॥ మఱియు నవ్వీరేశలింగమనాయకుండు, సదవనాస్పదదయారసహృదయుండును, సుమహితసమస్తార్థిజనకుముదప్రమదకరసకలకకుబంతరనిరంతరవిశ్రాంతవిశ్రాణనహిమకరోదయసముజ్జృంభితశుంభద్యశఃకలశార్ణవనటద్విశాలసుగుణకల్లోలవిలంఘితావధివసుధరరోధఃప్రఘాణుండును, తనూధృతవినూతనకనత్కనకదుకూలాంచలావధీరితచంచలావితానుండును, త్రిపుటభేదనభేదనోద్యమసముద్యత్ప్రోపాటోపమహాకాలఘాలానలాభీలజ్వాలామాలికోపమప్రతాపతపనదారితసమదారిప్రమదాకుచలికుచనిచితచకచకద్రుచిరముక్తాహారతారకావారకచనిచయరుచితిమిరవదనవిధుస్మితచంద్రికావిలాసుండును, నిఖిలాశ్రితజనవనవసంతాయమానానూనదానలక్ష్మీనివాసుండునునగు నాసద్గుణభాసురుండద్దంకి, కోటదేవరాయపల్లి, గూహూరు, సంగంబు, మొదలుగాఁగల నేకపురవరంబులఁ దహశీలుదారునామకోద్యోగంబుఁ జేసి, యాధికసుకృతవంతుండును, దిగంతరాక్రాంతయశఃపరిపూరితుండును నైవర్తిలె నెట్లన్న॥ ౪౫॥

సీ॥ తతదివ్యచంద్రికాధవళాంశుకముఁగట్టి గగనగంగాకంచుకంబుఁదొడిగి।
హిమశైలరజితశైలములను పాలిండ్లపైఁ దారకాహారపటలి మెఱయ।
నమరశాఖిసుమాళియవతంసముగఁ గ్రాలవీణాశ్రుతినినల్వరాణి వాడఁ।
గలశాంబునిధితరంగమృదంగనిస్వనంబలరమహానటుం డాటఁగఱప॥

తే॥ గీ॥ ఘనశరద్ఘనమనుతిరస్కరణిమించి।చంద్రవదనంబుదోఁపలాస్యంబొనర్పఁ।
బరగవీరేశలింగధీవరునికీర్తి।కాంతబ్రహ్మాండభవనరంగంబునందు॥ ౪౬॥

సీ॥ ఉరమందుఁబూనకచరమాంగమునఁ బూనుకమతనాథుని బొందుఁగనఁగ నేల।
యురుమదోన్మత్తతఁ బఱగిమే నెఱుఁగని దిగ్గజంబుల పొందు దివురు టేల।
కుటిలభుజంగుఁడై చటులవృత్తిఁ జరించు గరుడునితోడ సఖ్యంబదేల।
గ్రావపూరితమయి కడుజడత్వంబునఁ గదలని గిరుల సాంగత్యమేల।
తే॥ గీ॥ యనుచుఁ గూర్మహరిద్విరదాహినాథ।పర్వతంబులకూటముల్ వరుసవిడిచి।
సరసవీరేశలింగధీవరుని భుజము।నందువసియించె సుఖముగ నవనికాంత॥ ౪౭॥

సీ॥ శ్రీకరార్యస్తుతాస్తోకధర్మైకశోభాకరుండు విభావిభాకరుండు।
చండబాహార్జితాఖండసద్వైభవాఖండలుండు జితారిమండలుండు।
శేషాహిభాషావిశేషానుకారిసంభాషణుండు రుదయాభూషణుండు।
బంధురత్క్షణకళాబంధురప్రతిభాధురంధరుండు వితీర్ణికంధరుండు।
తే॥ గీ। దుష్టరిపుభీతికరవనదుర్గసహిత।మహితవిలసదరల్ పురిమందిరుండు।
సుందరుండు మహాధైర్యమందరుండు।దివ్యవీరేశలింగసుధీవరుండు॥ ౪౮॥

తే॥ గీ॥ అట్టివీరేశలింగార్యుఁడాదెమాంబ।యనెడుసాధ్విని బెండిలియైఘనుండు।
శరభలింగాఖ్యనుఁగాంచె సద్గురూప।దేశశివభక్తువరచిదాకాశమతిని॥ ౪౯॥

వ॥ ఇట్టినేను। ౫౦॥

షష్ఠ్యంతములు

కం॥ శ్రీరామజోగిసద్గురు।ధీరసునామునకు దేవదేవునకు భవో।
ద్ధారకునకుదారునకు।న్నారాయణసఖ్యునకును న్యాయపథునకున్॥ ౫౧॥

కం॥ ధీరునకు సకలనిగమా।ధారునకు నిరంతరాత్యుదారునకు నిరా।
కారునకు భక్తజనమం।దారునకు ననాద్యఖండితశరీరునకున్॥ ౫౨॥

కం॥ రంభాకుచకుంభపరీ।రంభానందద్విపక్షరాణ్ణుతశౌర్యా।
రంభునకున్ శుంభజ్జయ।సంభాసితనిజభుజాసిసంరంభునకున్॥ ౫౩॥

కం॥ నగపతివరచాపునకున్।నగధరసద్బాణునకును నగజేశునకున్।
మృగచర్మాంబరధరునకు।మృగయాపురివర్యునకును మృగధరణునకున్॥ ౫౪॥

వ॥ సమర్పితంబుగా నాయొనర్పంబూనిన నలంకారచంద్రోదయంబను మహాప్రబంధంబునకుం గథావిధానం బెట్టిదనిన మున్ను మార్కండేయుండు క్రోష్టియను శిష్యునకెఱింగించిన తెఱంగునందిరంబుగ జైమిని మహామునికింబక్షులిట్లనియె॥ ౧౫॥

కథాప్రారంభము.

సీ॥ ఏవీట సౌధాగ్రసౌవర్ణకలశంబులబ్జకోశంబులౌనమరధునికి।
నేవీట సతులతనూవిలాసంబులు ప్రార్థనీయంబులౌనచ్చరలకు।
నేవీట మణిదీపికావిభావిభవము భావంబొనర్చువిభావరులకు।
నేవీటఁ జంద్రశాలావితానస్థహీరములు తారావళీభ్రాంతినొసఁగు॥
తే॥ గీ॥ తుంగతరరోహణాచలశృంగతులిత।గురురుచిరరత్నశోభితగోపురంబు।
చెలఁగునైశ్వర్యసుషమావిశేషహసిత।సురపురంబు ప్రతిష్ఠానపురవరంబు॥ ౧౬॥
చ॥ ధరనొకరాజశేఖరుని తానకమైతగు వెండికొండవి।
స్ఫురణమదెంతయుంచవధిభూధరరాజమనేకరాజశే।
ఖరులకుమన్కియైబహుళకాంచనసంపదఁదాల్చియస్ఫురిన్।
స్థిరముగనిల్చెసాఁగనకశృంగసమున్నతవప్రమొప్పగున్॥ ౧౭॥
కం॥ అన్నగరికోటకొమ్మల।కెన్నఁగఁగల్యాణసహితపృథుమణివరరా।
గోన్నతిగలుగుటయరుదే।సన్నుతవిష్ణుపదసేవసతతముదొరకన్॥ ౧౮॥
తే॥ గీ॥ కలశభవుఁడుతన్నుఁగడునల్కవెండియుఁ।ద్రావునేమొయనుచుఁదల్లడిల్లి।
యబ్ధిఖేయమగుచునప్పురిడాగెనో।యననగడ్తదనరునద్భుతముగ॥ ౧౯॥
కం॥ పాతాళభువనపన్నగ।జాతముతత్ఖేయతోయజాతమృణాళ।
వ్రాతములఁగాంచినిజకాం।తాతనులతలనుచుఁబెనుచుఁదతమోహమునన్॥ ౨౦॥
ఉ॥ మేలిపసిండిమువ్వగమిమించుపతాకలుచిత్రరత్నపాం।
చాలికలబ్జరాగకలశద్యుతులుంగలచంద్రశాలికా।
జాలమువొల్చుపట్టణఁపుసంపదఁగన్గొననిల్చునిర్జర।
స్త్రీలనభస్స్థలీచ్ఛిఖరదివ్యవిమానవితానమోయనన్॥ ౨౧॥
చ॥ అరుణగభస్తిమున్నహరహంబునునంబరవీధినేగఁగాఁ।
బురవరభర్మహర్మ్యచయముల్ గమనంబునకడ్డమైనచోఁ।
దురఁగములన్మరల్చిధృతితోనగరోత్తరయామ్యపార్శ్వస।
త్వరణులఁదేరనూరుఁడువెసన్ గడపన్ జనుచుండునెప్పుడున్॥ ౨౨॥

కం॥ నెచ్చెలులభంగినిచ్చలు।వచ్చుచుఁబోవుచునెయుండువాతాయనముల్।
సొచ్చుచుఁదరుణులనఖరుచి।మెచ్చుచుఁదారకలువీటిమేడలత్రోవన్॥ ౨౩॥
చ॥ అలగ్రహరాజితేజమిసుమంతయుఁగన్పడకుండనెప్పుడున్।
గలఁచఁగఁగోరికేతువుపగంగొనివిష్ణుపదంబుముట్టియుం।
పలరననేకరూపములనర్కునిఁగప్పెననంబురంబునం।
దలరుసురత్నసౌధశిఖరాళినటత్స్ఫుటకేతుజాతముల్॥ ౨౪॥
కం॥ చందురుడందులమేడల।సందులఁజనుచుండి కావ్యసంగీతకళల్।
సుందరులవలనవినితాఁ।జెందెఁగళానిధియనంబ్రసిద్ధిధరిత్రిన్॥ ౨౫॥
చ॥ లలితజలోర్ధ్వయంత్రరుచిగలంబసపొడిగధూపధూమకుం।
తలములఁగేతుహస్తకలనన్నగకేందిరవిప్పిసొమ్ములం।
దళియలనుంచెఁబ్రోవులుగనాఁబొలుపొనవరత్నరాసుల।
న్విలసిలుకాంచనాంచితవణిగ్విపణీరమణీయహట్టముల్॥ ౨౬॥
చ॥ జిలుగుకడానివన్నియలఁజెన్నగునున్నతసౌధవీథివే।
డ్కలశశికాంతజాలములడగ్గరిసారెకుఁదొంగిచూచుక।
న్నెలముఖలక్ష్మికిన్ సురధునీవికచాబ్జములోడెఁగానిచో।
లలినవిదుర్యశంబలికులచ్ఛలనన్వహియింపనేటికిన్॥ ౨౭॥
కం॥ శ్రుతిముఖ్యసకలవిద్యల।గ్రతుసద్వ్రతజపతపఃపరంపరనచటన్।
శతధృతిసృజియించెనరా।కృతులుగనన్ఁదనరుదురుపురిన్ విప్రవరుల్॥ ౨౮॥
కం॥ మారులువరరూపమునఁగు।మారులుదోశ్శక్తి, భూతిమహిమంబునఁగా।
మారులు, దానమునరవికు।మారులు, వఱలుదురు రాకుమారులు వీటన్॥ ౨౯॥
కం॥ ఆర్యనుతులగుచునచటన।హార్యసమానధనరాసులార్జింపుచున।
ర్యార్యాపతిహితసములుమ।హార్యులుదనరుదురకుంఠితౌదార్యములన్॥ ౩౦॥
కం॥ హలరేఖలులక్ష్మికర।విలసనములుబహులభద్రవిభ్రమగతులుం।
గలిగిహరిచరణసదృశత।నలరుదురలఘుబలమొప్పనప్పురిశూద్రుల్॥ ౩౧॥
తే॥ గీ॥ బలవదుత్తుంగరూపవైభవమతిస్థి।రాభరణలీలతతగండశోభితరుచి।
శ్రితఘనాళిసదావనశ్రీయుఁగలిగి।పొలుచుభూభృన్నిభంబులప్పురినిభములు॥ ౩౨॥

చం॥ స్థిరతర రాజమాళిహిత సేవకులంబున కెల్లఁ గల్గగా
హరిణములాదిదుర్గముల నాయతసత్కరణాప్తి నుండి స।
త్త్వరచితసారయోగగతి వాయుజయంబొనఁగూడ వీటిలో।
నరయుననంతవర్ణకములై హరులై బహుతన్ బ్రవర్తిలున్॥ ౨౩॥

కం॥ ఘనచక్రఘటనసంపదఁ। దనరి ప్రభాతంబులట్లు ధరణీశులరీ।
తిని విలసిల్లుఁ బురవరం। బునఁ గాంచనరత్నదీప్తము లగురథంబుల్॥ ౨౪॥

సీ॥ సంగీతనృత్యకౌశలము మెచ్చుటఁ బలె గాయన్నటీకైశికములు నిమిరి।
దంపతీప్రణయవాదములుదీర్పఁ బలె వేకువల సౌధగవాక్షకోటిదూతి
స్వపథశ్రమంపునీర్వట్టుచేఁ బలె రతిశ్రాంతాంగనాస్యఘర్మజలమాని।
సాంకవమృగమదచంద్రసౌరభములు గైకొనంగఁ బలెనంగళ్ల మెలఁగి॥
తే॥ గీ॥ పురతురంగమగమనచాతురికి నోడి। వింతసిగ్గునఁ దనయెక్కురింత నడిగ।
నడవమినననంగజడనగు నడకలడర। నందొలయుచుండు మలయమందానిలుండు॥ ౨౫॥

సీ॥ అమితరసప్రౌఢినలరెడి సరసుల నెనయుటవలనఁ బద్మినులనంగ।
లలితబంధవిశేషముల మహాభోగులఁ దనుపుటవలన భోగినులనంగ।
ఘనతరాగములఁ బెంపెనసి పల్లవలాభగరిమఁ దాల్చుటఁ గలకంఠులనఁగ।
తజ్జ్ఞులు వినుతింపఁదగు వెలలందు మమనుటచేసు రుచిరమణులనంగఁ।
తే॥ గీ॥ బ్రబలితతమంజులాస్యవిభ్రమసమృద్ధి। లలరఁ బ్రీతి ధిరతరహాస్యములను వలఁతు।
లగుచు రంభాదుల జయించు సొగసునఁ బురి। వఱలుచుందురు వారసుందరులు బళిరె॥ ౨౬॥

సీ॥ రమణియొత్తులకె మిరతికల్పచయమిమ్ము వలదందు నిడుదురే వచ్చినపుడ।
వెలయనీపుష్పాప్తి వేళఁ దెల్పుము తావులంటి చూచినఁ దోఁచు నడుగ నేలఁ।
దిలకింపు మెలతా మరలదండ నొసఁగుము నెనరొప్పఁ గావలసిన నుగొనుము।
విలువఁ జేకొని యెదనలరుగంతులనిమ్మంచు బంతులిప్పుడు దంటిసనుగందు॥
తే॥ గీ॥ ననుచు నర్మోక్తిరచనల ననుచు వేడ్కఁ। దమ్ము నలరమ్మ మేటిచైదమ్ములఁ గని।
సరసతలు చూపు విటులకు సరములిడుచుఁ। బుష్పలావికలుందు రప్పురమునందు॥ ౨౭॥

మ॥ సురసాంచద్ఘనపుష్పపూరితములై సొంపొంది దృష్టాండజో।
త్కరసంచారపటుత్వముల్గలిగి రంగద్భృంగసంగీతము।
ల్వఱలన్ సారససౌరభానిలసదాభంగాగమంబుల్దగన్।
బురినుద్యానములున్ సరోవరములున్ బొల్చున్ సమత్వంబునన్॥ ౨౮॥

శా॥ ఏతాదృక్షమహానీయసంపదల పుట్టిల్లై శుభస్థానమై।
ఖ్యాతస్వీనవరత్నకీలితవతంసంబైన యాపోలువి।
ఖ్యాతిం జెందఁగ నేలుచుండు గుణరత్నాంభోధి శస్త్రాంజయుం।
డాతం డాతతశాతహేతిపవికృత్తారాతివీరాద్రియై॥ ౨౯॥

సీ॥ తనయశోనల్పకల్పనగాటవికిఁ బయోభృత్పథంబు పరభృతముగాఁగఁ।
దనప్రతాపమహాజ్వలనకీలములకర్కబింబంబు విస్ఫులింగంబుగాఁగ।
దనజయలక్ష్మినితంబినికఖిలదిగ్వలభులు విహారణస్థలులుగాఁగ।
దననిరంతరదానధారానదికి సాగరములు గర్భజలాశయములుగాఁగ।
తే॥ గీ॥ తనవినిర్మలచరితసుధాసరోంత।రమునకబ్జభవాండభాండములు పుండ।
రీకముకులాళిగాఁగ వర్తిలు ధనుర్వి।ధానమృత్యుంజయుండు శస్త్రాంజయుండు॥ ౩౦॥

వ॥ మఱియు నీసమస్తప్రశస్తనిస్తులాప్రమేయసుగుణవిస్తారుండగు శస్త్రాంజయుండు నిఖిలాశావిలాసినీకర్ణమండితమండనాయమానకుండలీకృతకీర్తిలతాక్రాంతవిశ్రాణనపల్లవసల్లలితోల్లాససకలభూతదయాకుసుమగుళుచ్ఛుండును, నిరంకుశప్రతిభాప్రభావిభాసితుండును, కదనక్షోణీసదనసమదహృదయవైరివీరవారపరిహారప్రకారప్రచారావార్యధైర్యశౌర్యవీర్యధుర్యుండును బ్రచండాఖండకోదండవిద్యామండప్రకాండప్రజ్ఞానధురంధరుండును, ధీరోదాత్తఘనధరాధరుండును, నయి తనకప్ప్రతిష్ఠానపురవరంబు రాజధానిగా రాజిలరాజరాజునుంబోలెఁ దేజోవిరాజమానుండై సకలకువలయంబవక్రవిక్రమంబున నేకచక్రంబుగఁ బరిపాలింపుచుండె॥ ౩౧॥

కం॥ ఆరాజశిఖామణికిఁ గు।మారుండు కుమారసదృశ మానిత వీరో।
దారుఁడు మఖవజ్జాఖ్యు।డ్మారమణుం డలరుచుండు సద్గుణనిధియై॥ ౩౨॥

సీ॥ సరసిజాక్షుఁడువోలె సిరితోడనలరి భర్గనిభంగి నార్యానుకూలుఁడగుచు।
గంధర్వరీతిఁ జక్కనిరూపుఁ దాల్చి యబ్జునిమాడ్కి గురుకళాపూర్ణుఁడగుచు।
పరమేష్ఠిగతి మంజుభాషాఢ్యుఁడై సరిత్పతిపోల్కి నిమ్నస్వభావుఁడగుచు।
సూర్యునిపగిదిఁ దేజోమహత్త్వముఁ గాంచి ఘనుని కైవడి దానకలితుఁడగుచు॥
తే॥ గీ॥ నాగమార్గజ్ఞుడై వివిధాస్త్రశస్త్ర।వేదియై దండనీతిపరీణుఁడగుచు।
నమరు సమధికభోగమహావిభవశ।చీవిభుండు మఖవ్రజభూవిభుండు॥ ౩౩॥

ఉ॥ ఆవిభుఁడామహాంబుధి యనంగ నియద్భుతమంచు ముత్తురుండయ్యెఁ దా
జావక సైల్యమొందితగఁ జంద్రుఁడు దూరపదంబుఁ జెందఁగన్
భావజుఁ డింతయున్వ్యసనభంగము నొందిన మామ దేర్పవే
భూవరుఁ జేరియుండ మునఁబోలక నంగతనొందె నిద్ధరన్॥ ౧౪॥

వ॥ మఱియు నతండు నారాయణాంశసంభూతుండగుటం జేసి వినీతుండును సమపరిజ్ఞాసమేతుండును గావున జనకుననుజ్ఞ యౌవరాజ్యాభిషిక్తుండై, నల, నృగ, సగర, భగీరథ, దుంధుమార, సుహోత్ర, మాంధాతృ, శ్రీరామాదుల కరణి ధరణీభరణదక్షుండై, దీనాలాపంబులు శరణాగతశాత్రవముఖంబులయంద, వక్రభావంబు లధిజ్యశరాసనంబులయంద, దృఢబంధంబులు సురతంబులయంద, కుటిలవటనంబులు వేశ్యాజనంబులయంద, సదాపత్ప్రాప్తి చేకొని పెట్టుటతరుణీమంజీరంబులయంద, మదాంధత్వంబు నందిరుఁగుట కరిఘటలయంద, పరుషదండంబువలనఁ జక్రపరికంపంబులు వాడముట కులాలకృత్యంబులయంద, సమస్తవస్తుసంపదలందోఁచుట లీలాదర్పణంబులయంద, పాంసులాత్వంబవనియంద, చెన్నొందుచుండఁ, దనధర్మంబునకభావంబును, దనదానంబునక ప్రమాణతయుఁ, దనక్రోధంబునకస్థిరత్వంబును, దనవిక్రమంబునకసహ్యతయు, దనయశంబునకతివ్యాసంగవ్యాప్తియుఁ, దనగుణంబులకత్యాశాపరివృత్తియుఁ, దనలేమికి లేమియుం దవులంజేసి యఖండసామ్రాజ్యధుర్యుండై, మహావీరుండయ్యును బరలోకకథాభీరుండై, కామార్థపరుండయ్యును విమలధర్మప్రధానుండై, యనేకపరిజనపరివృతుండయ్యు ననేకధనుస్సహాయుండై, భూమండలంబున నెల్లెడ నిరంతరపయోధారాసారంబులు జలధరంబులందుంబోలె ధేనువులందును, ననంతకళ్యాణాలంకరణంబులు జనశరీరంబులందునుంబోలె గృహంబులయందును, సంపూర్ణఫలవిలాసంబు లారామంబులందుంబోలె సస్యంబులందును, నపరిమితామోదంబులు సరిక్చందనాదులందుంబోలె సకలప్రాణిచయంబునందుం గలిగి విలసిల్లు ధర్మపరిశీలనంబున బ్రజాపాలనంబుఁ గావింపుచుండ॥ ౧౫॥

మత్తకోకిల॥ అంతభూరమణీధృతాభినవారుణాంశుకరూపసం
క్రాంతపల్లవకాంతిదంతురకాననాంతమనంతమో
హాంతరంగవధూనితాంతదృగంతకాంతలతాంతసం
భ్రాంతిభృంగలతానిశాంతము బల్వసంతము భాసిలెన్॥ ౧౬॥

చ॥ శ్రుతిహితవాక్యముల్ బలుకుచున్ ద్విజపాళి యెలుంగెఁ గేళిప
ర్వతశుభవేదులందుఁ బ్రసవర్తుదినాత్మవివాహవేళకున్
న్నతలతికామహీజమిథునంబులకైనిరతోత్తరంబుదా
రతనిడు ముత్తియంపుఁ దలఁబ్రాలన జాలకరాజి రాజిలెన్॥ ౧౭॥

చ॥ ఎలయుచుఁ దేఁటిమొత్తఁపు మొయిల్పయిఁ గప్పిరవంబొనర్పఁగో
యిలలనువానకోయిలలు హెచ్చఁగ నచ్చఁపుఁ బూవుఁ దేనెసో
నలుగురియన్వనానిలమునం గొమరొప్పఁ జలించె గొజ్జెఁగం
గులగతిఁ దియ్యమావిమొలకున్నలఁ గెందలిరాకుజొంపముల్॥ ౧౮॥

మ॥ వనరాజ్యోద్గతఫేనముల్ వనరమావక్త్రప్రభారమ్యమం
డనరోచుల్ మధుపప్రతానమధుపానప్రక్రియాశాప్యపా
త్రనికాయంబులు చైత్రరాత్రిముఖనిర్యత్తారకల్ వల్లికా
వనితాంచద్దరహాసముల్ సితసుమవ్రాతంబులొప్పెన్ వనిన్॥ ౧౯॥

చ॥ చివురుఁగటారులన్ విరులసింగిణులుం దలిరాకుబాకులు
న్నవదళశింజినుల్ సుమపరాగమునన్ మెఱుఁగెక్కఁ జేసి మా
ధవుఁడనుఁగైనమారునకుఁ దానొనఁగూర్చినయస్త్రశాలల
ట్లవిరళలీలనొప్పె వనిసంచితమంజునికుంజపుంజముల్॥ ౨౦॥

చ॥ కొలఁకులఁ దేలి తేలి తొవగుంపులకంపులసోలిసోలి క్రమ్మా
కులపయి క్రాలి క్రాలి సుమగుచ్ఛసుగంధముఁ గ్రోలి క్రోలి తీ
వలగమిఁ గ్రాలి క్రాలి తరుపజ్జులనీడలఁ దాళి తాళి మే
ల్నిలుకడనీ చెనామనివనీతలశీతలవాతపోతముల్॥ ౨౧

కం॥ అలినీకుటుంబినులకున్ । లలినీరఁపుబొమ్మరిండ్లలతికాపాంచా
లులనవపుష్పోద్గమవే । ళలవనరమ తేనెవిందులను గావించెన్॥ ౨౨॥

కం॥ వసుపతితానగుటనునల । వసుపతి మైత్రికిఁ దదాశవఱలెననవిభా
వసుఁ డుత్తరంపుఁ ద్రోవను । మసలెన్ దనమిత్రభావమహిమ దలిర్పన్॥ ౨౩॥

తే॥ గీ॥ విరహితతిమీఁద దండెత్తుమరునివిజయ । కాహళులభంగి మొరసెఁ బికవ్రజంబు
లమరెఁ గోరకములఁ గింశుకములుఁ గాన । నస్థలీస్త్రీలకెంపులనత్తులనఁగ॥ ౨౪॥

సీ॥ నవరసామోదంబు సవరించె నెయ్యది తరులయందును ఘనతరులయందు।
సుమనోవికాసంబు సమకూర్చె నెయ్యది శ్యామలందును నవశ్యామలందు।
మధుపరాగసమృద్ధి మననిచ్చె నెయ్యది తమ్ములందును లతాంతమ్ములందు।
లలితకుంకుమపత్త్రకలన మెయ్యది నించెఁ గొమ్మలం దెలమావి కొమ్మలందు।
తే॥ గీ॥ నట్టి సురభికి సురభివిఖ్యాతి గలుగు।టరిది యే సత్ఫలములు ద్విజావళులకు।
బాలగణికలకును నవీనపల్లవాప్తి।లలిఁ బ్రసవయుక్తి వంధ్యాదులకును సంగ॥ ౯౫॥

లయవిభాతి.

తళతళని మెఱుఁగలరె నలరులను గలికలను జలజలని వఱదలు గిబలు మధువు వాలెన్।
గిలకిలని కలికి చిలుకలపలుకులు లిసెన లబలములలికులములను గలయఁ బోలు పాలెన్।
ఫలరసములు లిచిలతికలకొనలఁ బోలి చెఁగలగలమను చుబరిణతఁ బుదళములిల రాలెన్।
జెలువులకుఁ జెలులకును వలపు లెద పెలసెఁ గలకలరుతులఁ గొలకులను నెలకొని యొనంచల్॥

సీ॥ తరులలోఁ దీవపందిరులలో విరులమంజరులలో మకరందఝురులఁ గ్రోలి।
గములైతనర్చి పున్నాగములపైఁ దగి పరాగములు పైకొనిసు రాగములమించి।
చెలువొందుగుజ్జుమావులయందుఁ దలిరుఁ గ్రోవులయందున నలతావులఁ బెనంగి।
స్ఫుటములై కలితనిష్కుటములై శ్రితపుష్పపుటములై ఘనవనీతట మెలరసి।
తే॥ గీ॥ తమిని మొగపెంటిపిల్లతండములుఁ గలసి।గలశిరంబులఁ బూదేనిగప్పికొనఁగఁ।
గొనగరులు విప్పియపుడు ఝుమ్మను మఁ బొవల।బొడలరొదలిడికొదమతుమ్మెదలు మెదలు॥

మ॥ కలితాశోకలతాంతదీపరుచిరంగత్కుంజగేహంబులోఁ।
గలకంఠీతతి రాగవీక్షణము సోకన్ దార్పఁ గాదక్షిణా।
నిలుడల్లల్లనఁ దావులంటుకొను నానీరంధ్రి మాధ్వీరస।
చ్ఛలఘర్మోద్గములై వడంకిరిల వాసంతీలతాబాలికల్॥ ౯౮॥

మ॥ ఘనరంగంబులపైఁ దమాలవృతి నేపథ్యంబులొప్పంబిక।
స్వనగీతంబులతో మరున్నటుఁడు లాస్యప్రౌఢి నేర్పంజిగు।
ళ్ళను కేల్దిప్పుచువల్లిపాత్రములగుం పాడన్వసంతప్రభుం।
డనుకంపామతి మెచ్చియిచ్చెఁ గుసుమప్రాంచన్మణీభూషలన్॥ ౯౯॥

లయగ్రాహి.

చందనమహీగుహములందుఁ బెనగొన్న గురువిందను మదీవియలపందిరులలోఁ బెం।
పొందివిరవాజిపువుగందవడి లేచి చనుమందమలయానిలునిఁ జెందుపెనుతావిన్।
గ్రందుకొని ఘుమ్మరను చుఁదనరు పూబొదల సంగులమెలంగి బలుచందములచేతన్।
కందసుమబృందమకరందరసబిందువుదుల విందులుగఁ గ్రోలెను మిళిందతతులెల్లన్॥ ౧౦౦॥

సీ॥ మునుమాపు నలివిచ్చు బొండుమల్లెలు సోగ క్రొమ్ముడి నెరతావిఁ గ్రుమ్మరింప।
నునుజిగురాకుపొమ్పలవిరిపరుపుల నెసఁగు నేలకి పొదరిండ్లఁ జొచ్చి।
మధురసీధురసాత్తమదమాంద్యమునఁ బునః పునరుపగూహనంబున మిటారి।
వలిచన్నుఁగవ లురంబున నాటననఁటులక పురంపుఁ బోడిఁ జిమ్ముకమ్మ తెమ్మె॥
తే॥ గీ॥ రలునితాంతోపరతిపరిశ్రమసముద్ధ।కమ్రగల్లతలస్వేదకణికలార్పఁ।
బతులరొయ్యెడఁ గూర్కు సతులు రేపకడఁ దెలసి।రలఘునిష్కుటశుకపికకలకలముల॥ ౧౦౧॥

వ॥ ఇట్లు సకలజగదామోదకరవిలాసభాసురంబులగు వసంతవాసరంబులు జరుగు చుండ నఖండ సౌందర్యధుర్యతామకరధ్వజుండగు మఖవ్రజుండు పుడమిం బాలింపుచుండె॥

కం॥ అని మార్కండేయమహా।మునిక్రోష్టికిఁ జెప్పినట్లు ముదమునఁ బక్షుల్।
ల్వినుపించిన నపుడా జైమినియున్వ్వలికథనుఁ జేర్మి మెయినడుగుటయున్॥ ౧౦౩॥

చ॥ సురగిరిధీరధీరచితశోభితదివ్యకళాప్రసంగసం।
గరజయశూరసూరిజనకల్పకపాదపపాదసావనా।
చరచరిమార్గసారగురుసన్మయచిన్మయసాక్షిభాస్వరా।
స్వరపరిభావభావభవసంహరసంహితసంహతిస్తుతా॥ ౧౦౪॥

కం॥ ప్రేమాస్పదవరకామాకామాంతకయంతకాంతకాకాంతియశో।
ధామాధామవిజితరిపు।భీమాభీమబలయోధభీమస్తోమా॥ ౧౦౫॥

పంచచామరము

మలీమసప్రణాశభాసమానితాత్తధీరసా।
విలాసమానసప్రకాశవిశ్వకృద్దయారసా।
కలాదసత్కళాకలాపకావ్యకంజఖంజనా।
పలాశభంజనప్రతాపభక్తచిత్తరంజనా॥ ౧౦౬॥

మాలినీ.

నిరుపమగుణజాలా నిర్మలానందలోలా।
సురుచిరతరలీలాక్షోభితాత్మైకహేలా।
స్మరశరవరకేళీసంవిదాశ్లేషశీలా।
సురతరువిటపిశాలాశాలిపుష్పాభ్యధిమాలా॥ ౧౦౨॥

గద్య.

ఇది శ్రీమదిమ్మానేన్యన్వయపయఃపారావారరాకాసుధాకరానవరతదేవబ్రాహ్మ
ణపూజావిధేయదిగంతరాక్రాంతయశఃపరిపూరితశ్రీబాపనార్యపౌత్రవీరే
శలింగనాయకపుత్ర శ్రీమద్గౌరీరమణచరణారవిందామందమకరంద
పానతుందిలేందిందిరాయమాణ శ్రీదక్షిణామూర్తి రామయోగి
గురుప్రసాదసమాసాదితసంస్కృతాంధ్రభాషాచతు
రకవితావితానానూనవైభవబుధజనవిరాజ
మానశరభలింగాభిధానప్రణీతంబైన
యలంకారచంద్రోదయంబను
మహాప్రబంధంబునందుఁ
బ్రథమాశ్వాసము.

శ్రీ. శ్రీ. శ్రీ.

శ్రీమేధాదక్షిణామూర్తయే నమః.

శ్రీ మఖధ్వజ చరిత్రంబను నామాంతరము గల

అలంకారచంద్రోదయము.

ద్వితీయాశ్వాసము.

క॥ శ్రీరమ్యగుణాభరణా। నారాయణబాణవరణనతజనవిస్తా।
రారాధితనిత్యదయాంకూరా మ్యృగయాపురీశ గురుగుణవేశా॥ ౧॥

తే॥ గీ॥ అవధరింపుము మునుమృకండాత్మజుండు। క్రోష్టికి తెలిగించినట్లు సద్గోష్ఠి నమరు।
జైమినికి నెమ్మనము గడు సంతసిల్లఁ। బక్షిరాజంబు లిట్లు చెప్పందొడంగె॥ ౨॥

వ। అంత నొక్కనాఁడు మఖధ్వజుండు పురోహితామాత్యబంధుమిత్రాదిపరిజనసమే
తుండై జనకు సన్నిధానంబున నిండోలగంబున్నఁ గొలువైయుండు సమయంబున॥ ౩॥

సీ॥ ఉదయించు రవిమించు నదలించు జగిమించు నొడలితో ముడిచిన జడలతోడ।
సరసీరుహాముఁ గేరు కరమున మీరు దండంబుతో నూర్ధ్వపుండ్రంబుతోడ।
బంగారుజిగి సౌరు పొంగారు కుండలద్యుతులతో శ్రుతివాక్యతతులతోడఁ।
దెలిజందెముల పొందికలఁ జెందు నక్షమాలికలతో నరుణశాటికలతోడ॥
తే॥ గీ॥ సలలితామలజలకమండలువుతోడ। దంబుమీఱిన కృష్ణాజినంబుతోడఁ।
దనరనరుదెంచె గాలవమునివరేణ్యుఁ। డశ్వరత్నంబొకటి వెంటనరుగుదేర॥ ౪॥

శా॥ ఆ రీతిం జనుదెంచి యమ్మునివరుండస్తోకచామీకర।
స్ఫారోదారకవాటగారుడరుచివ్యాకీర్ణరాణ్మందిర।
ద్వారంబున్నతరోహణాద్రికటకోదంచన్మహాగహ్వరా।
కారంబుద్ధతనీరముల్ గడచి రాఁగాఁ బార్శ్వభాగంబునన్॥ ౫

సీ॥ కరదీప్తికనకకంకణకలక్వణముతో రమణీమణులు చామరములు వీవఁ
జరణనూపురములసాలభంజికలట్లు శరణాగతనతారివరులు దోఁప
సామంతభూపాలమణిమయూఖములు సంధ్యారుణాతపములనవఘళింప
వివిధవేదాగమవిధులగు విద్వజ్జనులు శ్రుతిస్మృత్యర్థములను దెలుప॥
తే॥ గీ॥ హారకుండలమకుటకేయూరకటకమణులు దీపింపఁ గులశైలమధ్యమేరు
వనఁగ సభికులనడుమ సింహాసనస్థుఁ డగుచుఁ గొలువున్న శత్రుంజయనృపుఁ గనియె॥ ౬॥

కం॥ కనుఁగొని ఘనమగు ముంగిటఁ గనదిందూపలనిబద్ధకక్ష్యాంతరసీ
మను బ్రతిబింబితమై నిజతనురుచి దనరమునియవనిధవుదరికరిగెన్॥ ౭॥

కం॥ వచ్చినమునిఁ గని యెదురుగ వచ్చి ప్రణామంబొనర్చి వరభక్తినయం
బచ్చుపడ నర్ఘ్యపాద్యము లిచ్చి సుఖాసీనుఁ జేసి నృపవరుఁ డనియెన్॥ ౮॥

ఉ॥ ఓమునినాథ భూరిసుకృతోదయ మీసుతశిష్యకోటికిన్
సేమమె? వహ్నులున్ క్రతువిశేషములున్నెలవిల్లె? ఫల
స్తోమముతోడ నాశ్రమవసుంధరభూరుహవన్యశాలిగో
ధూమములుండునే? వ్రతవిఘ్నదగునే? విగతాంతరాయతన్॥ ౯॥

కం॥ మీరు మహాత్ములరధికులరారయ మీదర్శనము శుభాస్పదముగదా
మీరాకవలనఁ బావనమై రాజిలె మన్నివాసమమలచరిత్రా॥ ౧౦॥

కం॥ అని వినుతించిన జనపతిఁ గనియెమునీంద్రుండు భూవరాగ్రణియుష్మ
ద్ఘనధర్మపాలనంబున ననిశము సకలంబు భద్రమయ్యెడు ననినన్॥ ౧౧॥

ఉ॥ మానవనాథుఁ డిట్లనియె మౌనివరేణ్య భవన్మనోరథం
బేనొనఁగూర్తు మీరిచటికేమికతంబున నేగుదెంచినా
రానతియిండు శీఘ్రముగ నన్నఁ దురంగవతంసము న్మహీ
జానికిఁ జేతఁ జూపి మునిసత్తముఁ డిట్లని పల్కె వెండియున్॥ ౧౨॥

మ॥ వినుముర్వీవర యజ్ఞమేనొకటిఁ గావింపంగదీక్షింపుచో
దనుజుల్ కొందరు సింహసూకరమృగాదవ్యాఘ్రరూపంబులన్
ఘనమాయాగతి వచ్చి హెచ్చి మఖవిఘ్నం బాచరింపందదా
హననోద్యుక్తుఁడనయ్యు మత్తపమువమ్మౌనంచు లోనెంచుచున్॥ ౧౩॥

కం॥ కొండొకవెరవూహింపుచు నుండఁగ మఖశాలికాంతరోజ్జ్వలహోమా
ఖండంబగు కుండములో నుండి మహోద్దండతేజమొక్క హయంబున్॥ ౧౪॥

తే॥ గీ॥ యజ్ఞపురుషుండుగొని వచ్చి యాతఁడనియె నోయి మునివర్య యీతురగోత్తమంబు
నలమఖవహ్నిజునకొసంగుమతఁడు నీదు సవమునిర్విఘ్నముగఁ జేయఁజాలు నెలమి॥ ౧౫॥

వ॥ మఱియు నీయుత్తమాశ్వం బధికబలసంపన్నం బేక రాత్రింబునం జతుస్సముద్ర
ముద్రితవసుంధరావలయంబునం గ్రుమ్మరివచ్చు నితరలోకగమనంబును గగనయానంబును
గలిగియాహవజయంబొనఁగూర్చు నిదియునుంగాక గరుడునియంశంబునం బ్రభవించినయీ
తురంగరత్నంబు నీమఖవ్రజుండు దక్క నితరులెక్కం జాలరతండు దుష్టనిగ్రహశిష్టపరిపాల
నార్థంబునకై తజ్జనకతపోమహిమంబునం జేసి శ్రీమన్నారాయణుం డేతద్రూపంబున నవతరిం
చినమహామహుండును, సర్వభూతాంతర్వ్యాప్తుండుఁ గావున వాసుదేవుండును, సచ్చి
ద్రూపుండుఁ గావునఁ బ్రజ్ఞాధురంధరుండును, మఖవ్రజసంరక్షకుండుఁ గావున మఖవ్రజనా
ముండునై వెలుంగుచున్న వాఁడమ్మహాత్ముండు భవన్మఖరక్షణంబుఁ గావింపనోపుఁ గానన
వ్విధంబాచరింపుమని యెఱింగించి యయ్యగ్నిభట్టారకుండంతర్హితుండగుటయు సవిస్మయ
హర్షంబుతో నీయశ్వరత్నంబుఁ దోడ్కొని భవత్సముఖంబునకరుదెంచితిం గావున, నరేం
ద్రా! నీనందనుండీకార్యనిర్వహణంబు సేయుటకై జన్మించిన శ్రీమన్నారాయణుండు
గాని కేవలనరమాత్రుండుగాఁడస్మదీయమఖరక్షణంబునన్దివ్యతేజానకులగ్గునని పలికిననా
శత్రుంజయభూభుజుండట్లు కాకయని యత్యంతసంతుష్టాంతరంగుండై నిజనందనుం దిలకించి
నీవీమునివర్యునియభీప్సితంబుఁ దీర్చుట యవశ్యకర్తవ్యంబు గావున॥ ౧౬॥

కం॥ మున్నలవిశ్వామిత్రుని జన్నము రక్షించు రామచంద్రుని గతి నీ
జన్నంబుఁ గాచి సుజనోద్యన్నుతిఁ గైకొనుము శోభితనయా తనయా॥ ౧౭॥

ఉ॥ వీరు మహాత్ములార్యులు వివేకవరిష్ఠులు సత్తపోనిధుల్
కారుణికోత్తముల్ మునులుఁ గావున వీరలయజ్ఞరక్షకై
ధీరత నేగి దానవులఁ దీవ్రశరంబుల గెల్చి విక్రమో
దారతఁ జెందిదీవెనలనందిరయమ్మున రమ్ము నావుడున్॥ ౧౮॥

కం॥ మునిఁ దొలుత ననిచి పిమ్మట జననాయకనందనుండు జనకాజ్ఞనుఁ గై
కొని పల్లెయని యపుడమ్ముని యాశ్రమమునకు నరుగ ముదితహృదయుఁడై॥ ౧౯॥

సీ॥ పసఁగుల్కు పసిఁడిక్రొమ్మిసిమి పొగ ధరించి డంబు మీఱిన కత్తళంబుఁ దొడిగి।
కానున జిలుఁగు చెంగావి కాసె బిగించి కటుబంగరు సూరె మొలనుఁ టించి।
కురువిందచూడ మైకొని యలుకేడెము పచ్చపటువు జోవాలు నుగటి పైనమర్చి।
దుగదొనల్ భుజములఁ దగిలించి నిగనిగన్నీలంపు సింగిణి కేలఁ బూని।
తే॥ గీ॥ చరణములఁ గండపెండెరఁపు రుచి గప్పఁ। గరతలంబున వీరకంకణము మెఱయ।
వీరరసమిట్లు మూర్తిభవించెనన్ఁగ। నమరెఁ గమనోద్యమమునఁ దేజము తలిర్ప॥ ౨౦॥

సీ॥ హురుమంజి పసుల పక్కెర పైని సాంపార పారసీకపు పట్టు పల్లమమర।
జిగిపెంపు రతనంపు మొగపట్టె మెఱుఁగొప్ప గొప్ప తక్కులపొగ గొనబు మీఱ।
దుగవంక నకలంక మగు నంక వన్నెలు వన్నెలు గుల్కు మువ్వసరులెసఁగ।
శిరమునఁ బీలెకుంచెతురాయి పోలు పొంద పొందళ్కు పాదనూపురములడర।
తే॥ గీ॥ ఖడ్గ ఖేటక తూణ శార్ఙ్గముల నుభయ। పార్శ్వములనొక్క సాహిణి బన్నియనుప।
మునివరానీత ధవళాశ్వమున నరేంద్రుఁ। డెక్కె నుచ్చైశ్శ్రవము నెక్కు నింద్రుపగిది॥ ౨౧॥

కం॥ వందిజనం బందందన। మందగతిన్మ్రోయ రాజమార్గంబున నా।
నందముతో ముందర భట। బృందము తనుఁ గొలువ నగరు వెలువడియంతన్॥ ౨౨॥

చం॥ క్షితిపతి మెల్లనన్ దఱటు చేసిన నత్తురగోత్తమంబతి।
ద్రుతగతి యై చలచ్చపలరూపునఁ జాపవిముక్త మార్గణా।
కృతి నడు వీధిఁ బర్వె దుఖగేంద్రము రీతి మరుత్తరశ్చర।
త్సితఘనఖండమట్లు బఱచెన్ ఖురజోరురజోవృతాధ్వమై॥ ౨౩॥

పంచచామరం॥ ఘుళంఘుళాయమానకంఠఘంటికావిరావమై।
ఝుళంఝుళంనినాదపాదసక్తనూపురాద్యమై।
ధళద్ధళత్కృపాటికాగ్రధాతకేసరాఘుమై।
హళాహళిన్ సమీరవేగమత్తురంగమేఁగఁగన్॥ ౨౪॥

కం॥ ప్లుతవల్గిత రేచిత ధో। రిత కాస్కందితముల నెడుపృథు గతుల సమం।
చితచతురత నయ్యశ్వము। నతిదూరముఁ బఱపి నెమ్మి నరుగుచు నెదుటన్॥ ౨౫॥

మ॥ అచలాభర్తగనెన్ మునిప్రకరదత్తానర్ఘ దేవార్ఘ్యతో।
యచిరాసేచనలబ్ధపుణ్యఫలశంకాపాదిశుంభత్ఫల।
ప్రచురానమ్రనవామ్రకమ్రవిటపప్రభ్రామ్యత్సుకానీకస।
ద్వచనాళీప్రకటీకృతార్థనిగమాంతం బాశ్రమోపాంతమున్॥ ౨౬॥

శా॥ అంతేవాసికృతాగమాంతపఠనం బారబ్ధదేవార్చనా।
త్యంతోద్గీర్ణసహస్రనామకమునిత్యాజ్యాదిహోమక్రియా।
సంతుష్టోజ్జ్వలనంబు శీఘ్రఫలితశ్యామాకనీవారసం।
క్రాంతం బైకనుపట్టె గాలవమునీంద్రస్థానమా ఱేనికిన్॥ ౨౭॥

మ॥ అలరెన్ గొంజివ్రు రాకు పెన్నెడలతో నాదీర్ఘశాఖాభుజా।
చలచంచత్కలికాత్తమాలికలతో సారంగగానాగమం।
బులతోఁ బువ్వొడిబూదెతోఁ దరువరంబుల్ మౌనిసమ్రాట్టమం।
బెలుపొందోలవవర్ధితంబులగుటన్ దాద్రూప్యమున్ దాల్చె నా॥ ౨౮॥

కం॥ మంభితశుకశిశుకబిడా। లంబుతరక్షువ్రజోపలాలితసారం।
గంబాదృత భుజగమయూ। రంబగుచుఁ దదాశ్రమంబు రాజిలెనరుదై॥ ౨౯॥

సీ॥ హరిణశాబములు జిహ్వాపల్లవములచే మునికుమారుల పదంబులు స్పృశింపఁ।
గ్రతుశాలికావినిర్గత హోమధూమము భ్రాంతిఁ గని మయూరంబు లాడ।
ఘనవాయసాఘముల్ వనభూతబల్యర్థముక్తాన్నకబళము లుగ్గాఁగి మెసవ।
స్థండిలన్యస్తకాషాయంపు మడతల నెఱిదుప్పిపిల్లలు నిదురఁబోవ।
తే॥ గీ॥ ఫలసమిత్కుశకుసుమాదిభరితమనుప। మాంబుపూరితపద్మాకరంబు నగుచుఁ।
దనరినతదాశ్రమముఁ జొచ్చె ధరణివిభుఁడు। సంభ్రమాశ్చర్యములు మదిసందడింప॥ 30॥

కం॥ క్రమ్మఱఁ గనుఁగొని యెనుఁజన। పాలుండనపాయ నియమపరిణత మేధున్।
పాలిత సాధు సుబోధున్। గాలవముని నాథు సామగాన సనాథున్॥ 3౧॥

చం॥ కని తురగంబు డిగ్గి కుతుకంబున నద్ధరణీశుఁడత్తపో।
ధనునకుఁ దత్సమీపగత తాపసకోటికి భక్తియుక్తి వం।
దన మొనరింప స్వస్తివచనంబులదీవెనలిచ్చి యంచితా।
సన మొసఁగన్ వసించి విలసద్వినయంబున వారికిట్లనున్॥ 3౨॥

ఉ॥ మీరు మహానుభావులరు మీ మహిమంబులగణ్యముల్ తపః।
పారగులార లోకనుత పావన భవ్య చరిత్రులార మీ।
భూరికృపాకటాక్షపరిపూర్ణత గల్గుటచే భవత్పదాం।
భోరుహసన్నిధానమునుఁ బొందితి ధన్యుఁడనైతి నెంతయున్॥ 33।

ఉ॥ నావుడు రాకుమారువచనంబులకమ్మునిసంతసింపుచున్।
దావచియించెనిమ్మధుదినంబులుసర్వమఖక్రియార్హముల్।
గావునసర్వతోముఖమఖండఫలప్రదమాచరించెదన్।
తమ్మవర నీవుతత్క్రతువుఁగావుమువిఘ్నముపొందకుండఁగన్॥ ౩౪॥

కం॥ అనినియమించినజనవర।తనయుండటుగాచియుండఁదత్క్రతువిధిక।
మ్మునివరుఁడుదీక్షఁగైకొని।ఘనులగుఋత్విజులఁగూడిగావించుతఱిన్॥ ౩౫॥

చం॥ ఒకఁడుమృగేంద్రరూపముననొక్కఁడుబెబ్బులిరూపుఁదాల్చివే।
ఱొకఁడురుభల్లుకంబుగతినొక్కఁడుభీకరసూకరాకృతిన్।
బ్రకటమహాస్వనంబులడరంగనరాళకరాళదీర్ఘదం।
ష్ట్రికలెసఁగన్ దదాశ్రమముఁ జేరిరిక్రూరసురారులొక్కటన్॥ ౩౬॥

శా॥ ఆరీతిన్ జనుదేరఋత్విజులుశాలాభ్యంతరాగ్నిక్రియా।
ప్రారంభంబులుమానిభీతిమెయిఁగంపంబొందనధ్వర్యుఁడా।
హారావంబులొనర్పఁగావెఱవకుండంచున్ రణోద్యుక్తుఁడై।
యారాజన్యకుమారుఁడయ్యెడనవార్యంబైనశౌర్యంబునన్॥ ౩౭॥

చం॥ తురగమునెక్కి చాపమునఁదూపులనేపునఁగూర్చిధైర్యవి।
స్ఫురదురులక్ష్యలాఘవవిశుద్ధులెసంగఁదొలంగకామహా।
సురకుహనావిడంబమతిసూక్ష్మజవమ్మునవమ్ముగాగని।
ష్ఠురశరజాలముల్బఱపుచున్ గవిసెన్ గొనయంబుమ్రోయఁగన్॥ ౩౮॥

శా॥ త్వేశాఘూర్ణితదిక్తటంబుకుహనాసింహంబుజంభారిదం।
భోళిస్పర్ధినఖాంకురంబులఁగరంబున్నుగ్గుఁగావించుచున్।
వ్యాలోలద్రసనారుణాగ్రవివృతాస్యంబైమహీజానిపైఁ।
గీలాడించినజంత్రమట్లుఱకలంఘించెన్బలోదగ్రతన్॥ ౩౯॥

ఉ॥ కింకదలిర్వనట్లుగమకించినసింగఁపురక్కసున్మహా।
హుంకృతిమీరఁగేడెమునకొడ్డుమదక్షిణపాణిచేతన।
భ్రంకషధాళధళ్యరుచిరాజిధురీణకృపాణమెత్తియే।
ణాంకకులుండతండుదునుమాడెఁబ్రమత్తతదుత్తమాంగమున్॥ ౪౦॥

కం॥ గొబ్బునఁగ్రేళ్ళుఱుకుచుమెయి।గబ్బునకున్మ్రాఁగుదంశగణమొలయంగా।
నబ్బురపుబొబ్బరింతల।బెబ్బులిపొలదిండిదండివిభుపైఁగదిసెన్॥ ౪౧॥

చం॥ కవిసినవారువంబుఁబెడగానుత్రికించిమఖవ్రజప్రభుం।
డొదవినరోషవిస్ఫురణనొక్కవడిన్ సెలవింటనిష్ఠుర।
ప్రదరముఁగూర్చియేసెనుదరంబదరన్ భిదురంబుదాఁకిన।
ట్లొదవిదళించిపోభయకృదీక్షణమాకపటంపుఁగ్రోల్పులిన్॥ ౪౨॥

కం॥ భల్లూకరాక్షసుఁడునుప్ర।ఫుల్లారుణనయనుఁడగుచుభోరనరాభూ।
వల్లభుఁడొకభల్లమునం।దొల్లిఁటియట్లనెవినిర్జితునిఁగావించెన్॥ ౪౩॥

మ॥ శరకుంతక్షురికాదిసాధనవిశేషప్రౌఢినిట్లానిశా।
చరదోర్దర్పమడంచిమానులుసురల్సంతుష్టులైమెచ్చన।
ధ్వరమున్సాంగముగాఁగఁబ్రోచిముదితస్వాంతంబుతోనుండభూ।
వరుతోమార్కొనెసూకరాసురుఁడుదుర్వ్యాపారమేపారఁగన్॥ ౪౪॥

సీ॥ ఘుర్ఘురధ్వనులీనఘోషించిసటలుబ్బఁగొమ్ములనశ్వంబుఁగ్రుమ్మిక్రుమ్మి।
ప్రేటుకొలందికివెసనందకందినట్లపరివేల్పొండెడకరిగియరిగి।
కుఱఁగటనుండికన్గొఱఁగించిదవ్వుగాఁదొలఁగియొక్కొకచోటనిలిచినిలిచి।
బిరబిరఁబరువెత్తిపెనఁగిపైకొనిడాసిబెదరిపెన్పొదలలోనొదిగియొదిగి।
తే॥ గీ॥ గట్టుపుట్టయనకయిట్టట్టుఁద్రిప్పులఁ।బెట్టిబెట్టివంపుమట్టిచిప్పు।
మట్టిబిట్టుజిమ్మిగుట్టునన్నృపుపట్టిఁ।బట్టిచలముఁబట్టికొట్టఁదలఁచి॥ ౪౫॥

లయగ్రాహి.

వంచనగతిన్మిగులఁజంచలమతిన్ బొదలఁగం చెలసుదూఱిసముదంచితరవంబున్।
మించియొనరించికడుఁబొంచిమెయిఁ జెంచిజడిపించిమఱపించి యలయించిబలురీతిన్।
జించితరుసంచయముఁగుంచితముగాఁగఁబఱపించిసడలించిపెకలించిబహుదూరం।
బెంచిమఱలించిబురణించికనుపించికిఱరించికదియించిగమనించికిటిమించెన్॥ ౪౬॥

కం॥ దానవదర్పగుఁడగుకిటి।దానవుఁడుగ్రుఁడయిజవనిదానవరగతిన్।
దానవలీలఁగవిసెడెం।దానవసుమతీధవుండుఁదలఁకకకడఁకన్॥ ౪౭॥

కం॥ పటుదంష్ట్రానిహతాశ్మ।చ్ఛటననలకణంబులొలుకఁజనుదెంచెడున।
క్కిటిదైత్యుమేనఁదూపొ।క్కటిముక్కటమగుచుఁబ్రక్కగాడఁగనేసెన్॥ ౪౮॥

కం॥ ఆయమ్మతీవ్రగతినై । యాయమ్మునఁ నాటి పాటితాష్టికమై బ।
ల్గాయ మ్మొనర్పనొచ్చిన । కాయమ్మున నెత్తురోలుకఁగడువడిఁ బఱచెన్॥ ౪౯॥

చం॥ బరువడిఁ బర్వఁదోడ నెనృపప్రవరుండును గూడ ముట్టి భూ।
ధరవనదుర్గసాగరనదంబుల నేకములుత్తరించి త।
ద్గురుహయ మేసహాయముగ దూరమునం జని కాంచెఁ జుంబితాం।
బరశిఖరోల్లసన్మణిసమాజము రోహణశైలరాజమున్॥ ౫౦॥

సీ॥ తతశిఖామరకతద్యుతులదూర్వాంకురశంక మేయఁగ నెలజింక గదురఁ।
గటక గారుడములఁ గన్గొని భీతిమై రవిరథభుజగరజ్జువులు జార।
నమితేంద్రనీలగండములకిభభ్రాంతి నురుదరీసుప్తోద్ధహరులుదుముక।
ఘనవజ్రశృంగాటకములు గంగాఝురులనుచు దేవర్షులు మునుఁగఁదొడరఁ॥
తే॥ గీ॥ ప్రకటితాధిత్యకాపుష్పరాగములకు । సురుచిరాగమసుమపరిచ్యుతమరంద।
బిందుతృష్ణ మిళిందముల్ గ్రందుచున్న । యన్నగము విన్నను వుమెచ్చెనవనివిభుఁడు॥

చం॥ పవిధారం దెగినట్టి చట్టుపలు పైపై రాయిడిం జిందు నైం।
దవబింబామృతబిందురాజిఁ బునరుత్పన్నంబులై యుత్కట।
చ్ఛవులం గార్కొనెనోయనం గగిరిపార్శ్వచ్ఛన్ననీరంధ్రవే।
ణువనంబుల్ శుకవర్ణపర్ణతతులం దోఁచెన్ నృపాగ్రంబునన్॥ ౫౨॥

ఉ॥ రంగదహార్యశృంగనలరాగవిభాగతరాగమై వియ।
ద్గంగతరంగపంక్తి దవుదవ్వుల మింట ననంతదీప్తియ।
య్యెం గురుచిత్రలీలగ గనేందిర దాల్చిన యింగిలీకపున్।
రంగు తెఱంగునం గడుఁ బొలంగ గుచీర చెరంగులోయనన్॥ ౫౩॥

తే॥ గీ॥ తరణికిరణోష్మఁ గరఁగి యిద్ధములఁ దొరఁగి । వజ్రఫలకమ్ములం టెజవ్వాది వలచు।
తీవెయిండులు కాననదేవతాళి । కేళికాశాలికలభంగి గిరిఁ జెలంగె॥ ౫౪॥

కం॥ సల్లకిపల్లవములు దిన । నెల్లెడఁ దుండములు సాచు నిభములరోదభీ।
తిల్లు తెలిజల్లి మెకములు । జల్లులు రెల్లుల్లసిల్లు చాడ్పునఁ దోఁచెన్॥ ౫౫॥

సీ॥ పైదట్టముగ వ్రాలు పరువంపుఁజంపక ప్రసవాళులనఁగ భర్మమయతటులు।
తటులందు వెదురుముత్యముల నెత్తములాడు చెంచుగుబ్బెతలదీపించు పొదలు।
పొదలపైఁ బొదలు నంబుదములు గర్జింపఁ దొలి మొల్కలెత్తు వైదూర్యమణులు।
వైదూర్యమణుల రేవలకుల్కి మింటఁ గట్టనితోరణంబులై చనుశుకములు॥

తే॥ గీ॥ శుకములకు బింబికాఫలస్ఫూర్తిఁ దెలుపు । పొలుపుగలవాతెఱల వేలుపుం జెలులును।
గలిగి విలసిల్లు నమ్మహాచలము పజ్జ । ధరణిపతి వెంట రాఁగిటిదానవుండు॥ ౫౬॥

ఉ॥ చీకురువాయి చిమ్మెటలు జీబని వ్రమ్మోయఁగ గబ్బిడాయి పె।
న్పాఁకల గబ్బులుబ్బ మును ముంగిఁట మర్కటకీటనిర్మితం।
బైక నుపట్టు మగ్గములనంటిన పాఁపపొరల్ చలింపఁగాఁ।
జీకువ అన్న నోయనుచుఁ జెన్నగు నొక్క గుహాంతరాళమున్॥ ౫౭॥

ఉ॥ తూకొనినన్ మహీపతియుఁ దోడ నెతద్గుహఁ జొచ్చి డాయఁగా।
నాకిటిదానవుండు నిబిడాంజనపుంజములం జయించు పెం।
జీకటిలోన డాగి వెతచేతనదృశ్యతనొందెఁ బిమ్మటన్।
రాకొమరుండు ధైర్యమడరం జని యొన్గవిలోన నొంటిగన్॥ ౫౮॥

కం॥ క్రౌంచవివరంబు వెలువడు । నంచపగిదిఁ దన్మహాగుహాచరమద్వా।
రాంచలము నిజసితాశ్వము । దంచితగతిఁ గడచి నడువ నధిపుననెదుటన్॥ ౫౯॥

సీ॥ ఏలాలతాజాలడోలాకలితకీరబాలాస్ఫుటాలాపలాలితంబు।
మందారమాకందబృందామితమరందసందోహనందితేందిందిరంబు।
భిల్లీకుచోల్లీఢమల్లీలసద్గుచ్ఛవల్లీమతల్లీపరివేల్లితంబు।
పారావతనటన్మయూరాతతకిశోరవారామితారవోద్గిరణంబు॥
తే॥ గీ॥ మానితానూనపికకాకలీనినాద । లీనకాననదేవతాగానజాయ।
మానసూనప్రియాళుప్రతానలీన । పీనరుచియైన యొకశానకాననయ్యె॥ ౬౦॥

సీ॥ మాతులుంగలవంగమందారజంబీరచందనపిచుమందసాలతాల।
కురువకభల్లాతకోవిదారకదంబకరవీరఖర్జూరకనకపనస।
బదరీవకుళనాగభంటాకిపున్నాగకదళీప్రియాళుమాకందకుంద।
మాధవీతక్కోలమరువకహింతాలవంజుళశింశుపావటమధూక।
తే॥ గీ॥ కుటజమోరటభండీలకులకకిలిమి । కాంచనాహ్వయకాండేక్షుకారవల్లి।
నారికేళాదిభూరుహవారములను । కనులపండువనొందెడి కాననంబు॥ ౬౧॥

వ॥ అట్లు పొడచూపిన నవ్వనప్రాంతంబవనీకాంతుండు డాయనచ్చొంతలననంతహసంతికావాసంతికాక్రాంతవకులతర్వంతరనిరంతరదంతురలతాంతనిష్క్రాంతఘుమఘుమాయమానపుగంధబంధురగంధవాహకిశోరవిహారంబులును, హారమౌక్తికవ్రాతంబుల

చెన్నునం జెన్నలరు క్రొన్నిగ్గు మొగ్గల నెలకొన్న పొన్నగున్నలమిన్నలము క్రొన్ననలసన్నపు బ్బొవుదులయొప్పునం గుప్పతెప్పలైయనంటి పొరలనుప్పతిల్లు కప్పురంపుదుమారమ్ములమునుంగుపడునీరంబులును, నీరంధ్రతమతమాలద్రుమసముదయతమోవిమోచనసమర్థద్యుమణికిరణాయమానంబులగునశోకానోకహకుసుమగుచ్ఛంబులవలనజలజలనంజిలుకునలరుబలుదేనెసోనలకు వానకోయిలల చెలువునంగలయ మెలంగునళికులంబుల కలఝంకారంబులకనుసారంబులగుసమీరపూరితవేణురంధ్రనిర్గతనిస్వనంబులునుంగలిగివివిధతరులతాజాలంబునకాలవాలంబును, మధురఫలసముదయంబునకుదయంబును, సుగంధకుసుమప్రకరంబునకాకరంబును, శృంగారలతాభవనంబులకుంగులభవనంబును, శుకపికప్రముఖసకలశకుంతవారంబునకాధారంబునునై, గొంపుసొంపులనింపారుచివురుజొంపంపుంబట్టులకువిడిమట్టును, గంబురొపచ్చికస్తురిత్తట్టుపునుంగులతావులకుందావును, చలువనెలగాలచెలువులకు నెలవును, మావిమోకలరీవికిదీవియు, తలిరాకులతేటకుమూటయునైనీటలరి, ముగుదపగిదినవవయోవిలాసంబునంజెలంగి, ఋతుస్నాతరీతినాతతహరిద్రాంకంబులందనరి, బాలింతపోలికలాలితప్రసవసంపదంబొనరి, యింద్రజాలంబుచందంబునవిచ్చుమొగ్గలనెసంగి, శుభవస్తుప్రభవవిభవాభిరామంబగునయ్యారామంబారామపట్టాభిషేకసమయంబునుంబోలెం బ్రశోభితభూమిజాశేపశాఖామృగకాండంబై, కాండంబునుంబోలె నూత్నపత్రసుందరంబై, దరంబునుంబోలె బహులార్జునప్రభామహిమంబై, హిమంబునుంబోలె నసహమానఖగరాజోదయంబై, రాజోదయంబునుంబోలె సంభరితసారంగంబై, సారంగంబునుంబోలెనధిగతమహీభృత్సన్నిధానంబై, నిధానంబునుంబోలెం గనకరత్నాగ్రజన్మంబై, యగ్రజన్మసముదాయంబునుంబోలె గాయత్రీజపాసక్తాలోకంబై, లోకంబునుంబోలె వర్ధమానసకలప్రాణిచయానందకంబై, నందకంబునుంబోలె మాధవాలంకృతంబై, మన్మథావేష్టితంబయ్యును నీలకంఠసమన్వితంబై, దేవవల్లభవిరాజితంబయ్యును బహుళపలాశోదంచితంబై, వితతకీచకసంవృతంబయ్యును సంతతానిలడింభకసంచారంబై, పూతనారమ్యంబయ్యునుం గృష్ణసారప్రకాశమానంబై, కుంభజాతస్ఫురితంబయ్యును విజృంభితమహావీరద్రుపదంబై, గంధర్వసేవితంబయ్యును గంధర్వసేవితంబై, లలితోత్కలికాకలితదివ్యమహిళాగణంబయ్యును లలితోత్కలికాకలితదివ్యమహిళాగణంబై, సుమధురసాలాన్వితంబయ్యును సుమధురసాలాన్వితంబై, వానప్రస్థనివాసంబయ్యును వానప్రస్థనివాసంబై, ప్రకాశింపుచుండం దదీయమధ్యప్రదేశంబునందురగంబునడుపుచుం జనుమండె నాసమయంబున॥ ౬౨।

సీ॥ పూచినసునుంజిన్ని పొన్నగున్నలచేత విరిసినమొల్లపందిరులచేత।
పండి తేనియలొల్కు పనసమ్రాకులచేత ననిచినసంపంగికొనలచేత।
మకరందములుజిందువకులపంక్తులచేత భుగభుగవలచుపువ్వొవుదులచేత।
పొరలంగప్పురములొప్పననంటిగమిచేత పన్నీటివఱదతుంపరలచేత॥
తే॥ గీ॥ మించునొకకేళివంగమ్మతెమ్మెరలువీవ। సురుచిరానంతరత్నమందిరముచెంత।
సంతసముగూడంబుష్పవృక్షములనీడ। నళులుశ్రుతులీననునుంగు నెచ్చెలులలోన॥ ౬౩॥

సీ॥ చన్నిచ్చుహరిణులసగముగ్రోలుకిశోరనివహంబులును జెంతనిదురంబోవ।
నలఘుమూర్ఛనలచొప్పాలించునునుంగుబిత్తరులు చిత్తరులయందంబునొంద।
తానున్నచంద్రకాంతపువేదిగరంగి పాదాలక్తకములంటిజాలువార।
రాగసంగతిం జొక్కుసోంగకన్గవనీటులరమోడ్పు నెమ్ములతెఱంగుం జూప॥
తే॥ గీ॥ మించుచెలువూనివీణవాయించుదాని। దానికిలలోనిచెలులెనరానిదాని।
దానినడకలదానింగడానిబొమ్మ। వోనియొకమానిని నిధరాజానిగనియె॥ ౬౪॥

కం॥ అతండటుగనితతశంపా। లతయోధృతజీవకనకలతయోవనదే।
వతయోయనియడుదందుచు। లతికావృతిమాటునకుదొలంగిమదిలోనన్॥ ౬౫॥

వ॥ తానువిష్ణ్వంశసంభవుండగుటం జేసియిట్లని వితర్కించె॥ ౬౬॥

సీ॥ ఈపద్మపాణింజేకొదంగూర్పంజాలినపురుషోత్తముని దెసూభోగగరిమ।
యీయార్యనెమ్మేననెనసినరాజశేఖరుని దెసూ వైభాసురవిభూతి।
యీహంసయానతోనెసంగుప్రజాధినాయకుని దెసూచిరసుకృతిమహిమ।
యీనవపద్మినితోననురక్తినొందినయినుని దెసూ వెఘునతపంబు॥
తే॥ గీ॥ గనివినియెఱుంగమిమ్ముజ్జగములనున్న। నరగరుడసిద్ధసాధ్యకిన్నరసురాహి।
రాజకన్యకలందునీ రాజవదన। కెనయగుమిటారినిదియెమారునికటారి॥ ౬౭॥

ఉ॥ మింమలమించులన్మఱియు మేల్మిపసిండియుం జంద్రుసారమ।
బ్జాంచితసౌరభంబునివియన్నియునొక్కటమేళవించియ।
క్కాంచనగర్భుండాత్మమతికౌశలమందరుమెచ్చదీనిని।
ర్మించెనొకాకయిట్టునెఱిమించునెయీమెయిచాయయేయెడన్॥ ౬౮॥

కం॥ ఈరమణిచరణసంగతిం। గోరిపునర్భవతంగాంచిగోరులనంగంబెం।
పొంనెటుంగాకయుండినం। దారకలేరీతిసత్పదస్థితినమరున్॥ ౬౯

కం॥ తదుపరిపదవిజితమగుట । నొదిగెంచగువారిఁ జేరియునుఁ దాఁ జేలై ।
యిదియన్నత మేనికమతం । బదిముడుచుట యేలభీతినఖిలాంగంబుల్ ॥ ౨౦॥

కం॥ కలమోదరములుఘన సే । తులసత్ క్షేత్రమునఁ దపముఁ దొలిఁ జేసిగదా ।
చెలిజంఘలకెనవోలెను । ఫలసిద్ధి చెలంగను న్నె వరశాలులకున్ ॥ ౨౧॥

తే॥ గీ॥ కరికరంబులమానంబుకదళిజిగియు । కరభముల సౌకుమార్య మీక లికితొడలు ।
నైకొనఁగమలినతయుద్ధృక్కరినతయును । జిన్నతనమునునవియోజఁ జెందుచుండె ॥

ఉ॥ ఆకమలాసనుండుదనుజాపహృతంబగు నే మొ వెండియున్ ।
శ్రీకమనీయమైనధరణీవలయంబనితన్ని జాంకమీ ।
శ్రీకటిచక్రసీమగసృజించిమఱింగున డాచెఁగాక ర ।
త్నాకర మేఖలాంకవిపులాకృతియైయదియేల పొల్పగున్ ॥ ౨3॥

కం॥ ఉన్నదియొ లేదొయనఁదగు । కన్నియ నెన్నడుము విన్నగాఁ బోలునుగా ।
కున్ననురోమావళిరా । హూన్నతనీలరుచులచట నుండఁగనేలా ॥ ౨౪॥

చం॥ తృణమగువిల్లి దేటికనియిక్షుశరాసముడించి వేణికా ।
గుణయుతమైనయీకుసుమకోమలికోమలగాత్రవల్లిసిం ।
గిణిగనొనర్చికొన్మరుఁడు కేలనుఁ బట్టఁదదంగుళీనిక ।
ర్షణభవరేఖలో ప్పెనన రాజిలు బిత్తరమైనము త్తరల్ ॥ ౨౫॥

కం॥ ఘనజఘనంబనుపులినం । బునఁ బొడమిన పొన్నగున్న పూవఁదగుమా ।
సినినాభియారుతద్వా । సనకైయరుదెంచునళులచాల్గా కన్నే ॥ ౨౬॥

సీ॥ నాభీనదమునుండినడుమనుమింటిపైఁ గవగూడియెగయుచక్రంబులేమొ ।
స్ఫురదురోలావణ్యసరసిజనించిన మొనచూపు పొందమ్మిమొగడలేమొ ।
నవవయోలక్ష్మియీయువిద పొందూనికా నుకయిడ్డరత్నకందుకములేమొ
వరతనూశృంగారవనములో విహరించుమనసిజకుంభికుంభంబులేమొ ॥

తే॥ గీ॥ ప్రకటరోమావళీలతాగ్రప్రభూత । సరసవిలసితసుమగుళుచ్ఛంబులేమొ
తిన్ననయిసిబ్బెములవన్నెఁ జెన్ను మిగిలి । యెన్నఁదగియున్న చెలిగబ్బిచన్నులేమొ ॥

మ॥ తతముక్తామణిహారనిర్ఝరపయోధారల్ స్తనస్వర్ణప ।
ర్వతభాగంబులఁ బుట్టి కాంచనరుచిన్ వ్యాపించి పెన్సోగలౌ ।
లతలౌ నీలలతకూనచొక్కమగు కేల్గా వేని బాలాంగుళీ ।
గతచంచన్నఖపుంజపుంజివురు మొగ్గల్పుట్టనం దేటికిన్ ॥ ౨౭॥

కం॥ కుందనఁపుఁ దళుకందము । క్రిందుపడందనరుసుందరీకంధరమా ।
చందనఁపుఁ దెలుపొందుచుఁ । జిందము పొందూనుఁ జర్చ సేయందరమే ॥ ౨౮॥

సీ॥ తమలోశ్రవణభూషణములు దోఁచుటఁ గపోలములు క్రొమ్మించుటద్దములుగావె ।
ఘుమ్మని నెఱితావిఁ గ్రుమ్మరించుట మోమునవ్య ఫుల్లారవిందంబుగాదె ।
లలిసువర్ణంపుఁ గమ్మలసొంపుఁ గనుట చేఁ గర్ణముల్ శ్రీవర్ణకములుగావె ।
మొనచూపు చూపుతూపులఁ జిమ్ముచుంట వంగిచెలంగుబొమలుసింగిణులుగావె ॥

తే॥ గీ॥ విబుధసంవేద్యమహిమమై వెలయుచుంట । లలనమృదువాక్ప్రతతిసుధాలహరిగాదె ।
యీజగన్మోహిని నిసృజియించినపుడు । ధృతిదరలకున్నె మతిశతధృతికినైన ॥ ౩౦॥

తే॥ గీ॥ వదనముకురంపుబరణిలో మదనుఁడనుప । పల్లవము వోలె వెలికిఁ గన్పట్టుచున్న ।
రదనవరహీరమాలికతుదఁ దనర్చు । నాయకంబనఁ గెమ్మోవి సారికొనరు ॥ ౩౧॥

కం॥ నలినమనుశంకనళులీ । లలనావదనంబుఁ గ్రమ్మిలావణ్యరసా ।
వలిఁ గ్రోలకుండుటకునై । నలువటగంధపలినిలిపెనా నాసదగున్ ॥ ౩౨॥

కం॥ దరహాసచంద్రికాభ్రమఁ । దరుణీమణివిమలముఖసుధాకరబింబాం ।
తరమునవ్రాలుచకోరక । వరయుగమనఁగన్నుఁ దోయివలనొప్పారున్ ॥ ౩3॥

ఉ॥ మంగళలీలఫాలతటమండితమండననీలరత్నరా ।
జింగికురించివక్త్రసరసీరుహసౌరభవీచికాచర ।
దృభృంగములో యనంగవినుతింగొనుచుంగొనబొమెఱుంగులం ।
బొంగిచెలంగునుంగరఁపుముంగురులంగనకుంగనుంగొనన్ ॥ ౩౪॥

తే॥ గీ॥ మౌళిమాణిక్యరుచితటిన్మంజులంబు । రుచిరనవరత్నసీమంతరోహితంబు ।
నైనయీమోహనాంగిసోయగఁపునీల । కచముఘునవిభ్రమస్ఫూర్తిఁ గాంచుటరుదె ॥

సీ॥ ఊరుకచ్ఛపవిలాసముపరిపాదములందు వరనీలరుచికచస్ఫురణయందు ।
పద్మరేఖాస్ఫూర్తిపాణులందునుమహాపద్మసారూప్యంబువదనమందు ।
శంఖవైభవము రాజత్కంఠతటియందుమకరవిభ్రమముజంఘికలయందు ।
గురుముకుందాసక్తిసరసచిత్తమునందుఁ దగుకుందలీలదంతములయందుఁ ।

గీ॥ గలిగివిలసిల్లునట్లుఁ గాఁగమలభవుఁడు । నవనిధులనొక్కయెడఁ గూర్చియువిదరూప ।
ముగసృజించెనయారెయీముద్దుగుమ్మ । మనసుఁ గొనువాని రాజరంజనఁగవలదె ॥ ౩౬॥

కం॥ అనియిట్లుమదినివిస్మయ । మెనయఁగనయ్యన్నమిన్న నెన్నుచుదరియం ।
జనితద్రూపాతిశయం । బునకానందాబ్ధిఁ దేలిమునుఁగుచునుండెన్ ॥ ౩౭॥

కం॥ అని మార్కండేయ మహా।మునిక్రోష్టికిఁ జెప్పినట్లు ముదమునఁ బత్తు।
ల్వినుపించిన నపుడా జై।మిని యవ్వలి కథనుఁ జేర్చి మెయి నడుగుటయున్॥ ౧౮॥

చం॥ పరమపవిత్రగాత్ర పురభంజన కుంజర కోణపాంతకా।
గరళగళా కళానిధి సుకల్పిత గోశ్లక మాళి పాళిస।
త్కరకరుణాలవాల గిరికార్ముక ధార్మిక మానవావనా।
నిరుపమ సత్య నిత్య వర నిశ్చలతా మహిత ప్రవర్తితా॥ ౧౯॥

కం॥ బ్రధ్నాబ్జవహ్నిలోచన।బుధ్నప్రజ్ఞాననిపుణ బుద్ధేశసఖా।
గృధ్నామరరక్షయహి।ప్సృధ్న జగత్సృష్టి వృక్ష బుధ్న సులక్ష్యా॥ ౨౦॥

కందగర్భిత మణిగణనికరవృత్తము॥

సురనరవరశివ సురుచిర, వరణా।వరగుణ హరిశరవసుపతిశరణా।
స్మరహరభవహర సమరస, నిరతా।నిరుపమపురహర నిజసుఖమహితా। ౨౧॥

పృథ్వీవృత్తము॥ ముదాకర సదామర ప్రకర మోక్షకృల్లక్షణా।
సదాశివ హృదంతర ప్రవణ సచ్చిదామోదదా।
విదారణ సుదారుణ ప్రతిభ విక్రమాశు క్రమా।
నదీపతి సుదీపిత ప్రథిత నందితాగారతా॥ ౨౨॥

మాలిని॥

సకలసుగుణజాలా సంవిదామేయలీలా।ప్రకటనిరత హేలా పార్వతీ చిత్తలోలా।
సుకరసుజనపాలా శోభితాత్మైక ఖేలా।నికటభజనశాలా నిర్మలామోదశీలా॥ ౨౩॥

గద్య.

ఇది శ్రీమదిమ్మానేన్యన్వయపయఃపారావార రాకాసుధాకరానవరత దేవబ్రాహ్మ
ణపూజావిధేయ దిగంతరాక్రాంతయశః పరిపూరిత శ్రీబాపనార్యపౌత్ర వీరే
శలింగనాయక పుత్ర శ్రీమద్గౌరీరమణ చరణారవిందామంద మకరంద
పానతుందిలేందిందిరాయమాణ శ్రీదక్షిణామూర్తి రామజోగి
గురుప్రసాద సమాసాదిత సంస్కృతాంధ్రభాషాచతు
రకవితావితానానూన వైభవ బుధజనవిరాజ
మాన శరభలింగాభిధానప్రణీతంబైన
యలంకారచంద్రోదయంబను
మహాప్రబంధంబునందు
ద్వితీయాశ్వాసము.
శ్రీ శ్రీ శ్రీ

శ్రీమేధాదక్షిణామూర్తయేనమః

శ్రీ మఖధ్వజ చరిత్రంబను నామాంతరము గల

అలంకారచంద్రోదయము.

తృతీయాశ్వాసము.

కం॥ శ్రీరంజితసచ్చిత్సుఖ।కారణ సత్కారణవర ణకరుణారసహృ।
త్పూరణ వారణ కోణప।మారణ మృగయాపురీశ మంజులకోశా॥ ౧॥

తే॥ గీ॥ అవధరింపుము మునుమృకండాత్మజుండు।క్రోష్టికెఱిఁగించినట్లు సద్గోష్ఠి నమరు
జైమినికి నెమ్మనమునకడు సంతసిల్లఁ।బక్షిరాజంబు లిట్లు చెప్పందొడంగె॥ ౨॥

వ॥ అట్లమ్మఖవరిజభూభుజుండా సుందరీతిలకంబుఁ దిలకించుచు నెడ॥ ౩॥

చం॥ పదములనాని యూరువులఁ బాటి నితంబము నాటి నాభికన్।
బొదలి వళిత్రయంబెనసి ముద్దిడి నిద్దపుటారు హత్తిపై।
నుదుటుగ నన్నయున్నత పయోధరయుగ్మము నాక్రమించె న।
మ్మదవతిఁ జూచు నన్నృపకుమారుని మోహనదృష్టిజాలముల్॥ ౪॥

వ॥ ఇవ్విధంబున జవ్వనుల నడుమ నివ్వటిలు నవ్వారిజాక్షి నీక్షించుచు జలధరతిర
స్కారిణి నెలువడు నిండు చందురుని చందంబున లతావరణంబుఁ గడచియక్కందర్పశతసుంద
రుండా సుందరీబృందంబు ముందర నిలుచు నవసరంబున॥ ౫॥

సీ॥ ప్రకటాస్యచంద్రచంద్రికవోలె మొలకనవ్వొలుకువాని ముదంబుఁ గులుకువాని।
బలుసోయగమునఁ గల్వల తేనివల తేనిమించువానికి డానిమించువాని।
హరినీలనీలాభ నలరారు మీసంపు లీలవాని పసిండి చేలవాని।
నరవిందములకు విందగు కన్నుఁగవ తళుక్కులొలయువాని సుకాంతి వెలయువాని॥

తే॥ గీ॥ హారకేయూర కటక కోటీర కుండ।లాగ్రిమాణిక్యధాగధగ్యములవాని।
నప్పుడమి తేనివంర్షలోలాంతరంగ।లగుచుఁ గని లేచి నిలిచి రయ్యబ్జముఖులు॥ ౬॥

కం॥ కలయవెలుఁగొందురుచిఁ జా।క్కలమధ్యమునందునిందుకళవోలెమరు।
ల్లలసారత్నంబనఁగుం।జెలువలలోనుండివింతచెలువముఁదోఁపన్ ॥ ౭॥

చం॥ తమకమునబ్బురంబునుముదంబునెదన్ గదియంగనేత్రప।
ద్మములుప్రఫుల్లముల్ సలలితంబులునైచలదృఙ్మిళిందసం।
ఘములనుగ్రుమ్మరింపఁగుచకందుకముల్ బులకింపఁగాంచెఁ జే।
మమలరసద్ధరావరకుమారునినవ్యరమాకుమారునిన్ ॥ ౮॥

మ॥ తొలుకార్మించులసంచులైకువలయస్తోమైకదామంబులై।
బెళుకుంజేడిసమీలలీలలయిదీప్తిన్ ఖంజనాప్తంబులై।
తెలిసెత్తమ్ములతమ్ములైతళుకులైదీవ్యచ్చకోరాళికా।
ళులునైయొప్పఁగఁగప్పెనప్పుడునృపాలుంబాలికాదృక్తతుల్ ॥ ౯॥

ఉ॥ వేలుపువాలుఁగంటిబొమవింటివిలోలదృగాశుగాళిభూ।
పాలువిశాలవక్షమునఁబర్వఁగనయ్యదనెంచియించువి।
ల్దాలుపుదంటవింటఁబదిలంబుగఁదుమ్మెదనారిమ్రోయఁప్రో।
యాలిపయింగడంగికుసుమాస్త్రములేయఁదొడంగెనేపునన్ ॥ ౧౦॥

ఉ॥ కోరికలూరునెమ్మెయిగగుర్పొడుచున్ గడకంటఁదారకల్।
చేరిపరిభ్రమించునునుఁజెక్కులఁజెమ్మటగ్రమ్మునెమ్మినో।
య్యారపుఁజూపులజ్జబెరయన్మగుడున్ వలపూనిక్రమ్మఱ।
న్నారెకువెల్వడున్ నృపతినందనుఁజూచునెడన్బడంతికిన్ ॥ ౧౧॥

కం॥ ఈరీతిఁగాంచిదివిష।న్నారీతిలకంబురాజనందనునవశ్యం।
గారాకారమునకునిం।పారఁగడున్మెచ్చిచొక్కియాత్మగతమునన్ ॥ ౧౨॥

సీ॥ తనకాంతిదరహాసమునన్ నిల్పిభూవరుండగుచువర్తించుసుధాంశుఁడొక్కొ।
తనదుపద్మాంబకత్వమునుగన్నులఁదాల్చిసాంగుఁడైమొనయుననంగుఁడొక్కొ।
తనసౌరభమువక్త్రముననించినిజవిలాసముఁజూపవచ్చువసంతుఁడొక్కొ।
తనహరిడింభకత్వముమధ్యమునఁబూనియవనికిదిగినజయంతుఁడొక్కొ॥
తే॥ గీ॥ గాకయుండిననీభువనైకమోహ।నాకృతియునీశుభాంగకసౌకుమార్య।
మీయతులదివ్యతేజమీమృదులశీల।మొనరుచుండునెయొందునింకొకనియందు। ౧౩॥

చం॥ నరసురసిద్ధచారణఫణాధరఖేచరయక్షసాధ్యకి।
న్నరులకుమారులన్ జగమునన్బొడఁగానమెఱీనిమేనివి।
స్ఫురణములొక్కతాంశమునుఁబోలఁగఁజాలుదురేమరుండుమ।
త్సరిచరుఁడైమెలంగఁడెయితండకటాననుచెట్టవట్టినన్ ॥ ౧౪॥

మ॥ కరితుండంబులుబాహుదండములుశ్రీకారంబులాకర్ణముల్।
కురువిందాకృతిమోవిరీవినునుఁజెక్కుల్చంద్రఖండంబులన్।
నిరసించున్ హరినీలముల్ నెఱికురుల్ నెమ్మేనుమేల్పైఁడియ।
ద్దిరయీతనివరింపఁగల్గునవలాదేసుమ్ముభాగ్యంబిలన్ ॥ ౧౫॥

సీ॥ అనిమిషత్వంబుధన్యతనొందఁగావీనిచెలువంబుఁగోరివీక్షింపవలదె।
విమలగాంధర్వంబువినుతికెక్కఁగవీనిపైనిగీతంబులుపాడవలదె।
కులుకుగుబ్బలసౌరుగొనబుమీరఁగవీనిదృఢపరీరంభమర్థింపవలదె।
కమ్మకెమ్మోవిచొక్కపుఁజవులద్దగవీనినునుఁజెక్కుగవముద్దుఁగొనఁగవలదె
తే॥ గీ॥ విలువఁదెలుపఁగరానియీతలిరుఁబ్రాయ।మొలసిఫలమందవీనితోఁగలసిమెలసి।
వలచివలపించితమిఁబెంచితలిరువిలుతు।కేళికలఁదేలిసుఖలీలఁగ్రాలవలదె॥ ౧౬॥

కం॥ అనియిటులూహింపఁగఁదన।యనుఁగుంజెలులందుప్రౌఢయైతగుకలవా।
ణినయమధురభాషలని।ట్లనియెన్జతురతదలిర్పనవనీపతితోన్ ॥ ౧౭॥

ఉ॥ అయ్యమరేంద్రనందనునియందమునందగుదీవునీదుపే।
రెయ్యదిమన్కియైనపురమెయ్యదియెవ్వరివాఁడవన్వయం।
బెయ్యదియిప్పుడెచ్చటికినేగుచునిచ్చటికేగుదెంచితో।
చయ్యనఁదెల్పుమింద్రహయసన్నిభవాహనలోకమోహనా॥ ౧౮॥

వ॥ అనియడిగికలవాణినిజవయస్యానుమతంబునరత్నపీఠంబొసంగిననందుసుఖాసీనుండైనృ
పనూనుండిట్లనియె॥ ౧౯॥

ఉ॥ ఏనుమఖప్రజాధిపుఁడనిందుకులుండగుశత్రుజిన్మహీ।
జానిసుతుండనొక్కమునిజన్నముఁగావఁదలంచిమత్ప్రతి।
ష్ఠానపురంబువెల్వడివెసన్జనుదెంచితదంతరాయకృ।
ద్దానవులన్వధించినఁబదంపడియందొకరుండుఘోణియై॥ ౨౦॥

కం॥ కదసిమదీయనిశాత।ప్రదరాహతికరికియిటకుఁబఱతెంచిగిరీం।
ద్రదరిన్ననుమొఱఁగిననే।వెదకుచునిటువచ్చినాఁడవినుమబ్జముఖీ॥ ౨౧॥

వ॥ అనిమఱియునద్దివిజకాంతారత్నంబునుద్దేశించియిట్లనియె॥ ౨౨॥

శా॥ శ్రీవాణీగిరిజాశచీరతులధాత్రిన్వీందుమబ్బోటుల।
న్దీవామాక్షియొకర్తుగామదికినెంతేసందియంబయ్యెడు।
న్భావంబేర్పడనాకుఁదెల్పుముశరత్పర్వేందుబింబాననా।
యీవిద్యుల్లతికాంగిజన్మకథనంబీబాలికానామముల్॥ ౨౩॥

కం॥ అనవుడురాకొమరునకి।ట్లనియెన్గలవాణికాననగునిదెమత్ప।
త్తనముకమలావిలాసం।బనుపేరనశేషసంపదావాసంబై॥ ౨౪॥

సీ॥ ఏవంకఁగనుఁగొనహేమమయోద్దీప్తసుందరతరములౌమందిరములె।
యేదారివీక్షింపనిభకుంభమౌక్తికతోరణాళిప్రభాపూరితములె।
యేచాయఁజూచిననినమండలావృతధ్వజచామరచ్ఛత్రవరణతతులె।
యేమూలఁబొడఁగన్నశ్రీమించుదీర్ఘికాప్రాకారగోపురప్రాంగణములె।
తే॥ గీ॥ యెందుఁబరికింపనందితానందవనము।లెటులఁదిలకింపనద్భుతభటనికాయ।
మేమిచెప్పుదుఁగమలాఖ్యనెసఁగునట్టి।పురమునందుననింద్రునిపురముఁబోలి॥ ౨౫॥

వ॥ మఱియును॥ ౨౬॥

సీ॥ అచటిభూసురకోటియఖిలవిద్యాధాటిఁగమలజుమెచ్చనివిమలమతులు।
నచటిక్షత్రియజాతియతిశౌర్యవిఖ్యాతిఁబరశురామునినైనసరకుసేయ।
దచటికోమట్లలకాధినాథునకైనధనరాసులిచ్చెడిధన్యతములు।
నచటినాలవవారుసుచరిత్రగుణభూతిబ్రాహ్మణభక్తిచేఁబ్రబలువారు॥
తే॥ గీ॥ నచటివేశ్యాంగనల్మించునట్టినాట్య।మందురంభాదులనురీవినిందఁజేతు।
రచటిపొలములుసస్యోన్నతాప్తిఁజెలఁగు।నచటిసకలవస్తువులుననర్ఘమణులు॥ ౨౭॥

మ॥ కలఁడేతత్పురనేతయాతతసమాఖ్యాబాలికాకేళికా।
నిలయీభూతజగత్త్రయుండఖిలవిజ్ఞేతృస్తుతాత్మీయరం।
జ్వలసచ్ఛ్రీనిధివారితారిహిమతేజోఖండమార్తాండమం।
డలుఁడుండున్పరజిత్సమాహ్వయుఁడుగంధర్వాధినాథుండిలన్॥ ౨౮॥

చం॥ అతఁడుశుభాంగినాఁబరగునాత్మసఖీమణితోడఁజేర్మిమై।
నతులితభోగవైభవమునందుచుమున్నొకనాఁడుకేళికాం।
చితవనులన్నదీపులినసీమలసత్కృతకాద్రికందరా।
యతనములన్ముదంబునవిహారముసల్పుచునేగదవ్వులన్॥ ౨౯॥

సీ॥ లేమిఁబాపఁగనోపులేమపుట్టినయిల్లుపాఁపపానుపుదానిపడకటిల్లు।
జేసిమ్రాకులనీనుపేరైనయెలదోటమైనాకుఁగాచినమరువుకోట।
వెలలేనిమానికంబులపెన్నిధానంబుబహుసుధాహారులపానసంబు।
హరిదిభంబులకేళికలరుకేశాకూళిజలధరావళిపానసదనపాళి॥
తే॥ గీ॥ పంటకలువకంటిగంటలయొడ్డాణ।మమితమకరమత్స్యకమఠకర్క।
టాదివాశ్చరములకాస్పదమగుచోటు।కలశజలధియెదుటఁగాననయ్యె॥ ౩౦॥

కం॥ పొడఁగనితత్తీరంబునఁ।బుడమిపడంతుకపిఱుందుపోలికఁగన్న।
ట్టెడునొకయున్నతపులినము।కడనిలిచియతండుదెలిపెఁగామినికెలమిన్॥ ౩౧॥

మ॥ అమరశ్రేణులకోగిరంబునిజకన్యారత్నమున్శౌరిక।
య్యమరాధీశునకున్సితాశ్వగజముఖ్యంబుల్పయోదాళికు।
త్తమమౌజీవనమిట్లొసంగుటఁజుమీదాల్చెన్యశంబీసము।
ద్రమువిష్వక్చలదూర్మికానికరనిర్యత్ఫేనదంభంబునన్॥ ౩౨॥

మ॥ చటులాంతర్జ్వలదౌర్వకీలములవెచ్చంగ్రాఁగికూలంకషో।
త్కటదుగ్ధంబుగఁబొంగినాగగనవాతక్షిప్తకల్లోలవి।
స్ఫుటవేగంబుననీపయోంబునిధినుబ్బున్మీఁగడల్మించిచ।
క్కటికిన్జిడ్డెఱిఁగించువాసనలతోఁగంజేక్షణా॥ ౩౩॥

సీ॥ మథనవేళాభ్రమన్మందరత్వరఁబూనితెరలకున్నవివోలెఁదిరుగుసుళ్లు।
పైనున్నహరితల్పఫణిమేనిమడతలవడువుననిడుదలయ్యెడుకరుళ్లు।
ప్రభవించుతఱినచ్చరలవిలోకనలోలతలనభ్యసించెనాబెళుకుమీలు।
తారలపొందుఁబొందఁగఁబోలెమిన్నందుకల్లోలధుతపయఃకణచయంబుఁ॥
తే॥ గీ॥ దనరఁదావకముఖచంద్రదర్శనప్ర।భూతకౌతూహలంబునఁబోలెనతివ।
తెరలియుఁబొంగిరవమునఁదేజరిల్లి।పాండురుచులెల్లకడఁజల్లిపాలవెల్లి॥ ౩౪॥

కం॥ తమముడిపికువలయానం।దముసంధిలఁజేసిసత్పథక్రమణవిలా।
సముఁగనిసర్వజ్ఞవతం।సమయినరాజిందునూవెజనియించెఁజెలీ॥ ౩౫॥

వ॥ అని ప్రియాంగనకతిఁ గించుచునగ్గంధర్వవిభుండనతిదూరంబున, ౩౬॥

శా॥ ఆనందంబునఁ గంఠదేశవినిబద్ధాన్యోన్యహస్తాబ్జులై
నానారత్నవిభూషణప్రభలుసంధ్యారక్తిమంబూన్పనై
మేనిగ్గుల్చపలాసితాంబుదములన్మేలంబులాడంగల
క్ష్మీనారాయణులిర్వురున్విహరణక్రీడావినోదంబునన్। ౩౭॥

తే॥ గీ॥ మెలఁగుచుండఁగనబ్బురంబలరఁజూచి। తానుఁదనకూర్మిబోటియుఁదత్పదాబ్జ
ములకుఁబ్రణమిల్లిభక్తినంజలులుఫాల।తలములఘటించివినుతించిరెలమినిట్లు॥ ౩౮॥

భుజంగప్రయాతము॥ నమస్సర్వలోకైకమాతాపితృభ్యాం।
నమశ్చంపకేందీవరాభాంగకాభ్యాం।
నమోదేవదేవాదిసంసేవితాభ్యాం।
నమోదివ్యరుగ్భ్యాంనమశ్శ్రీహరిభ్యాం॥ ౩౯॥

వ॥ అనిమఱియునయ్యాదినారాయణునుద్దేశించియిట్లనిరి॥ ౪౦

దండకం

శ్రీమజ్జగద్రక్షణాక్షీణదీక్షాభృదీక్షాసమంచత్కటాక్షా స్వపక్షామరక్షేమకృత్తార్క్ష్యదక్షా విపక్షోరురక్షోగణక్షోభకృద్విక్రమానీడజేంద్రకప్రియా యిందిరాసుందరీహృన్నళేందిందిరా మానిభాస్వన్మనోమందిరా బాహుపీఠాంగదామందరత్నీభవన్మందరాసుందరాకార గోవింద దామోదరా చారుమందస్మితోద్యన్మరందావృతాస్యారవిందా ముకుందా శతానందసంక్రందనాద్యర్చితాంఘ్రిద్వయా భక్తరాజీవరాజీవబంధూదయా మండితాఖండలోద్దండవేదండశుండాభదోర్దండదీప్యద్గదాశంఖచక్రాసి శార్ఙ్గప్రభాహారి శౌరీ మురారీ హరీ మత్స్యకూర్మాద్యనంతావతారా శతారాబ్జతారా సుధారశ్మిమందారడిండీరహీరాదిరాజద్యశఃపూరకర్పూర కాండప్రపూర్ణత్రిలోకీకరండా మహాఖండవేఖోండభాండప్రకాండాధివాసత్ప్రచండా ప్రచండోష్ణరుఙ్మండలీమధ్యవర్తీ హృషీకేశ సర్వేశ దేవేశ చిత్కోశ విశ్వేశ శశ్వత్ప్రభా శాశ్వతామేయ విశ్వంభరా నీమహత్త్వంబచింత్యంబవద్యంబఖండంబభేద్యంబసంగంబబోధ్యంబబాధ్యంబువాఙ్మానసాగోచరంబవ్యయా భవ్యసేవ్యాగుణాతీత సర్వాత్మకా నీకచంబుల్మహామేఘముల్లోకనాథా సుధాభానుభానుల్భవన్నేత్రముల్ శేషదృక్కర్ణతల్పాకకుబ్భాగముల్నీకుఁగర్ణంబులంభోజనాభాకృశానుండునీమోమునారాయణా శారదాదేవినీజిహ్వ సౌవర్ణకౌశేయ

ధారీ భవత్ప్రాణమెన్నంజగత్ప్రాణమస్తోకవక్షస్స్ఫురత్కౌస్తుభా . సాగరంబుల్భవద్గర్భగోళంబులంభోజపత్త్రేక్షణా యంతరిక్షంబునీనాభికాక్రోడమీశా త్వదీయోరుపాదంబులీభూతలంబచ్యుతా నీశరీరంబువిశ్వంబు భూతాంతరాత్మా సముద్రంబునందూర్మికాబుద్బుదశ్రేణిచందంబునం దేవతిర్యఙ్నరాదిప్రపంచంబు నీయందసర్గప్రవృద్ధ్యంతముల్గాంచుచుండు న్జగన్నాటకప్రక్రియాసూత్రధారీశిఖావంతుఁడిధ్మంబులందున్నమాడ్కిన్మనోబుద్ధిదేహేంద్రియాద్యైకసంద్రష్టవై ప్రాణులందెల్లడన్జీవసంజ్ఞన్ప్రవర్తింతువీవేకదా సచ్చిదానందరూపా జితక్రోధమోహుల్సమస్తాగమార్థజ్ఞులధ్యాత్మనిత్యు ల్వివిక్తస్థలాసీనులాచారవంతు ల్మునుల్నిన్నువీక్షింతు రాదిత్యచంద్రాగ్నితారాతటిత్పఙ్క్తులెవ్వోఁటఁదేజంబువాటింపగాఁజాల వెద్దాని ధీరుల్ప్రవేశించిభూయోభవప్రాప్తి లేకుందు రచ్చోటునీదివ్యధామంబు నీతత్త్వమెవ్వారికైనం నిరూపింపశక్యంబుగాకుండు మేమేమివర్ణింపఁగానేర్తుముద్యద్దయాదృష్టినీక్షించి రక్షింపు మోభక్తచింతామణీ దైవచూడామణీ వాసుదేవా నమస్తే నమస్తే నమః॥ ౪౧॥

సీ॥ అనియిట్లులక్ష్మీసమన్వితుండగునాదినారాయణునిజగన్మాన్యచరితు।
నమరుగద్గదికతోహర్షాశ్రుపూరితనేత్రులైపులకితగాత్రులగుచుఁ।
బ్రస్తుతింపుచుపునర్వందనంబులొనర్చునతులగంధర్వదంపతులభక్తి।
పారవశ్యమునకపారకృపాస్వాంతుఁడైహరిభవదీప్సితార్థమెద్ది॥
తే॥ గీ॥ యనినవారలురమఁబోలునట్టిపుత్త్రి।నంగభవుఁబోలుపుత్త్రునిమ్మనుచువేఁడ।
నట్లయగుననివరమిచ్చియంబుజాక్షుఁ।డప్పుడంతర్హితుండయ్యెనతివతోడ॥ ౪౨॥

వ॥ అనంతరంబాపురజైత్త్రుండునుందనయింతియునత్యంతసంతోషితస్వాంతంబులతోమగుడనిజపురంబుంబ్రవేశించిసుఖంబుండిరంత॥ ౪౩॥

కం॥ జానగుతమినయ్యిరువురు।నానావిధమదనతంత్రనవ్యసుఖశ్రీ।
తోనిరవొందుచునుండం।గానవ్వేలుపువెలందిగర్భముఁదాల్చెన్॥ ౪౪॥

కం॥ నెలదప్పివింతచిన్నెల।నెలవగునెలఁతుకకునిండునెలవెన్నెలవ।
న్నెలగెలుచుదెలుపుచెక్కుల।నెలకొననవిచంద్రశకలనియతిన్దనరెన్॥ ౪౫॥

మ॥ నవగర్భోదయవేళయన్ తొలుకరిన్మందంబులైహంసయా।
నవిశేషంబులుడిందెనూర్పుగములన్వ్యాజంబునందూర్పుగా।
డ్పువెసన్వీచెఁబయోధరంబులొగినుప్పొంగెన్వినీలంబులై।
నవకంబేర్పడెమించెఁజిట్టుములుసోనల్గాఁగురంగాక్షికిన్॥ ౪౬॥

కం॥ వళులవశేషితరేఖా। వళులయ్యె న్నెఱుఁగుటారు ప్రకటంబయ్యె।
న్దలమయ్యె నుదరమింతికి। నలసటయును నిదురయు రుచియధికములయ్యెన్॥ ౪౮॥

తే॥ గీ॥ మున్ను కటికోడి నూత్నమై యున్నకలికి। కానుచూలింతతనము రాఘునతఁ గాంచి।
దాని నెదురించెఁ జితుఁడైన హీనబలుఁడు। బలము సమకూడు తత్త్రివైరి గెలుచుఁ గాదె॥

చం॥ చల్లనితమ్మితూఁడ్లకిరియఁ జల్వవహించిన చేతులన్విభు।
న్నెల్లనఁ గౌఁగలించు మనుప్రమింగినకమ్మని నోరమోవిన।
ల్లలన వానుఁ గాంక్షితరతాదులకున్ మదిఁ గొంకి ప్రార్థనా।
భ్యుల్లసదుక్తియై యొయుబుసు వుచ్చఁ బ్రియు న్జెలియప్డు గ్రీడలన్॥ ౪౯॥

చం॥ నెలలొఁగినిట్లుఁ దొమ్మిదియునిండఁగ నెమ్మదిఁ బుణ్యభామిను।
ల్బలుముద మొందనొక్క శుభలగ్నమునన్దరలాక్షి గాంచెన।
క్కలువలఱేనినిందిరను గాంచినదుగ్ధపయోధివీచికా।
తిలకమురీతి వేల్పులు నుతింపఁ గుమారుఁ గుమారికామణిన్॥ ౫౦॥

మ॥ వెలుఁగొందెన్దివిఁ దారకాగ్రహముల వ్వేళన్నరద్వేళను।
బలెసాంద్రంబుగ దేవదుందుభిరవవ్యాజైకగర్జాసము।
జ్జ్వలకల్పప్రసవప్రవర్షమొదవెన్ సౌరభ్యయుఙ్మారుతం।
బులువీచెన్నటియించెనచ్చరలగుంపుల్సొంపుదీపింపఁగన్॥ ౫౧॥

తే॥ గీ॥ అపుడుపురజైత్రుఁ డమితహర్షాంబురాశిఁ। దేలిపుత్రోత్సవమొనర్చి ద్విజతతులకు।
రత్నకాంచనభూషాంబరములనొసఁగె। మంగళాశీర్వచోవిభ్రమంబులలర॥ ౫౨॥

తే॥ గీ॥ అఖిలజగదీశుఁడైనపద్మాయతాక్షు। వరమహిమ చేజనించుటవలననక్క।
మారునకుధీరతనునలంకారచంద్రుఁ। డనుచుఁ బేరిడెనతఁడతిహర్షమెసఁగ॥ ౫౩॥

కం॥ కళలభ్యసించిచంద్రునిఁ। కళభంగిమనోజ్ఞరూపకాంతిస్ఫురణ।
న్వెలయునిదియనుచుజనకుఁడు। కళావతియటంచుఁ బేరుకన్నియకొసఁగెన్॥ ౫౪॥

మ॥ పొలుపొన్దజ్జలకంబులార్చిజిలుఁగున్బొత్తిళ్లలోఁ జేర్చితో।
ళ్ళలరాగిల్లుపసిండిగిన్నియలనుగ్గుల్వోసికన్దోయిఁగ।
జ్జలమున్గస్తురిఫాలమందునిడుచున్జన్నిచ్చియమ్ముద్దుపి।
ల్లలమేల్బంగరుతొట్టెలందునిచిజోలల్వాడిరాళీమణుల్॥ ౫౫॥

కం॥ ఇంతులిటులూడిగముల। క్రాంతంబునొనర్పరూపసంపన్నతచే।
నెంతయుబాలామణియం। తంతన్బాలేందురేఖయట్లుగ నెగడెన్॥ ౫౬॥

కం॥ చెలువలమంజులహస్తాం గుళులూఁతగ బాలకేలఁ గొనుచునుజితిమ।
వ్వలరతనపుఁగడియమ్ములు। నుళునుళ్లనడుగులిడుచుఁ గన్నియమెలఁగున్॥ ౫౭॥

తే॥ గీ॥ ముదితమేడలదాఁగుడుమూఁతలాడు। వేళనందలిభర్మపాంచాలులందుఁ।
దానొకటియై వెలంగనత్తరుణినచట। వెదకికొనలేకచిన్నఁబోవుదురుచెలులు॥ ౫౮॥

చం॥ పలురతనాలతిన్నియలబాలికఖేలనలీలబొమ్మరి।
ల్లిలిపిప్రియంబులౌచవులనిండినగుజ్జనగూండ్లవిందులం।
బొలుపగువేడ్కతోనొసఁగిబొమ్మలపెండ్లియొనర్చివియ్యము।
ల్వెలఁదులతోడనందునొకవేళశుభావహలక్షణాంగియై॥ ౫౯॥

సీ॥ ధృతమనోరథబృందబృందారకమరాళగమనలుమందయానములునేర్ప।
విబుధేంద్రనుతవిద్యవిద్యాధరసుధారసాధరల్సాహితీబోధమెసఁగ।
ఘనజగన్మోహనగాంధర్వగాంధర్వకామినుల్సంగీతకళలుగఱప।
భవ్యగీత్యనుభావభావప్రభావాప్సరస్సతుల్నటనవిభ్రమముఁగూర్ప॥

తే॥ గీ॥ మునిపురంధ్రులునిగమార్థముఖ్యనియమ। ములనెఱింగింపనన్నింటవలఁతియగుచుఁ।
బలుకుముద్దియకుద్దియై వెలయుచుండుఁ। జిఱుతతనమునఁ జెలులెన్నఁ జెలువమిన్న॥

తే॥ గీ॥ బాలయౌవనవేళవిరాళినివియు। నేచకుండఁగనప్పఁటికిపుడెచెలిమిఁ।
బాలనముసేయుననసాటపాటలెల్ల। బచ్చిశుకశారికలకునేర్పడఁగఁ దెలుపు॥ ౬౧॥

కం॥ బెళికెడుచూపులనమృతము। చిలికెడువచనములమిసిమిఁ జెందిమొలకలై।
కులికెడులేఁజన్నులసిరు। లొలికెడునెలఁబ్రాయమప్పడువిదకుఁదోఁచెన్ ౬౨॥

సీ॥ పాణిపాదాధరపల్లవంబులరక్తిపెనుపొందఁగలకంఠనినదమెసఁగెఁ।
దోరంపుమెఱుఁగులఁదోర్లతల్కానసాఁగనభినవోత్కలికనాయ్యనఁదనర్చె।
సరసంపునెఱిగుబ్బవిరిగుత్తులిరవొందమందాక్షవృక్షసంపదలుప్రబలె।
దరహాసరుచిమరందపుసోనఁజిలుకంగభ్రమరకంబులుసువిభ్రమముఁదాల్చె॥

తే॥ గీ॥ మృదులశుకవాగ్విలాసంబువొదలనతను। భాసురాంబకములుచలత్ప్రభలనెఱపె।
నతివతనువనుమవసిజోద్యానవనము। నందునవ్యవయోవసంతాగమమున॥ ౬౩॥

వ॥ ఇట్లధిగతాగణ్యతారుణ్యలావణ్యాదీపితరూపకలాకలాపంబులతోనొక్కనాఁడి క్కన్నియ సిద్ధ విద్యాధరప్రముఖసభికాకీర్ణ సౌవర్ణసభాభవనరత్నపీఠంబున నాసీనుం డగు జనకునిసన్నిధానంబున సహజన్ముఁడగునలంకారచంద్రసహితంబుగ నున్నయవస

రంబునం దివినుండిదివిజగురుండచటికరుదెంచిన నతనిసముచితసత్కారంబుల నారాధించిసుఖోపవిష్టుంగావించిపురకేతుండగ్గురుచరణంబులకుఁదనముద్దుబిడ్డలఁజేయివట్టిప్రమొక్కించియిక్కన్నియకేయేలక్షణంబులుగలవరుండులభించునీయలంకారచంద్రుండెట్టిప్రభావంబుగలవాఁడగుననియడిగిన నాశుభప్రశ్నంబులకుంగొండొకతడవూహించిసమంచితమనీషావాక్పతియగు నవ్వాక్పతి గంధర్వపతికిట్లనియె॥ ౬౪॥

మ॥ వనజాతాక్షువరప్రభావముననివ్వామాక్షిజన్మించెఁగా।
పునభూమండలభర్తయైసిరులకున్బ్రోవైగుణాంభోధియై।
దనుజార్యంశజుఁడైసువిక్రమయశోధారేయుఁడౌనొక్కచ।
క్కనిమర్త్యేంద్రుఁడునీనికిన్విభుఁడగున్గంధర్వరాజోత్తమా॥ ౬౫॥

వ॥ మఱియు లక్ష్మ్యంశసంభవయగు నిక్కళావతీసతీమతల్లికిసహజన్ముఁడగు నీయలంకారచంద్రుండు ప్రథమభవంబున దేవదానవు లమృతంబునకై క్షీరసాగరంబుమందరధరాధరంబుచే నమందగతిమథించుతఱియందబ్జాలయయగు నిందిరాదేవికిందోఁబుట్టువై యబ్జుండనునామంబుననుద్భవిల్లి రోహిణీపతియనవిశ్రుతింబొంది నిశాధినాథుండైవర్తిల్లె. ద్వితీయభవంబున నత్రియనుమహర్షికి ననసూయాదేవియందు హరిహరులయంశంబులంబ్రభవించిన దూర్వాస దత్తాత్రేయులతోఁబుట్టువై బ్రహ్మాంశంబునఁజంద్రుండనుపేర జనియించి నావలనసకలశాస్త్రంబులభ్యసించి యింద్రియలోలత్వంబున బాల్యవశంబునంజేసినాకపకారంబుఁగావించితారాప్రియుండైయుడుపతియనంబ్రసిద్ధివహించె. నీతృతీయజన్మంబునవిశ్వరూపుఁడగు శ్రీమన్నారాయణువరదానంబునంజేసి తత్సంకల్పవశంబున "చంద్రమామనసోజాత" యనువాక్యానుసారంబుగనీకళావతీసతికినసుజన్ముండైనీకుంజన్మించె నీగంధర్వలోకంబుసత్ప్రథాధిష్ఠితంబెగావునగగచరుండైకువలయాధినాథుండనంబ్రఖ్యాతింబొందుమఱియును॥ ౬౬॥

సీ॥ కవిచకోరకదంబకంబులానందించువిమతాననాబ్జపాళిముకుళించు।
లలిమిత్రకువలయంబులువికాసమునొందుఖలజనచక్రవాకములుగుందు।
బంధుబృందానందసింధువులుప్పొంగుఁగనదధర్మధ్వాంతగతులడంగు।
సత్సంతతులకభీష్టార్థంబులిరవొందుఁగుమతిచోరప్రచారములుడిందు॥
గీ॥నవనిఁబొగడొందుఁబరమసౌహార్ద్రహృదయుఁ।డమితదరహాసచంద్రికావిమలుఁడాప్త।
ఘోరికరుణానుధారసపూర్ణుఁడగుచు।సత్ప్రథాప్తినలంకారచంద్రుఁడలరు॥ ౬౭॥

చ॥ అనివాచస్పతిమున్నుభావిశుభవాక్యారూఢివాక్రుచ్చియా।
త్మనివాసంబునకేగెనప్పలుకులత్యంతప్రమోదంబున।
న్వినియిక్కన్నియనాఁటఁగోలెసురలన్వీక్షింపదయ్యక్షనం।
దనులంగోరదుమానసంబిడదుగంధర్వాదులందున్దమిన్॥ ౬౮॥

కం॥ జననాథాగ్రణియైన।జ్జనవినుతచరిత్రుఁడైనచక్కనినరపా।
లునివరియించెదననినె।మ్మనమునననయముఁదలంచుమానిని నెమ్మిన్॥ ౬౯॥

శా॥ ఆగంధర్వకుమారియీచెలివయస్యల్వీరలినోచ్చటహా।
చ్చైగన్పట్టెడురత్నసౌధములుశుద్ధాంతప్రదేశంబులీ।
శ్రీగంధాగ్రమమధూకకల్పసుమనోరింఛోళికాసంగిభృం।
గీగానోపవనీనికుంజచయముల్ క్రీడావిహారస్థలుల్॥ ౭౦॥

కం॥ అనుచుఁగలవాణికన్యా।జననాగతియుంవదీయసద్వాంఛితము।
న్వినయమునఁదెలుపఁబురజి।త్తనయామణినధిపుఁడాత్మధనముగఁదలఁచెన్॥ ౭౧॥

చ॥ తలఁచినశేంద్రుఁడప్పుడుముదంబుననచ్చెలితోడవెండియుం।
బలుకుభవాదృశత్రిదశభామినులందిలకించిమాకు।
మీకలితవిపంచికామధురగానసుధారసధారవీనుల।
న్నెలకొనముచ్చటించుటలునేఁడుగదాగలిగెన్దలోదరీ॥ ౭౨॥

తే॥ గీ॥ అనిననవ్విభుహృదయమావనజనయన।భావమునెఱింగికలవాణిపలికెనిట్లు।
లోకనాయకనీదగురాకవలన।నధిగతాభీష్టయయ్యెమాహంసయాన॥ ౭౩॥

కం॥ పురుషోత్తమనీసన్నిధి।పరిపూర్ణములుగమదీయభాగ్యములెల్ల।
న్వరుసఫలింపనొనర్చె।న్వరశోభమదీయపద్మపాణికిఁగూర్చెన్॥ ౭౪॥

కం॥ కావునమనుదేవగురుం।డేవరవుననానతిచ్చెనిపుడదిసఫలం।
బైవెలయుశుభముతఱిరా।దైవంబనుకూలుఁడగుచుఁదానెఘటించున్॥ ౭౫॥

చం॥ ధరణినృపాలకోటికవతంసమవీవునెలంతలందుభా।
స్వరగుణరూపశీలములవన్నియకెక్కెత్రిలోకసన్నుత।
స్ఫురితకళావిశేషములఁబొల్పగునీపురజిత్కుమారిమీ।
యిరువురఁగూర్పఁడేని,విధినెంతురవేల్పులువేల్పపెద్దఁగన్॥ ౭౬॥

మ॥ అనినన్నిగ్గునమోమువంచియపుడయ్యబ్జాక్షిచన్దోయివేఁ
గునలేఁగౌనసియాడనిస్తులతులాకోటిస్వనాకృష్టకా
సనమాయూరమరాళిరైయొకటితటీనాట్యోల్లసద్వేణియై
జననాథుంగనుఁగొంచునేగజననీసౌధాంతరక్షోణికిన్॥ ౨౪॥

వ॥ ఇట్లునృపనందనసందర్శనసందీపితానందమోహపరవశయయ్యు నయ్యిందువదనవోఢగావునసఖీపరిహాసజనితలజ్జాభరంబున జనయిత్రికడకరిగినం దోటిబోటులును సంకూరితస్మేరముఖారవిందలైవెనువెంటన్జనుటయు నప్పుడుకలవాణిరాజనందనా? సందియంబువలదిష్టార్థసిద్ధినీకగునీయుద్యానసీమనుండుమేనుభవదాగమనంబుమారాజునకెఱింగించెదననియతనివీడ్కొనియేగి సభాంతరంబునఁగొలువున్న పురజైత్రునింగనికృతాంజలియైయిట్లనియె॥ ౨౫॥

ఉ॥ రంజితసర్వలోకుఁడొకరాకొమరుండుమఖవ్రజుండునా
రంజిలునవ్యరూపమకరధ్వజుఁడిందుకులాఢ్యుఁడైనశ
త్రుంజయుపుత్రిఁడాజినొకరక్కసుఁడిమ్ముగఁబాఱఁ
దజ్జయేచ్ఛన్జనుఁదెంచెనేఁడుమనసాంద్రితరోపవనాళిలోనికిన్॥ ౨౬॥

చం॥ అనిచెలివిన్నవించుటయునప్పురజైత్రుఁడనంతకౌతుకం
బునశిఖిపింఛవర్ణహయభూషితదివ్యరథాధిరూఢుఁడై
కనకకలాపములైయఁగాఖచరానుచరాళిగొల్వన
జ్జనపతిఁజూడవచ్చెవిలసన్నిజకేళివనంబులోనికిన్॥ ౨౭॥

ఉ॥ వచ్చిమఖవ్రజాధిపునవారణఁగాంచిబహుప్రియంబునన్
గ్రుచ్చికవుంగలించియనుకూలతనప్పురజైత్రుఁడిట్లువా
క్రుచ్చెనుమామకప్రియసఖుండుభవజ్జనకుండులెస్సయే
గ్రచ్చలుగల్గిబాంధవులురాష్ట్రజనుల్ విలసిల్లుచుందురే॥ ౨౮॥

కం॥ నీవిక్రమగుణరూపము।లేవేళన్మనులుదెలుపనెఱిఁగిగనుఁగొన।
న్భావింతునేఁడయత్నము।గావాంఛితముల్ఫలించెఁగామాకున్నృపా॥ ౨౯॥

తే॥ గీ॥ అనినగంధర్వపతికతఁడనియెమగుడ।మహితసౌహార్దహృదయులుమానధనులు।
నగుభవాదృశహితులుమాకమరభద్ర।ములుఁగొఱంతయెగంధర్వకులవరేణ్య॥ ౩౦॥

వ॥ అనిననతనికిఁబురజైత్రుండిట్లనియె॥ ౩౧॥

కం॥ మన్నగరమల్లదేబల।భిన్నగరమువన్నెనమరుఁబృథ్వీరమణీ।
విన్నానెడుమామేడల।విన్నాణముచూడనేఁసువిచ్చేయఁగదే ౩౨॥

వ॥ అనిననతండుమునిసవనవిఘ్నకారులగునురారులనిర్జింపుచుఁదదన్వేషణార్థంబొంటిమైవచ్చితిఁగావున నేడిందుండి మదీయసచివాదిపరివారంబుగూడనెల్లిమీపురంబునకరుదెంచెదననిగంధర్వనాథప్రదర్శితంబగునొక్కమణిమందిరంబుననివసించి, యతనితో సముచితసల్లాపంబులంప్రొద్దువుచ్చుచుండెననినవిని జైమిని, పక్షులనవ్వలివృత్తాంతంబెఱింగింపుఁడనుటయు॥ ౩౩॥

శా॥ పారేమాయవిలాసభాసురపరబ్రహ్మైకరూపాకరా।
కారుణ్యాంబుధిభక్తసంతరణవిఖ్యాతాత్మసాక్షాత్క్రియా।
ధౌరంధర్యమహత్త్వసంకలితబోధప్రాప్తిచిత్సారయో।
గారూఢప్రదమోక్షభాగ్యకరనిత్యానందసంధాయకా॥ ౩౪॥

కం॥ సుబ్రహ్మత్వప్రవరణ।యబ్రాసిగభీరధీరయమృతాకరసా।
రబ్రహ్మనాభబాణము।నిబ్రహ్మసురేంద్రవినుతనిర్మలచరితా॥ ౩౫॥

కలకంఠము॥ పరమేశ్వరవరభాస్వరభరితాసురవినుతా।
కరుణారసవరణాసుఖకరణానుతచరణా।
పురభంజనగురురంజనభువనావనకలనా।
కరిదానవహరణాశివఘనపన్నగధరణా॥ ౩౬॥

మాలినీ॥ వినమితబుధరక్షా విశ్వకృత్కార్యదక్షా
గుణనిధిసకలేశా కోటిసూర్యప్రకాశా
ఘనకలుషవిరామా ఖండితాశేషకామా
యినశశిఘృణినేత్రా యీశగౌరీకళత్రా॥ ౩౭॥

గద్య.

ఇదిశ్రీమదిమ్మానేన్యన్వయపయఃపారావారరాకాసుధాకరానవరతదేవబ్రాహ్మ
ణపూజావిధేయదిగంతరాక్రాంతయశఃపరిపూరితశ్రీబాపనార్యపాత్రవీరే
శలింగనాయకపుత్రశ్రీమద్గౌరీరమణచరణారవిందామందమకరంద
పానతుందిలేందిందిరాయమాణశ్రీదక్షిణామూర్తిరామయోగి
గురుప్రసాదసమాసాదితసంస్కృతాంధ్రభాషాచతు
రకవితావితానానూనవైభవబుధజనవిరాజ
మానశరభలింగాభిధానప్రణీతంబైన
యలంకారచంద్రోదయంబను
మహాప్రబంధంబునందు
తృతీయాశ్వాసము.
శ్రీ. శ్రీ. శ్రీ

శ్రీమేధాదక్షిణామూర్తయేనమః.

శ్రీ మఖవ్రజ చరిత్రంబను నామాంతరము గల

అలంకారచంద్రోదయము.

చతుర్థాశ్వాసము.

క॥ శ్రీగౌరీకుచకుంకుమ। రాగోద్భాసితసువక్షరమణీయమహః।
భోగీంద్రభూషసంవృత। యాగామృగయాపురీశయఘుచయనాశా॥ ౧॥

తే॥ గీ॥ అవధరింపుముమునుమృకండాత్మజుండు। క్రోష్టికెఱిఁగించినట్లుసద్గోష్ఠినమరు।
జైమినికినెమ్మనముకడుసంతసిల్లఁ। బక్షిరత్నంబులిట్లుచెప్పందొడంగె॥ ౨॥

క॥ ఆవిధమునమణిగృహమున। నావిభుతోగోష్ఠిసల్పియచటఁదదనుసే।
వావిధిభృత్యులనునిచిని। జావాసంబునకుఁబురజిదాహ్వయుఁడరిగెన్॥ ౩॥

ఉ॥ పిమ్మటనమ్మహీవిభుఁడుపెల్లనురాగముతోడవేలుపుం।
గొమ్మనునెమ్మదిందలఁచికొంచుఁగనుంగొనలందునశ్రువు।
ల్గ్రమ్మఁగనమ్మణీభవనరంగమునన్గలయంగవేమఱుం
గ్రుమ్మరునమ్మరుండువఱుకున్జిలుకుల్బలుకిన్కఁజేయఁగన్॥ ౪॥

సీ॥ లలితపంజరశుకాలాపముల్విననైననతివపల్కులటంచునాలకించుఁ।
గాంచనపాంచాలికాశోభగవనైనబాలికాకృతియంచుభ్రమవహించుఁ।
బటువజ్రముకురబింబములచాయలఁజూచిముదితాస్యరుచులంచుమదిఁదలంచుఁ।
గురువిందకుట్టిమసరణులారసియోషిదంఘ్రిలాక్షాంకంబులంచునెంచుఁ॥
తే॥ గీ॥ జిత్రభిత్తికఁదద్రూపచిత్రలీలఁ। గాంచిక్రొమ్మించుబోఁడిని కాంచితినిపు।
డంచుడాయఁగగమకించుఁబంచబాణ। బాణధుతధైర్యుఁడగుచుభూపాలసుతుఁడు। ౫॥

చం॥ అసదృశకల్పపాదపఫలాతిరసాద్యముతెల్లఖాలువా।
వెసలలనుంచియూడిగపువేల్పువెలందులుదెచ్చియిచ్చిన।
న్మిసవఁడువేఁడికొన్నబలిమిన్జవిఁజూచునుగానిచూడఁడిం।
పెసఁగఁగముచ్చటాడఁడుమహీపతితద్విరహార్తచిత్తుఁడై॥ ౬॥

తే॥ గీ॥ అనిశముతదీయనిశ్చలధ్యానయుక్తి। నలరునృపునకుబహురూపములఁబ్రసన్న।
యయ్యెమోహనలక్ష్మినానప్పుడెల్ల। కడలలోవెలిఁగనుపట్టుకలికిరూపు॥ ౭॥

వ॥ ఇట్లమితవేదనాచలితహృదయుండైననృపతనయుండునిజాంతర్గతంబున॥ ౮॥

సీ॥ తొలిజన్మములనునెచ్చెలులేమినోములునోచిరోచెలివెల్మిమోచియుండ।
రతనాలవీణెయెట్టితపంబుసల్పెనోబాలికచేపట్టుఁబాయకుండ।
సుమణిహారంబులేసుకృతంబొనర్చెనోకాంతాకుచాగ్రభాగములమెలఁగ।
సదనదర్పణములేసద్విధుల్చేసెనోప్రమదానుబింబభాగ్యములుగలుగ॥
తే॥ గీ॥ నిచటిమణిచిత్రసౌధంబులిచటితమ్మి। కొలఁకులిచ్చటియుపవనీకుంజతటులు।
నెట్టియుపకృతిఁగావించియెసఁగెనొక్క। రమణికేళీవిహారసంప్రాప్తినొనర॥ ౯॥

చం॥ అలచెలియూరురంభలభుజాచ్ఛబిసంబులహాసచంద్రికల్।
బలితపుగబ్బిగుబ్బవిరిబంతులఁజెక్కిలికప్పురంపుబి।
ళ్లలజిగిమోవిపానకములందనివొందినఁగాకయేక్రియ।
న్దలమగుచున్నయివ్విరహతాపభరంబుశమించునాకిఁకన్॥ ౧౦॥

చం॥ చెలిదలపువ్వుచంద్రునిగఁజెందిరపుందిలకంబుఫాలమం।
దలిసెగకన్నుఁగానెదఁగనంబడుహారములన్భుజంగభూ।
షలుగజటన్గపర్దముగసారెదలంచిగిరీశభీతిచేఁ।
గలఁచుటమానినన్నొకనిఁగ్రాఁచుటయోవలరాయ? న్యాయమా॥ ౧౧॥

ఉ॥ ఎన్నఁడుకన్నులారఁదరలేక్షణఁగ్రమ్మరఁగాంతుఁగాంచియ।
య్యన్నులమిన్నతోడనెనరానఁగముచ్చటలాడిమోవిమేల్।
జున్నులుగ్రోలిమక్కువలఁజొక్కుచుఁగౌఁగిటఁగారవించుచు।
న్గ్రొన్ననవింటివానిబలుకూటమినెన్నఁడుగూడఁగల్గునో॥ ౧౨॥

క॥ అనియిట్లుమోహవివశత। మనుజాధిపనందనుండుమణిమయసదనం।
బుననుండెనిటఁగళావతి। యునుదదధీననిజమానసోత్కటవృత్తిన్॥ ౧౩॥

తే॥ గీ॥ ప్రాణసఖుల వింతపడఁ దులుగాఁ జూచు । పలుకరింప దెలిమిచిలుక నైనఁ ।
జెదరుకురులఁ జక్కఁ జేయదు మైమర । పూని నిలుచుఁ జింత నుస్సురనుచు॥ ౧౪॥

మ॥ మృదుమధురోపహారములొకించుక వాచవికైన మోవిఁ జే ।
ర్పదు వరపారిజాతసుమవల్లరులంటదు కేలనైనఁ జూ ।
డదు కడకంటనైన నెదుటందగు పంకజపాళి మైనలం ।
దదు ఘనసారసాంకవకదంబము నంబుజనేత్ర చింతచేన్॥ ౧౫॥

సీ॥ హృదయస్థితానంగుఁ డెదనేయు ములుకుల మొనలు పైఁ దోఁచెనా మొలచెఁ బులక
లానంగశిఖికిఁ దోడై వచ్చు కమ్మవీవడులన వలపు టూర్పులు జనించెఁ ।
దద్వాతనిహతిచేత వియోగజలధియుప్పొంగె నాఘుర్మాంబుపూర మొదవె ।
నానీటి వెల్లిపై నలముడిండీరకాంతులనాఁగ నెమ్మేనఁ దెలుపు వొడమె॥
తే॥ గీ॥ తెలుపునకుఁ దోడు నీడలై వెలయు హార । కలితమౌక్తికములు పెనుగాకఁ గ్రాఁగి ।
బాష్పధారలఁ గరఁగి పైపైనఁ గ్రమ్మ । కొమ్మ సాలిండ్లమరె వెండికొండలట్లు॥ ౧౬॥

కం॥ అనిశధ్యాతనృపతినం । దనవదనేందురుచిమరు ప్రతాపప్రభచే ।
తనునర్థముకుళితములై । కనుదమ్ములు తనరె నమరకామినికంతన్॥ ౧౭॥

ఉ॥ వారక స్రుక్కు బాహుబిసవల్లులు వాడఁగు చాబ్జకోశము ।
ల్తోరపుఁ గంకణావళులు తోడనె జాఱ సమంచితోర్మిక ।
ల్సారెగలంగ జీవనము శ్వాసమహోష్మసమీరవారవి ।
స్ఫారగతిన్వియోగవసువర్తిదినంబునఁ జారువేణికిన్॥ ౧౮॥

కం॥ సాగసగు చనుబంతులపై । జిగిదగు మగరాలసరులు చెలి సాంజననే ।
త్రగళజ్జలములఁ జొయ్యని । పొగలెగయఁగ నింద్రనీలములసరులయ్యెన్॥ ౧౯॥

ఉ॥ నూతనమండలీకృతధనుర్లతికాపరివేషధారిపాం ।
థాతతహృద్భయంకరశరాళికరప్రకరుండు చిత్తసం ।
జాతవిభాకరుండు వెలుచంబలు చందములంగలంపఁగం ।
జాతముఖీకుముద్వతి వెసన్విపశత్వము నొందె స్రుక్కుచున్॥ ౨౦॥

తే॥ గీ॥ చెలివిరులపానుపున మేనుఁ జేర్పనవియు । స్మరునిశరములె కాననే చందొడంగెఁ ।
గడునలసి చెల్మికత్తెలఁ గన్నొఱంగి । ఘోరవిరహార్తి నరిగె శృంగారవనికి॥ ౨౧॥

కం॥ కలికి మలయంపువలిగరు । వలికిన్జలదళులబలు రవలికి మయూరా ।
వళికీరశారికామం । డలికిన్మదిను లికితద్వనంబున మెలఁగున్ ౨౨॥

సీ॥ తలిరుటాకుల జొంపములు దావశిఖలంచు నెంచియందులఁ బ్రవేశించఁ జూచు ।
ననుఁ దీవలురగంబులని డాసితత్పల్లవాగ్రజిహ్వాలు కేలనంటఁ దివురు ।
వెడలు పూఁ దేనియ విషధారలనుచు వితర్కించి సారెకు ద్రావఁ దలఁచు ।
శశికాంతకృతమహీజాతాలవాలంబులో నరడిగ్గియలంచు నురుకఁ దొడరుఁ॥
తే॥ గీ॥ గదిసి మదనుం డువదలక యదనెఱింగి । పదులు నూరులుగుదులుగ నెదనదిమెడు ।
సురశరమ్ములవిసరులకోర్వలేక । తనువుఁ దొలగంగఁ దలఁచియవ్వనజగంధి॥ ౨౩॥

ఉ॥ నెచ్చెలులత్తఱిన్వరమణీభవనాంతరపుష్పశయ్యపై ।
నచ్చపలాక్షిఁ గానకరయంబున మారుని బాఱికోర్వలే ।
కిచ్చటనుండి గోలయిపుడెచ్చటికేగెనొ యంచుఁ దద్వనిన్ ।
జొచ్చి నికుంజపుంజములచోటుల నారసియందునొక్కచోన్॥ ౨౪॥

కం॥ కలువల చెలివెలుఁగులచే । నలువుఁ దొలిగి నిదురఁ జెందు నలినియుఁ బోలె ।
న్దలమగు వలరాయనికా । కలనలయుచు సొలయు లలనఁ గనుఁగొని యెలమిన్॥ ౨౫॥

కం॥ దరియంజని నునుఁ జెక్కులఁ । దొరఁగెడు కన్నీరువోవఁ దుడుచుచు చనంస్రా ।
పరిపిఱిదిలి జాఱుఘనకచ । భరము నుసవరించి యిట్లు పలికిరి చెలిమిన్॥ ౨౬॥

ఉ॥ అరనిముసంబు నమ్మనకటా యెడఁ బాయని దానవొంటి నే ।
తెరఁగున వచ్చితమ్మ దరిఁ దేలని భూరి మరందసింధు లే ।
తెరఁగున నీదిశమ్మవనిఁ దెప్పర మౌకపురంపుతిప్పలే ।
తెరఁగున దాఁటితమ్మ సుదతీ తెగువల్లగునమ్మ యిమ్మెయిన్॥ ౨౭॥

చం॥ ఇల నెలఁ బ్రాయపుం జెలువలిచ్చవహింపరటమ్మ దివ్యమా ।
చెలువము గల్గు చెల్వలకు చిత్తమునందిటు తాల్మిఁ దక్కుచిం ।
తిలు దురు టమ్మ మేను వెనుతియ్యని తియ్యని వింటిమేటికా ।
కలనలయింతురమ్మ కొఱగాములు సెల్లునటమ్మ యింతికిన్॥ ౨౮॥

ఉ॥ నెమ్మదితాపమేల తరుణీ ధరణీరమణుండు నిన్నుశ్రీ ।
ఘమ్మున గారవింపను రాగమునన్విభవంబులందెదో ।
యమ్మ రొనమ్ము మద్వచనమాత్మ ధనమ్ముగ లెమ్మురమ్ము తో ।
రమ్ముగు నివ్వనమ్మునదిరమ్మగు సంపదఁ జూతమిమ్ములన్॥ ౨౯॥

కం॥ అనిబాలంగని కేలం। గొని లీలం దిగిచి యెత్తి కూరిమి తోఁదో।
డ్కొని కేళీవనపాళికిఁ। జనె నాళీజనము మనము సంతసమందన్॥ ౩౦॥

సీ॥ అధరబింబములకై యరుదెంచు చిలుకలు తనుసంకుమదగంధమునకుఁ బఱవ।
ముఖపంకజములపై ముసరు తేఁటుల చాలు విమలనాసాచంపకములఁ దొలఁగ।
నక్షిమీనములఁ డాయఁగ వచ్చు కోకముల్ నగవు వెన్నెలలచే నెగసిపోవ।
భుజమృణాళికలఁ గప్పు మరాళికలు నీలకబరికాభ్రములచేఁ గలఁగిపోవఁ॥
తే॥ గీ॥ జను చెలుల మూఁపులఁ గరంబులునిచి పొదల। విరులనిట్టూర్పు గాడ్పుల వేఁడినులియ।
చివురుటాకులు నెమ్మేనుఁ దవిలి వాడ। విరహతాపాప్తి వనవీధి వెడలె రమణి॥ ౩౧॥

కం॥ ఓజవనీ భూజసుమస। మాజవిభవ మెఱుక పరచె మానిని కపుడా।
లీజనమే తత్కథన। వ్యాజంబునఁ బ్రొద్దుపుత్తమనుచున్ బ్రేమన్॥ ౩౨॥

చం॥ వరసుమనోనురాగవిభవంబున గుచ్ఛకుచంబులానిసం।
భరితరుచిం జెలంగు మృదుపల్లవపాణులఁ బూగనాథుకం।
ధర నుగవుంగలించుచు లతావనితామణిభృంగనావసా।
దరమృదువాగ్విలాససముదారత మంతనమాడెఁ జూచితే॥ ౩౩॥

చం॥ మును పువుఁదేనె నల్కి తెలిమొగ్గల ముత్తెపుమ్రుగ్గు వెట్టియిం।
పొనరు ప్రవాళదీపికలు నొప్పగు పూఁబరపుల్ ఘటించి కుం।
జనిలయసీమ లిట్లువరుసన్ గయిసేసి మరుద్వరాప్తికై।
కనదళివీక్షలై యెదురుగన్గొనెఁ గంటె లతాసతీతతుల్॥ ౩౪॥

చం॥ అనిశమహానురాగసముదంచితతాసరసాంతరంగప।
ద్మినులమదాంధతన్విడచి ద్రిమ్మరు తుమ్మెద నెమ్మికాఁడు దా।
ననయముఁ జూచి తేయవినయమ్మునఁ బుష్పిణులైన కొమ్మలన్।
దనరఁగ నొందుచుండె వనితా మధుపాళుల కేడ నిల్కడల్॥ ౩౫॥

సీ॥ వితతాళిమాలికా వేణువు మ్రోయించి బలు నెమ్మినటనముల్ వ్యాలయఁ జేసి।
కలకంఠకాకలీగానంబు లలరించి ఘనమండలవిలాసగతులు పూని।
కమనీయశుకభాషణముల ముచ్చటలాడి వలపూర విరులనవ్వులొడవించి।
మంజుకింజల్కరోమాంచగుచ్ఛస్తనాంచన్మహీళాసహస్రముల నెనసి॥
తే॥ గీ॥ క్రమశాఖాభుజంబులఁ గౌఁగలించి। కలరవస్వనమణితంబులొలయ రాస।
కేళిఁ జూపించెఁ దా పింఛకృష్ణమూర్తి। యివ్వనంబునఁ గనఁగొంటె యిందువదన॥ ౩౬॥

కం॥ వని సాధుమాధుకరగో। ష్ఠినివర్తిలుచున్నతపసిచిత్రంబుగనూ।
తనశోభనలరుగణికల। నెనసి మొగడఁ జన్నులంటెనిదిఁ గనుఁగొంటే॥ ౩౭॥

మ॥ నలుపైకాఱు మొయిళ్లభంగి దివినంటన్ బ్రాకి సాంద్రచ్ఛదో।
జ్జ్వలతం బొల్చు తమాలసాలముల లోసంపుష్పితాశోకశా।
ఖలు మందానిలకందళాహతులచేఁ గంపింపుచుం దీవమిం।
చులుఁ బోలెం నెఱిమించెఁ గాంచితె వనిన్ శోణప్రవాళాధరా॥ ౩౮॥

సీ॥ ఆమ్రవల్లరి కేలనంటు మల్లనె బాలతిలకింపు మీదీనిఁ దిలకమేని।
స్సుదతి తాచఁగదమ్మ యిడి యశోకపుఁ గొమ్మ కాఁగిలింపుము తావిఁ గవయఁ గ్రోలి।
యిది ప్రియాళువు నాతి గదిసి పాడుము గీతి ముచ్చటాడుము నేగు ముదిత గోఁగు।
కాంచనంబిది యింతి నించి తే ముఖకాంతి చేరి నవ్వుము పొన్న చెలియ మిన్న॥
తే॥ గీ॥ శ్వాస మొందింపు మిది సింధువారమతివ। యువిద కేసరమిది దీనిను మియుమమ్మ।
యిటులొనర్చినఁ గాక యివ్విటపములు సు। మంబులీనవు వింటివే మంజువాణి॥ ౩౯॥

కం॥ అనిజవ్వని కవ్వనితలు। వనితరువిభవంబు దెలిపి వరసురభిరజం।
బునఁ బసిమిఁ దాల్చి తనులత। లొనరఁగఁ బుష్పాపచయసముత్సుకలగు మన్॥ ౪౦॥

ఇభగతిరగడ। పొలఁతి? యీగొజ్జంగి పొదల తేనియసోన।
కళులు పటుచాతకములై మసలె వనిలోనఁ।
జిన్నినునుఁ జివురాకుఁ జిదిమితివె కెంగేల।
కన్ను లెఱ్ఱగఁ జేసెఁ గదవె కోకిల బాల?।
సునకనకములుఁ గొనుచుఁ గదలె దిమ్మెరమ్రుచ్చు।
వనలక్ష్మిసొమ్ము లని వదలఁ డేమనవచ్చుఁ।
గొమ్మ? కయి నంటి ననఁ గోయు మిఁక చంపకము।
నెమ్మొగము చాయలననిచి నదీచంపకము।
కనదనిలగతి నెగయు కప్రపు దుమారములుఁ।
గని వెన్నెలని పఱచెఁ గదె కోకవారములు।
బింబ మని యెదురుకొనె విడచి శుక మెలమావి।
నంబురుహనయన? దవ్వరసి నీకెమ్మోవి।
జడిగొనఁ దొరంగెఁ గేసరముల మరందములు।
తడిసెఁ దద్బిందువుల ధమ్మిల్లకుందములు।

పటు మధుప వితతులభ్రములని మయూరములు।
నటియించెఁ గంటె తన్నటనపుటొయారములు।
క్రూరఫణులనుఁ జుట్టుకొనియె నీచందనము।
చేరఁబోకచటి కోచెలినీకు వందనము।
కెందంగిఁ గోయ కేగెద వేటికి మిటారి।
కాదకోమరునకది కడుబంగరుకటారి।
కలికి వనదేవతల కర్ణికాకారములు।
దెలిపెనిచ్చటఁ జూచితేకర్ణికారములు।
వేడుకగ వినవేల పికకుహూకారములు।
చేడె యవి విరహిణుల చెవులకుఁ గఠోరములు।
లతలచాటునఁ బెంపలరు నీదు కొనగోరు।
నతివ యల్లయదిపూవని కేలఁ గొనఁగోరు।
నరవిరియుమొల్లవిరులల్లచట మొల్లములు।
మరచిపోఁదగునటే మరునకవిభల్లములు।
మరువంపు సౌరభము మఱలించెఁ గురువేరు।
సరిగాదు దానికిఁక జగతి వేఱొక వేరు।
సుదతిరో చేకొనవె సురపొన్న క్రొన్ననలు।
చదలంటెఁ బుప్పొడులు సారె తద్వాసనలు।
కోలఁదిగననివిరాలిఁ గొని సొలసినదికొమ్మ।
జలజాస్త్రిఁ గొల్తమిక సఖులార రారమ్మ॥ ౪౧॥

తే॥ గీ॥ అనుచువనకేళిసల్పిపద్మాయతాక్షు।లతులవివిధలతాంతసంతతులలోన।
నమితసౌరభరుచిరములైనవాని। నెంచిమదనునకర్పింతమంచు వెడలి॥ ౪౨॥

కం॥ చిత్రంబుగనిటుమరునివి।చిత్రాకృతిఁ బ్రాసిపూజఁ జేయుచుభక్తిన్।
స్తోత్రములొనర్చిపంకజ।పత్రాక్షులుకేళిసౌధభాగముఁ జేరన్॥ ౪౩॥

కం॥ చరమమహీధరశిఖరాం।తరసరణిన్దరణిజరుగఁ దద్గైరికసాం।
ద్రరజశ్ఛన్నతఁ గనెనన।స్ఫురితజపాశోణకిరణశోభితుఁడయ్యెన్॥ ౪౪॥

మ॥ తరుసంఘంబులకెల్లఁ బల్లవితచూతత్వంబుఁ గల్పించిభూ।
ధరశృంగంబులకెల్ల మేరుశిఖరత్వంబుం బ్రసాదించిభా।
స్వరసౌధాగ్రనలేందుకాంతములకున్ సౌగంధికచ్ఛాయలన్।
విరచించెన్జరఠారుణాతపములవ్వేళం గకుప్పఙ్క్తులన్॥ ౪౫॥

కం॥ ఖరకరుఁడరిగెనురమ్మని।స్ఫురదుదయాచలము వెనుకఁ జొచ్చినయిరులన్।
ద్వరఁ బిలువఁ జనుఁ దదాప్తుల।కరణినరిగెనీడలుతొలిగడకునిడుపులై॥ ౪౬।

కం॥ బారులుదేరుచుగూడులఁ।జేరెఁ బతంగములుభానుశిలలకుఁ దాపం।
బారెన్మృగతృష్ణావా।ర్ధారంజడిఁ దీరెమింటరక్తిమమీఱెన్॥ ౪౭॥

మ॥ వరసన్మార్గగతుండినుండుత్రిజగద్వంద్యుండనన్బొల్చిదు।
స్తరమాదైవనియుక్తిఁ బంకజరజస్సంపర్కుఁడైయెసాంద్రశ్రీ।
ధురసంబానినపద్మనింగలసితద్దోషంబువాయన్మహా।
పరపాథోనిధిలోనఁ దామునిఁగెనాభానుండుఁ గ్రుంకెన్వెసన్॥ ౪౮॥

సీ॥ చరమదిక్చండికార్చాకాలశాక్తేయరచితకుంకుమరజోరాశియనఁగ।
సింధునాథసగంధసింధురోపరిపరిష్కృతరక్తరాంకవశ్రీయనంగ।
పశ్చిమాంభోనిధిప్రాంతసైకతసముద్భూతవిద్రుమలతాజాతమనఁగ।
స్ఫుటనటత్పటుమహానటశిరస్తటఫణీశ్వరఫణామణిగణచ్ఛాయయనఁగ॥
తే॥ గీ॥ విరహిజనహృద్భయంకరవిషమబాణ।జైత్రయాత్రాసమారంభసంభవాబ్జ।
జాండపూర్ణతదీయశౌర్యాగ్నికీల।సముదయంబనసంజకెంజాయమెఱసె॥ ౪౯॥

కం॥ అనుఁగుజవరాలికౌఁగిట।నెనయకసుఖముడిగిచింతనేగెరవిసనం।
గనియొకజక్కవయొకటా।యినహీనతనున్నచక్రమెట్లుసుఖించున్॥ ౫౦॥

చం॥ ఇనుఁడపరాశఁ జెందెనిఁక నేటికజీవనమంచుఁ బద్మినీ।
వనితవిషాదవేదనలఁ బొల్పడితుమ్మెదచాలుపేరిట।
న్జనువిషధారగ్రోలననిశంబమృతస్థితిఁ గల్గుటన్ మృతిం।
బొనరకమూర్ఛఁగన్నుఁగవమోడ్చెననన్ముకుళించెఁ బద్మముల్॥ ౫౧॥

చ॥ తనపతివచ్చునంచుఁ బ్రమదంబునరేజవరాలు నెమ్మొగం।
బునమృగనాభికాతిలకమున్ఘటియించెననన్దమంబునో।
య్యనబలుక్రొమ్ముడిన్ముడిచినట్టివినూతనఫుల్లమల్లికా।
ఘనకుసుమస్రగోఘమనఁగానఁగనయ్యెనుడుప్రతానమున్॥ ౫౨॥

సీ॥ వైకుంఠశితికంఠవరకంఠకలకంఠకాలకంఠాభల మేలమాడి।
తతశైలతనయాలఘుతమాలహరినీలకాకోలరుచులఁ జీకాకుపఱచి।
యళిపుంజమృగభంజనలవాంజనశుభాంజనాగ్రకుంజరలీలలవఘళించి।
యమునాంబరబలాంబరమహాంబుదకదంబకాదంబకాంతులఁ గలయ మెలఁసి॥
తే॥ గీ॥ వేల్పుదొర మేనిచాయతో వియ్యమంది। కదిసె సదసాభిసారికా కాముకప్ర।
కామదమృగీమదాలేపకల్పమగుచుఁ। గటికచీఁకటి బ్రహ్మాండగహ్వరమున॥ ౫౩॥
తే॥ గీ॥ ఘనతిమిరసంగమున సంధ్యఁ గాంచి లోక।ములకుఁ బెంచుకొనఁగ నిడ్డలలితతర్ష।
ధృతజనకరూపనైజసంతతుల నంగ।గజ్జలయుతాగ్రగృహదీపకళికలమరె॥ ౫౪॥
కం॥ ఘనకువలయపాలనకుం।జనుదెంచెడి రాజువిడియఁ జతురతఁ బ్రాగ్ది।
క్కున ఖేచరులెత్తిన ధా।తనపపటకుటీరమునఁగ ధవళిమ వోఁచెన్॥ ౫౫॥
చం॥ సమయవిటుండు గన్మొఱఁగి శక్రదిశావిటిఁ గబ్బి చంటసాం।
ద్రముగ విదిర్చె చెందిరమనంద గెఁబాటలరేఖ యవ్విభు।
న్నెమకికనంగనవ్వెలఁదినెమ్మొగమెత్తెననన్ సుధాంశుబిం।
బము వెసఁదోఁచెఁ గాంచిగరిమన్నగనావిలసిల్లె వెన్నెలల్॥ ౫౬॥
తే॥ గీ॥ సోముఁ డుదయాద్రికైలాససీమ వెడలి। లోకభీకర మేదురాస్తోకతిమిర।
హాలహలమానెఁ గాని నాఁడంకదంభ।కలితతత్కంఠ కాళిమ గానఁబడునె॥ ౫౭॥
సీ॥ వనములెల్లను గల్పవనములుగావించి రాలనెల్లను మగరాలఁ జేసి।
కొండలెల్లను వెండికొండలుగావించి నదులనెల్లను నభోనదులఁ జేసి।
జలధులెల్లను దుగ్ధజలధులుగావించి కరులనెల్లను వియత్కరులఁ జేసి।
సరసులెల్లను సుధాసరసులుగావించి నరులనెల్లర నుగిన్నరులఁ జేసి॥
తే॥ గీ॥ దైవసృష్టికిఁ బ్రతిసృష్టిఁ దారచించి। బ్రహ్మమును బోలె జగదంతరంబు నిండెఁ।
గుండలిపచంద్రడిండీరఖండకాండ।సమవిమలధామకౌముదీసముదయంబు॥ ౫౮॥
కం॥ కుముదంబులకు ముదంబులు। కొమరారెఁ జకోరికలకుఁ గోరికలూఁద వెన్।
రమణులకును రమణులకును। దమి వెలసెన్ దమియు వెలసెఁ దనపతిశోభన్॥ ౫౯॥
కం॥ పగఁటి విరహంపు వేఁడిమి। నొగిలినకుముదినులు చలువ నూల్కొనసాంద్రం।
బుగఁ బన్నీరుకరంబులఁ। దొగచెలి చిలికెననరాదె దుహినకణంబుల్॥ ౬౦॥

వ॥ మఱియును తోదయోల్లాపంబున వియదుల్లీఢకల్లోలంబై యుల్లసిల్లి పాలవెల్లి వెల్లివొడిచి పుడమి నెల్లెడల నల్లుకొనియెనన నంతకంతకు ననంతంబుగా దిగంతంబులనా

క్రమించుచు నంబరతరంగిణీర్ఝురంబులనుండి భూమండలంబునకు డిగ్గు మరాళమాలికల పోలిక నస్తోకవ్యాకోచకైరవవిసరంబులగు సరోవరంబులఁ బ్రసరించుచు విధుంతుదవదనగహ్వరప్రవేశాభ్యాసవశంబునం బోలె సాధేంద్రనీలజాలగోళంబులం దూఱుచుఁ దిమిరజలదసమయ విగమంబగుటయుఁ బెల్లు జెల్లు విరిసెనన విశాలంబులగు కూలంకషాకూలంబులం గ్రాఁగుచుఁ గుసుమసముదయంబు చందంబునఁ దరులతాచ్ఛదంబుల ధాళధళ్యంబున మెఱయుచు మదకేసరికిశోరవారంబు తీఱున శిఖరిశిఖరంబులెక్కుచు లీలం దేలియాడువాలుగుమీలబెళుకుల చెన్నున మున్నీటిపెన్నీటికరడులమీఁద దీపించుచుఁ గౌముదిదానగుట నభివ్యక్తశుద్ధవర్ణంబై ద్విజముఖంబుల వ్యాపించుచుఁ జంచద్విధుమండలహరిణముఖపరిచ్యుతరోమంథబంధురఫేనపుంజంబులవడువున సంకేతకుంజంబుల పైరంజిల్లు ఫుల్లమల్లికామంజరుల మేదురామోదంబున మోదంబు రెట్టింపఁ దొలుతఁ గలసి యలసిన కాముకులబదరియుపరిసురతంబు నెఱపు తరుణులసుఖస్థలత్కళల తెరంగున నగ్గరంగి తోరంపు చెంగలువరాచట్టుల జలజలని తెలినీటితళుకుల నేకీభవించుచుఁ బెంపు గాఁగురియు నమృతధారాపరంపరలకుగుంపులై యిం పొలయు వియత్తలంబున కెత్తిన కుత్తుకలు వంపక బెంపార బెంపిల్లఁగూయుచుఁ గుత్తుక బంటిఁ గ్రోలి వెక్కసంబుగఁ బుక్కిళ్లం బట్టియొండొంటికందిచ్చుచు హెచ్చినమచ్చికలంగలయు నచ్చకోరదంపతుల సొంపునఁ బటికంపుగిన్నెలఁ జెన్నలరు నారికేళాసవంబు లాసకొలందిఁ గమిచి తదీయమదోన్మాదంబున వినోదంబుగా బాడు విచిత్రగీతంబుల వ్యత్యస్తసల్లాపంబుల వింతవింతనటనంబుల వికృతచేష్టావిలాసంబుల నకారణహాసంబుల మెలంగి తెలివిఁ గని వలపుఁగొని మణిమంజీరసింజితంబులు లియ నలరుఁబోదలకుం జని వనీపవనంబునం బయ్యెదలుఁ దొలఁగింపక యొత్తిలంగ బంగారు బొంగరాలహారంగునఁ బొంగారు మొలకచనుంగవల మిలమిలలంగనుపట్టు శిబ్బెంబులు గుబ్బటిల్ల గొబ్బున నంగవుంగలించు ప్రాణవల్లభులతో మల్లడిగొని వివిధబంధచమత్కారంబులం గూడి క్రీడించు మించుఁబోడుల చంచలదృగంచలప్రభలరాణించు వజ్రతాటంకలాలాటికాచాకచక్యంబులతో సఖ్యంబొనర్చుచు నిట్లఖండపాండురచ్ఛాయామండలంబుల మెండుకొని పండువెన్నెలలు గాయఁగాయ జొండేయెడం జూచినఁ దానయై యమేయవిక్రమంబునం బాయక చాయలు దేరు సాయకనికాయంబు లేయ దాయయై మలయానిలుండు డాయ నుల్లంబు ఝల్లనం దాలిమిఁ దూలి నిదురనొందక కెందలిరుపాన్పు డిగ్గి పవమానవిలోలబాలవల్లరియుం బోలె సోలుచు నక్కళావతీసతీతిలకంబు నిరంతర నిజస్వాంతచింతిత మహీకాంతకాంతాకారంబు కన్నులఁగట్టినట్లై కంటఁ గంటిననని దిగ్గన లేచి బయ

లుఁగవుంగలించుచుఁగలవళించుచు నక్కటా దైవంబు నిర్దయుండయ్యె నేమి సేయుదు నని బుడిబుడి కనుంగవ నీరుజడిఁగొన నడుగులు తడఁబడ నడుము గడగడ వడఁక వెన్నెల యేటనురికెదనని చంగునందుముకఁ జొరకుఁ జొరక్కన చొక్కపుమేన నక్కజంబుగ వెన్నెలలు గ్రక్కున సోక మిక్కిలి వెక్కసంబున మూర్ఛిల్లిన నొయ్యన నొయ్యారంబుగ నెయ్యంపుతొయ్యలులు చయ్యన నయ్యింతి నెత్తికొని వచ్చి శిశిరజల బిసకిసలయ శశిశక లాదుల శీతలోపచారంబుఁ గావింప నెట్టకేలకు సేదఁదేరి తేఱిచూచి చంద్రునుద్దేశించి యుపాలంభంబుగా నిట్లనియె॥ ౬౧॥

మ॥ సుమనఃప్రీతియొనర్చి సత్పథచరిష్ణుత్వంబు సర్వజ్ఞమౌ।
ళిమణిత్వంబును గాంచు రాజవయి హాళిం శంబరారాతిస।
ఖ్యమునన్మీఱుచు భీరుతాకలితపాంథాళిన్ దయాశూన్యతన్।
శ్రమమొందించి కలంచుటెంచ నృపధర్మంబే నిశానాయకా॥ ౬౨॥

చం॥ హితసరణిన్నిరంబున వహించెమహేశ్వరుఁడంచు గర్వభా।
సితగతిమిన్నముట్టెగుశశీ మతినిన్నరకాలఁదన్నిము।
న్నతఁడెకదా కళాగతివటంచు దయన్విడ చెన్నతావమా।
నతఁగని, సిగ్గుఁజెందవు మనంబున నీకుఁ బరాకు వచ్చెనే॥ ౬౩॥

కం॥ తొలిలోకములకు వంకరఁ।గలిగింతువటంచు నెంచి, కమలభవుఁడుని
న్నిలఁ బుట్టినపుడె వంకరగలవానిఁగఁ జేసెఁగా దెకమలవిరోధీ॥ ౬౪॥

సీ॥ ఇందిరావిభుఁడాత్మహృదయస్థితుని నిన్నుదోషాకరుఁడవంచుఁ దొలఁగఁ జేసె।
నతఁడు ధాతయు స్వకీయాబ్జపీఠికఁ జేటొదవునంచు నక్రొన్నేత్రమున నునిచె।
నందుండి తారాపహరణవైఖరిఁ జూపనతఁడు పాథోరాశియందు వైచె।
నచట రాజీవసంహరణంబుఁ గావింతువనియద్రియంబరంబునకుఁ ద్రోచె॥
తే॥ గీ॥ నచట రాహువు మ్రింగియునఱుగకునికి।మఱలఁ గ్రక్కంగ నీరీతి మసలి జగతి।
నందటికిఁ గంటకుఁడవౌచు నిందనొందు।నీకు నిలకడ గలుగునే నీరజారి॥ ౬౫॥

ఉ॥ ఇంతటి వానినిన్నుఁ దమహృత్పథమందుఁ దలన్ భరించు శ్రీ।
కాంతునకుం గిరీశునకుఁ గానన దావహలాహలానలా।
నంతనితాంతకీలములనానుట లెంతటివింత యామినీ।
కాంతతలంపదద్వయముఁ గాంచు నెధాత్రిభవత్సమోగ్రితన్॥ ౬౬॥

వ॥ అనిపలికి తళుకువిరిములుకులుచిలుకవలతునిను దేశించి॥ ౬౭॥

కం॥ కమలాక్షునికొమరుఁడవై।సుమనోధర్మంబుఁ బూనుచుఁ బ్రవర్తిలియున్।
కమలాక్షుల నేచెదవౌ।మమత మధువ్రతగుణంబు మానవు మదనా॥ ౬౮॥

తే॥ గీ॥ తొలుతఁ గుజనులనలరించు చెలిని బనిచి।బలమునడవులనిడియించి పాంథజనుల।
మానధనములఁ గొంచు దుర్మార్గనియతి।నలగుశంబరఘాతి వీవబ్జబాణ॥ ౬౯॥

కం॥ యుగవిగమజగత్క్షయదం।బగుశర్వునికంటిమంటనంటి కెడసియు।
న్మగుడక్రన్నతికితివీవ।ధ్వగజనదురితమునఁగాదె వారిచరాంకా॥ ౭౦॥

ఉ॥ శంబరదానవుండు నినుఁ జౌర్యమునం గొనిపోయి వార్ధిలోఁ
నంబడఁద్రోయ నందొకఘనంబగు మీనము మ్రింగ దానిగ।
ర్భంబున నప్డుజీర్ణతనుఁ బాటిలి నన్విరహివ్రజంబులో।
కంబున దావవహ్నినిటు గ్రాఁగి కృశించునె యో మధుప్రియా॥ ౭౧॥

వ॥ అనిపలికి చెంగట జెంగలువల పుప్పొడులు జిమ్ముకమ్మతెమ్మెర పైనలిగి॥ ౭౨॥

కం॥ జగమునకున్ బ్రాణంబని। పొగడుదురందఱు నిన్ను భువిలో హృదయా।
శుగమగుట యెఱుఁగరిఁక నీ।దగునడవడి యేమి చెప్పనగును సమీరా॥ ౭౩॥

కం॥ ఘనతరులకు ఫలభంగం।బొనరించుట చేజనించు నురుపాపము లె।
ల్లనుఁ గాలభుజగరూపము।లనుని నుఁగబళించుఁ జంచలగుణా పవనా॥ ౭౪॥

చం॥ అనిహరిణాంకజీవనచరాంక సమీరులదూఱి వారిజా।
ననమణిమందిరాంతరమునన్విరిపాన్పుపయిన్విరాలిసో।
లిసఁగ డుజాలి నెచ్చెలులు లెమ్మిదె తెత్తుము రాజనందను।
న్ననివినియించు నూరడిలఁ బల్కఁగ నంతఁ బ్రభాతమాటయున్॥ ౭౫॥

సీ॥ కాలజ్ఞతనురథాంగములకు రవిరాకఁ దెలిపె నాగ్నికవాకులెల మ్రోసెఁ।
దనరాక నినుఁడు పద్మినికిఁ జెప్పఁగఁ బంపు శుభదూతయన వేగుఁజుక్క వొడిచెఁ।
దపనుండుదము సంపదలుగొనును నను భీతి సనదీపికలు వెల్లనైవడంకె।
వరుణరతిత్రుటద్వారుణీస్తనహారమండనంబనను ధాంశుండు గ్రుంకె॥
తే॥ గీ॥ త్వరనరుగుదెంచు కమలబాంధవుని మేటి। తేరుమీద నుగను పట్టు తెల్లపట్టు।
కెక్కియపుఁ జాయయనఁగఁ బెంపెక్కి ప్రాచి।నల్లనల్లనఁ దొలి వెల్ల తెల్లమయ్యె॥ ౭౬॥

చం॥ ఉదయనగాగ్రవేదిపయినుజ్జ్వలకల్యవపుండుసంభ్రమం।
బొదవద్విజాగ్రణుల్ శ్రుతిహితోక్తిశుభస్వనముల్ చెలంగఁ బ్రా।
క్సదమలకన్యకంగమునఁగట్టినరత్నసువర్ణసంపదా।
స్పదమగుతాళిబొట్టనఁగభాస్కరబింబముతోఁ జెదూర్పునన్॥ ౭౭॥

తే॥ గీ॥ ప్రియునితోఁగూర్మి రేలెల్లఁ గ్రీడసల్పి। పులపినిద్రించెఁగుముదినులనఁగ మొగిచెఁ।
దొగలినకరాళిగిలిగింతఁదగిలిపద్మి।నీతతులునవ్వెననవిచ్చెనీరజములు॥ ౭౮॥

కం॥ మక్కువలరనక్కనిడి। అక్కలతోఁగౌఁగలించుజూనికిముద్దు।
ల్గ్రుక్కనఁదనముక్కనిడి।జక్కవకవఁగూడెనొక్కజలజపుఁజెంకిన్॥ ౭౯॥

చం॥ ఒకపొలయల్ల చేఁగలయనొల్లకపంతములాడిగుట్టుపు।
చ్చకతరితీపుచూపులనెజాగొనరించుచువెన్కఁగూడికూ।
రుకుఁగనినట్టిదంపతులరూఢిగ మేల్కొలుపందలంచెనా।
శుకపికశారికల్వలుకఁజొచ్చెగృహాంతరపంజరంబులన్॥ ౮౦

ఉ॥ రాతిరిచంద్రకాంతితిమిరంబులగీటడగింపఁదచ్ఛిఖా।
వ్రాతములబ్జకోశవివరంబులడాగిభయాప్తి నాత్మరూ।
పాతిశయంబుమానియితరాకృతిఁగైకొనెనోయనన్సరో।
జాతరజఃపిశంగతనుసంగతిఁబొల్చె మెలంగెభృంగముల్॥ ౮౧॥

సీ॥ ఈరీతినిజవిభాపూరితాఖిలదిశామండలుండగుచుభానుండుదోఁప।
నపుడువీణాధరీవ్యాప్తమంగళగీతరాజిమేల్కనిమఖవ్రజవిభుండు।
తత్సమయార్హకృత్యములునిర్వర్తించిరమణీయమణిమందిరముననుండ।
దివ్యదృష్టినెఱింగిదేవసమానుండుగాలవుండుమృకండకణ్వముఖ్య॥
తే॥ గీ॥ మునులతోనటకరుదేరజనవిభుండు।సముచితవిధానములవారిసత్కరించి।
కన్యనడుగంగఁబురజైత్రుకడకుఁబనుప।వారలరిగిరితత్సభావాసమునకు॥ ౮౨॥

వ। ఇట్లువిచ్చేసినమునిపుంగవులను॥ ౮౩।

మ॥ కనిగంధర్వవిభుండువారికినమస్కారాదికృత్యంబులిం।
పునఁగావింపుచుదీవనల్వడసిమత్పుణ్యంబునేఁడోతపో।
ధనులారాఫలియించెసర్వమునుభద్రంబయ్యెమీరిందువ।
చ్చినకార్యంబెఱిఁగింపుఁడేసఫలతన్ జెందింతుశీఘ్రంబుగన్॥ ౮౪।

చం॥ అనినమునీంద్రులిట్లనిరనర్ఘగుణోజ్జ్వలుఁడచ్యుతాంశసం।
జనితుఁడుసర్వలోకనుతశౌర్యయశోబలరూపసత్కళా।
ఘనుఁడుమఖవ్రజప్రభుఁడుగానభవత్తనయాలలామకు।
య్యనఘునకిచ్చికీర్తిఁగనుమయ్యధరన్స్వరజిత్సమాహ్వయా॥ ౮౫॥

వ॥ అనిననగ్గంధర్వవల్లభుండునిజాత్మజాంతరంగంబుకలవాణివలననంతకుమున్న యెఱింగినవాఁడుగావున॥ ౮౬॥

చం॥ అటులొనరింతునేననతశాస్త్రనుమున్మనుతెల్లఁబల్కన।
చ్చటఁగలవాణితచ్ఛుభవచస్థితిఁదావినియేగితల్లిచెం।
గటనలరారుకన్నియకుఁగ్రన్ననఁదెల్పగనవ్వలందివి।
స్ఫుటరమదాల్చెమోదరసపూరితభూరితరాంతరంగయై॥ ౮౭॥

మ॥ మునివర్యుల్శుభలగ్నమున్దెలుపసమ్మోదంబుతోనప్పుడ।
జ్జననాథోత్తముతండ్రిడిపాలికినభస్సంచారిజంఘాలునిన్।
ఘనలీలన్శుభరేఖయిచ్చిపనిచెన్గంధర్వనాథుండు, వే।
చనిశత్రుంజయుఁగాంచివాఁడుదెలిపెన్సమ్యక్ఛుభోదంతమున్॥ ౮౮॥

ఉ॥ ఆనరనాయకుండువినిహర్షమహాంబుధిఁదేలినందనుం।
డైనమఖవ్రజాధిపుసమగ్రశుభంబునకైచనన్ప్రతి।
ష్ఠానపురంబువెల్వడెభటద్విరదాశ్వరథాతిసాంద్రసే।
నానివహాప్తబాంధవజనద్విజమంత్రిసుహృత్సమేతుఁడై॥ ౮౯॥

కం॥ ఈరీతివెడలిశైలమ।హారణ్యాధ్వములుఁగడచియల్లననాథా।
త్రీరమణుఁడుగంధర్వన।నీరంగమునందునున్ననిజసుతుఁగనియెన్॥ ౯౦॥

వ॥ కనుంగొనిశత్రుంజయుండుదనకునమస్కరించునందనుంగవుంగలించి శిరంబు మూర్కొని సంతోషితస్వాంతుండై నిజపరివారంబునయ్యారామంబునంబటకుటీరము లందువిడియించియుండె నంత నక్కడనప్పురజైత్రుండంతఃపురంబును బురంబునలంకరించుటకు ఖచరకంచుకీజనంబులనియోగించి కుబేరాదిబంధువులరావించుటకుఁబ్రధానులఁ బంచెనంత॥ ౯౧॥

సీ॥ అపరంజినీటనూత్నపుఁజాయఁదీర్చిరి కోటకొమ్మలహర్మ్యకూటములను
కనకనిర్మితపతాకలునిల్పిరున్నతప్రాసాదగోపురోపరితటులను।
గలయఁబన్నీటిచేఁగలయంపిఁజల్లిరి రాజమార్గాంగణరంగములను।
కస్తూరికాగరుకర్దమద్రవములనలికిరి కేళికానిలయములను।

తే॥ గీ॥ నెల్లెడలముత్తియఁపుమ్రుగ్గులుల్లసిల్లఁ గదళికాక్రముకస్తంభకలితనలద।
కాయమానహరిన్మణీఖచితతోరణములు పన్నిరి ద్వారభాగములగముల॥ ౯౩॥

లయగ్రాహి॥ లీలగృహలక్ష్మిగలమాలికల నెన్నఁదగుపాలికలఁ గ్రాలుమణిడోలికలరీవిన్।
వాలికలమొత్తములకేలికలనన్మెఱయుబాలికలదృగ్జలజపాలికలరేవన్।
మేలగుకపోతకులపాలికలవ్రాలినమరాళికలఁ బొల్చుఘనశాలికలవన్నెన్।
కేళికలనాంచితమదాళికచలాడువచనాళికలనాదములప్రోలికళమించెన్॥

వ॥ ఆసమయంబున వివిధవిచిత్రవిమానవితానంబులతో నిందీవరాక్ష ప్రియంవద చిత్రసేన జీమూతవాహనాది గంధర్వులును నలకూబర వరాహకర్ణ గజకర్ణ సుకేతు మణిభద్ర ప్రభృతియక్షులును రైవతప్రముఖగుహ్యకులును మందారముఖ్యవిద్యాధరులును నేగుదేర వారలందోడ్కొని యప్పురజైత్రుండు శత్రుంజయమహారాజన్యుకడకరిగి సవినయప్రియసంభాషణాలింగనాదులనతనినాదరించి తత్పరిజనంబునుఁ దగినవిడిపట్టులవిడియించి మగిడి యాస్థానంబునకేతెంచి పెండ్లికొడుకున్స్నానింపఁజేయుటకుఁబంచినం దివ్యాంగనలుమంగళగీతంబులతో శోభనాక్షతంబులునృపాలుఫాలతలంబుననునిచిరంత॥ ౯౪॥

ఉ॥ సంపఁగినూనెనంటిపెలుచన్నసపూనఁగనల్గు వెట్టి మే।
ల్తైంపులనత్తుసాంపుదులకింపఁబునుంగుజనుంగవంగుబా।
ళింపమెఱుంగుముంగురులులేఁజెమటన్బదనైనటింపనై।
లింపవధూటియొక్కతెసలీలగతిన్జగతీశుమాళికిన్॥ ౯౫॥

కం॥ అలకములువిప్పిగంధామలకంబిడిచెలులుసంకుమదపుమెఱుఁగుతోఁ।
దెలిగొజ్జఁగిపన్నీటజ్జలకములాడించిరెలమిజనవరతనయున్॥ ౯౬॥

సీ॥ వలిపెమణుంగుచేఁజెలియొర్తుదడియొత్తెఁ బునదుకూలములొర్తుగట్టనొసఁగె।
కస్తూరితిలకమొక్కతెదిద్దనొక్కతెసాంకవపటీరాగరుకలపమలఁదె।
మాళిపైనొక్కతెమకుటంబుసంధింపనొక్కతెముత్తియఁపుబాసికముఁగూర్చె।
నొక్కతెకేయూరహారకలాపములుపూన్పనొక్కతెకట్టాణియొంటులునిచె॥

తే॥ గీ॥ నతివయొక్కతెకల్పమాల్యంబువైవ నొక్కతెకంకణరత్నముద్రికలుదొడిగె।
నఖిలభూషణభూషితుఁడగుచుభూవ రుండురంజిల్లెఁబూర్ణచంద్రుండువోలె। ౯౭॥

మ॥ గంధర్వేంద్రనియుక్తులైకదిసెలగ్నంబంచుమంత్రుల్దొరల్।
గంధేభాశ్వశతాంగభూరిభటరంగజ్జైత్రవాదిత్రధా।
రంధర్యాన్వితులౌచువచ్చియమరేంద్రప్రేషితాభ్రద్విప।
స్కంధారూఢునిఁజేసిరుత్సవముతోక్ష్మామండలాఖండలున్॥ ౯౮॥

మ॥ త్వరతోనత్తఱిఁబౌరవారవనితావారంబపారప్రహ।
ర్షరసంబుప్పతిలన్నృపాంగణమణీసౌధంబులన్నిల్చిభా।
స్వరలీలన్జతురంగసేనగొలువన్జ్ఞోదన్తిపైవ్రజబం।
ధురఘంటాపథసీమభూమివరసూనున్గాన్చెనంచద్గతిన్॥ ౯౯॥

చం॥ బలువలపూరఁజెందిరికపావడపైసరిగంచుచీరకెం।
దళుకులుదేరఁబెన్నెరులతావికిఁదేటులుచేరఁగొల్చులు।
గ్గళుకులుమీఱఁదారకడకంటికిఁదారదృగంశుపాళిక।
ల్వలజిగిదీరుగేరనొకవారవిలాసినిచూచెనవ్విభున్॥ ౧౦౦॥

చం॥ పగడఁపుమోవితోజిలుఁగుపయ్యెదతోఁదమిఁగొల్పుబొల్పుతో।
నిగనిగమించుశిబ్బెములనిగ్గులతోఁదగుగుబ్బదోయితో।
సొగసగువేణితోబెళుకుచూపులతోలలితేతనవ్వుతో।
జిగివగగుల్కవచ్చియొకచేడియచూచెధరాపురందరున్॥ ౧౦౧॥

చం॥ సురుచిరగల్లభాగములశోభలుగమ్మలనుల్లసిల్లఁదా।
మరనిరసించునెమ్మొగమమందరుచుల్వెదచల్లఁగంచెల।
న్గుఱుతరమైబిగిన్వెడలుఁగుబ్బజగాజిగిగుబ్బటిల్లవే।
మరునిలుచెమ్మగిల్లనొకమానినిగాంచెధరావరోత్తమున్॥ ౧౦౨॥

ఉ॥ బాలికయోర్తువేగఁజని, బంగరుమేడనునిల్చివేడ్కభూ।
పాలతనూజుఁజూచునెడఁబయ్యెదయూర్పులగాలిదూలినన్।
గేలనమర్చుచోదమినొగిన్విడినీవియుఁజారభర్మపాం।
చాలికచాటుఁజేరెగరసంగ్రథితాంశుకమైత్రపాగతిన్॥ ౧౦౩॥

సీ॥ హీరభూషణధాతయైరాచిలుకఁగేలఁగొనిజూచెనజోరాణియనఁగనొకతె।
కనెమోహవివశయైకదలకమేడయంచుననిల్చెమణిపుత్రియనఁగనొకతె।
హరినీలమంచకోపరినుండివీక్షించెఘనముపైమించుమించనఁగనొకతె।
పగడంపుగోణికదాపుగహత్తిచూచెనుఘటితకాంచనవల్లికయననొకతె॥

గీ॥ వ్యత్యయధృతాభరణలీలయగుచుసంభ్ర।మాంచితరయానుగతివచ్చికాంచె నొకతె।
భువనమోహనమంగళస్ఫురితరూప।వైభవోదారునమ్మహీవరకుమారు॥ ౧౦౪॥

వ॥ ఇత్తెఱంగున ముదాయత్తంబులగుచిత్తంబులనలరు నత్తామరసనయనల తరళావిరళధవళధవళేతరదృక్ప్రసారంబులకనుసారంబులై కైరవేందీవరతోరణంబులుద్దామచామరసమీరవారంబులంజలింప నిలింప కింపురుష చంపకగంధుల చికురబంధగంధంబులకు వెఱచి గంధసింధురకుంభంబులఁ బ్రవాలు బంభరంబులరొదలంబాదవు నారట్టజఘనఘట్టాణఘాటకగళాటకహాటకకటకకింకిణీగణనటీకంకణమణిమంజుమంజీర శింజితంబుల దిదృక్షుజనవచనకోలాహలంబులనుగ్రిందుపరచి క్రందుకొను సురదుందుభి డమామికాకాహళ మృదంగ పుంఖానుపుంఖశంఖవేణువీణాదివాదన నినాదంబులురోదసినిండ నిండారవిరిసినపుండరీకమండలంబు గండడంచు పాండురపుండరీకంబుల మెండుమీఱిన ముత్తెంపుజల్లులజిగివెల్లువలనల్లుకొను వెల్లపట్టుసిడంబులనడుమఁబగడంబుడంబువిడంబించు దట్టంపుఁ గెంపుటాలవట్టంబుల కట్టెనిగ్గులకునిట్టలంబుగఁ జొట్టంబులై నట్టువచెలులయంగదట్టంబులమీఁదిపుట్టంబులంగప్పి యుప్పరంబెగయుఁ సౌరకేయూరమకుటఘట్టన రత్నరజంబులు మెఱయ వఱదలుగఁ దొరఁగు డిండిమవాదనోత్పాదిత వేదండగండమదిడలంబులఁ బంకిలంబగు నేలంగాలూనక సమ్మర్దంబునంద్రోపాడఁ గిక్కిఱిసి యెగయుపౌరుల విలాసంబుగన్పట్టఁ బట్టపగలు గాఁ జంద్రదజ్యోత్యులఁ వెలుంగ నభంగళృంగారరసతరంగంబుల తెఱంగునఁ గురంగధరమరీచిసద్రీచీసధ్రిచిరంబై చీనిచీనాంబరకిరీటాంగదహారహీరచాకచక్యంబు చెన్నొందమందగమనంబునందగు చతుర్దంతదంతావళంబుపైనింద్రుండునుంబోలె నృపనందనుండు రాజభవనాంగణంబు చేరవచ్చెనంతనక్కడ। ౧౦౫॥

కం॥ సుందరులప్పుడు బంగరు।బిందెలపాటీరసలిలపృథుధారలన।
య్యిందుముఖి జలకమార్చిర।హిందడియొత్తిరి నితాంతమృదుచేలములన్॥ ౧౦౬॥

చం॥ కలితదుకూలమింపలరఁ గట్టిలలిందిలకంబుదిద్దిక।
జ్జలమిడి పారిజాతసుమసంఘములున్గలపంబుఁ గూర్చిస।
ల్లలితమణిస్ఫుటాఖిలకలాపకలాపములన్ఘటించి కాం।
తలపుడు దెచ్చిరవ్వికచతామరసాక్షి వివాహవేదికిన్॥ ౧౦౭॥

కం॥ ఇటభవనద్వారముముం।దటకున్వచ్చునృపతనయునకు నెదురుగనం।
తటవసుమంతుఁడు సనిచెం।గటఁ గరి డిగ్గిమ్రొక్కనతనిఁ గనిదీవించెన్॥ ౧౦౮॥

వ॥ దేవర్షిభూదేవమంగళాశీర్వాదనాదంబులును బృందారకవందిమాగధుల్కైవారంబులును వేల్పుగాణియల లక్ష్మీనారాయణకళ్యాణంపుఁ బాటలసన్నంపు పెలుంగులును భూనభోంతరంబు నిండ నభ్యంతరనిశాంతంబునకు సామంతహితమంత్రిసహితంబుగాఁ దోడ్కొనియేగుతతిన్నృపనందనుండంచంద పుణ్యాంగనాజనమణిభాజననీరాజనోపచారంబులాదరింపుచుఁ గక్ష్యాంతరద్వారపార్శ్వనిక్షిప్తమంగళకలశముకురాదిభద్రపదార్థంబుల నీక్షించుచును వయభానుండను గంధర్వప్రధానుండొసంగు నీఁగిమ్రానిపువ్వులకైదండఁ గొనుచు నల్లనల్లన నడచి గారుత్మతతోరణవిరాజితవిద్రుమస్తంభసంభారబింబితరంభాదిదివిజరంభోరుకలకలకరంభితకళ్యాణక్రియారంభంబును సైరంధ్రీకరధృతకస్తూరికాది నిస్తులపరిమళవస్తుఘుమఘుమాయమాన కనకపాత్రంబును బురోహితబ్రాహ్మణబంధుపురంధ్రీబృందనీరంధ్రంబును నగు వైవాహికమందిరంబునడుమ నడరు మరకతమణివేదికోపరికురువిందచరణాంచిత కాంచనపీఠంబున నధివసించె నప్పుడు॥ ౧౦౯॥

కం॥ ఆగమవిధిసహితముగా।నాగంధర్వపతియొసఁగె నవనీపతికిన్।
దోర్యోగోదధిమధుగుడసుప।మాగుంభితమై చెలంగుమధుపర్కంబున్॥ ౧౧౦॥

కం॥ కలుములచెలికొనయగుకు।ద్దులక్ష్మీతుద్దానుదనమతోయ్యలియుధరా।
తలనాథతనయుహరిగతిఁ।బొలుపునర్చించి ధారవోసిరియెలమిన్॥ ౧౧౧॥

వ॥ ఇవ్విధంబున వైవాహికమంగళంబాచరించి గంధర్వవల్లభదత్తంబగు సుపాయనంబులతోఁ గన్యారత్నంబును దోడ్కొని నిజపరివారంబుతో మఖప్రజాధినాథుండు నిజపురంబుఁ బ్రవేశించి యభ్యంతరమందిరంబుఁ జేరిన నచ్చటి సుందరీబృందంబమందానందంబున॥ ౧౧౨॥

ఉ॥ అంతఁ గళావతీసతి నిహాళినికేళిగృహంబు చెంతన।
భ్యంతరమందిరంబున సుఖావహశోభనకార్యపద్ధతి।
న్సంతసమొప్పఁ దల్పునటుఁ జయ్యనమూయమఖప్రజుండుదా।
నెంతొముదంబుఁ జెంది వసనింతినిగౌఁగిటఁ జేర్చెఁ జేర్మితోన్॥ ౧౧౩॥

ఉ॥ తోడనెయమ్మఖప్రజుఁడు తొయ్యలినొయ్యనశయ్యపైఁ దగ।
న్గూడఁగఁ జేర్చిబల్మినుపగూహనమొప్పఁగఁ జేసి చెక్కుల।
న్బ్రిడిమిమీఱ ముద్దులిడి పొల్పరదచ్ఛదమానిమానిని।
న్గూడి సుఖాప్తి నాత్మరతిఁ గొల్లఁగఁ దేలె విలాసవైఖరిన్॥ ౧౧౪॥

ఉ॥ ఒండొరుకోర్కెలిమ్ముగ మహోత్కటమై విలసిల్లరాగము।
ల్మెండగుచుండ బల్మి మెయిమేకొని బంధగతుల్ప్రగాఢమై।
యొండొరుమీఱి భూరిరతులొప్పఁగ సల్పి రిముక్తకామిని।
న్దండిగఁ గూడు యోగిగతి ధన్యతనాత్మసుఖంబుఁ దేలుచున్॥ ౧౧౫॥

వ॥ ఇట్లమ్మఖప్రజనాథుండు నిరంతరసుఖానురాగంబుల భోగంబులు గాంచుచు నక్కళావతీసతీతిలకంబుతో సుఖంబుండె॥ ౧౧౬॥

కం॥ అనిమార్కండేయమహా।మునిక్రోష్టికిఁ జెప్పినట్లు ముదమునఁ బక్షుల్।
ల్వినిపించిననపుడా జై।మినిసంతసమంది పేర్మి మెయి సుఖముండెన్॥ ౧౧౭।

శా॥ ఆశాపాశవినాశభాసురదయాహాసస్ఫురద్భాకన।
ద్వేశాయీశదిగీశవంద్యవరనిర్వేశామహేశాసుధీ।
శాశాసీనమునీశమానసలసత్కైవల్యరూపైకచి
త్కోశాశుభ్రశరీరపన్నగధరాకూటస్థసర్వేశ్వరా॥ ౧౧౮

కం॥ శ్రీపతివాక్పతినుతపర। మాపోజ్యోతిస్స్వరూపయపవర్గమయా।
పాపౌఘనాశశంకర। కాపథజనదూరధీరగౌరీరమణా॥ ౧౧౯॥

కవిరాజవిరాజితం॥ వినమితమానివరావనపావనవిశ్వకృతప్రవిచక్షణధీ।
మనసిజసంహరమర్దితగహ్వరమంగళకారణమాననిధీ।
ఘృణిశశిసూర్యవిలోకనశ్రీకరగృధ్నసుపూరణసర్వసుధీ।
జనవరవందితశాశ్వతభాస్వరసన్మయచిన్మయబోధనిధీ॥ ౧౨౦॥

మాలిని॥ కవిజనపరిపోషా కావ్యవిద్వజ్జిగీషా। దివిజమథనరోషా దివ్యభవ్యప్రభూషా।
సువినయపరిభాషా శోభితానందవేషా। ప్రవిమలహతదోషా భక్తచిత్తప్రజోషా॥

గద్య.

ఇదిశ్రీమదిమ్మానేన్యన్వయపయఃపారావారరాకాసుధాకరానవరతదేవబ్రాహ్మ
ణపూజావిధేయదిగంతరాక్రాంతయశఃపరిపూరితశ్రీబాపనార్యపౌత్రవీరే
శలింగనాయకపుత్రశ్రీమద్గౌరీరమణచరణారవిందామందమకరంద
పానతుందిలేందిందిరాయమాణశ్రీదక్షిణామూర్తిరామజోగి
గురుప్రసాదసమాసాదితసంస్కృతాంధ్రభాషాచతు
రకవితావితానానూనవైభవబుధజనవిరాజ
మానశరభలింగాభిధానప్రణీతంబైన
యలంకారచంద్రోదయంబను
మహాప్రబంధంబునందు
సర్వంబును
చతుర్థాశ్వాసము.
శ్రీ. శ్రీ. శ్రీ.

సంపూర్ణము.

END OF
TITLE